RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 8 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఏప్రిల్, 22, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



క్యాథలిక్ మతపెద్ద

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

ఢిల్లీ,: క్యాథలిక్ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 88 ఏండ్లు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్.. ఇవాళ వాటికన్ సిటీలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని వాటికన్ సిటీ అధికారికంగా ప్రకటించింది. పోప్ నిన్న ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పోప్ ఫ్రాన్సిస్ గత కొన్నేళ్లుగా శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో తీవ్రమైన శ్వాసకోస సమస్యతో ఆయన రోమ్‌లోని ఆసుపత్రిలో చేరారు.



ప్రజాసంక్షేమం లక్ష్యంగా

# నిర్ణయాలు

## ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు - సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, : తమ ప్రభుత్వం తీసు కునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యే ళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయ ని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుం టున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుం టున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేం దుకు ఉపయోగపడతాయి.



## నేపాల్‌లో భారీ నిరసనలు..

కాఠ్మాండూ: నేపాల్‌లో మళ్లీ రాచరిక పాలన రావాలని వందలాది మంది కాఠ్మాండూలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంటు, ప్రధాన మంత్రి నివాసం ఉన్న హై సెక్యూరిటీ జోన్ సమీపంలో రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీకి చెందిన దాదాపు 1,500 మంది ధర్నా చేశారు. 'గణతంత్ర విధానం నశించాలి', 'రాచరికం మళ్లీ రావాలి', 'నేపాల్‌ను హిందూ దేశంగా ప్రకటించాలి' అంటూ నినాదాలు చేశారు.



భారతీయ సంప్రదాయ దుస్తుల్లో

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పిల్లలు..

ఢిల్లీ,: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన కుటుం బంతో కలిసి భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ రోజు ఉదయం వారి విమానం ఢిల్లీలోని పాలం టెక్నికల్ ఏరియాలో ల్యాండ్ అయిం ది. అక్కడ వారికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడి పిల్లల వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి ఇద్దరు కుమారు లు, కూతురు భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. భారతీయ సంప్రదాయ ఉట్టిపడేలా కుమారులు ఇద్దరు కుర్తా, పైజామా ధరించగా... కూతురు అనార్కలి స్టైల్‌లో రూపొందించిన ఫుల్ లెంగ్త్ డ్రెస్సులో కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇక, జేడీ వాన్స్ నాలుగు రోజుల పాటు భారత్ లో పర్యటిం చనున్న విషయం తెలిసిందే. ఇవాళ మొదట ఆయన ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. కాగా, వాన్స్ అర్ధాంగి ఉషా వాన్స్ భారత సంతతికి చెందిన మహిళ అనే సంగతి తెలిసిందే. వాన్స్ తన కుటుం బంతో కలిసి జైపూర్, ఆగ్రాలను సందర్శించనున్నారు.

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

హైదరాబాద్,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్? పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు.తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.



## జపాన్ వ్యాపారవేత్తలను ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్



## కేసీఆర్‌కు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వారధిగా ఉంటా: కవిత

హైదరాబాద్,తెలంగాణ పత్రిక: తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు.




దేశంలో తొలి

## హైడ్రోజన్ రైలు రెడీ..

### జులై నుంచి పట్టాలపై పరుగులు

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 21: దేశంలోనే తొలి హైడ్రోజన్ రైలు జూలై నుంచి హర్యానాలోని జీంద్ జిల్లాలో పరుగులు తీయనుంది.జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడవనుంది.ఈ తొలి తొలి హైడ్రోజన్ రైలు చెన్నైలో సిద్ధమవుతోంది. అయితే హైడ్రోజన్ ప్లాంట్ నిర్మాణం రెండు నెలల్లో పూర్తికానుంది.ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ అశోక్ వర్మ ఆదివారం హైడ్రోజన్ ప్లాంట్ను పరిశీలించారు. చెన్నైలో తయారు చేస్తున్న రైలును జీంద్ కు తీసుకువచ్చాక ట్రయల్ రన్ జరుగుతుందని అశోక్ వర్మ తెలిపారు.

ధరణిలో లేని అప్పీల్ అవకాశం...

# భూ భారతిలో...

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 21: రైతుల భూ సమస్యలు తీర్చేందు కే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం-2025 తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్ల పల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం -2025) పై అవగాహన కల్పించారు. ధరణిలో భూములకు సంబంధించి సవరణలు చేసేందుకు అవకాశం లేదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. సక్సేషన్ ,మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలో అవుతుందని,30 రోజులలో కాకుంటే 31 వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు.భూ భారతి లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారులకు ప్రాధాన్యత లేదని,భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.

భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని ,ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని అన్నారు.ఆధార్ కార్డ్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాల ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు.

అప్పీల్స్ అవకాశం భూ భారతి లో ఉందని, ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని ,ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు. ఒక వేళ రైతు న్యాయ సహాయం అవసరమైతే ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు.సాదా బైనామీల వివాదాల పరిష్కారం భూ భారతి లో ఉందని అన్నారు.దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తహసిల్దార్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



12లో..

## భూభారతి చట్టంతో భూముల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం

- ఆధార్ కార్డు లాగే రైతులకు భూదార్ కార్డు
- జూన్ 2 నుండి గ్రామాల్లో భూ సమస్యల పై అధికారులు దరఖాస్తులు స్వీకరణ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎంఎల్ఏ బాలు నాయక్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆ ఉపాధ్యాయుడు.!?

## - ఆ ఉపాధ్యాయుడు పాఠశాలలో ఉండేది తక్కువ..!? క్రికెట్ గ్రౌండ్ లో ఉండేది ఎక్కువ..!?- ఎవరేం చేస్తారులే అన్నదే అతని ధీమా..!?




గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ మండలం కోనాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఆ ఉపాధ్యాయుని తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కోనాపూర్ పాఠశాలలో ఎస్జిటీ గా విధులు నిర్వర్తిస్తున్న ఆ ఉపాధ్యాయుడు పాఠశాలలో తక్కువ, క్రికెట్ గ్రౌండ్ లో ఎక్కువగా కనిపిస్తున్నట్లు సమాచారం. రాజీవ్ రహదారి, ఇటు గజ్వేల్ పట్టణానికి 4నుండి 5కిలోమీటర్ల లోపల ఉండే ఈ పాఠశాలలో అధికారుల ఆకస్మిక తనిఖీలు అంతంత మాత్రమే ఉన్నట్టున్నాయి. అందుకేనేమో అక్కడ సదరు ఉపాధ్యాయుడి వ్యవహార శైలి ఈ రకంగా ఉందనే గుస గుస వినిపిస్తుంది. ఆ పాఠశాలలో ఎవరికీ పని ఉంటే వారు సంతకం పెట్టడం, విధులనుండి గాయబ్ కావడం జరుగుతుందనీ విశ్వసనీయ సమాచారం. ఒక ఉపాధ్యాయుడైతే ఎప్పుడు చూసిన క్రికెట్ గ్రౌండ్ లలో కనిపించడం మాత్రం గమనార్హం. ప్రతి సారి సంతకం పెట్టడం, క్రికెట్ ఆటకు వెళ్లడం ఆనవాయితీగా వస్తుందనే చర్చ జోరుగా సాగుతుంది. వేళల్లో జీతాలు తీస్కొని ప్రభుత్వ ఉద్యోగ నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయుడు ఇలా క్రికెట్ ఆడడానికి వెళ్లడం, అది పాఠశాల నడిచే క్రమంలో ఇలా వెళ్లడం ఏంటనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఎలాగో సంతకాలు పెట్టె రిజిస్టర్ ఒక అధికారికి తప్ప వేరె ఇతర వ్యక్తులకు చూపెట్టము కాబట్టి ఏదన్న డొంక తిరుగుడు సమాధానం చెబుదాం లే అన్న ధైర్యంతో ఉండడం అందరిని ఆలోచింప చేసే సందర్భం. ఈ ఒక్కసారే కాదు చాలా సార్లు ఆ ఉపాధ్యాయుడు క్రికెట్ గ్రౌండ్ లో ప్రత్యక్షమవుతున్నాడానే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈ పాఠశాలపై గ్రామస్తులు కూడా అధికారులు ఫిర్యాదు చేయడం గమనార్హం.ప్రతి సారి ఇలాగే జరుగుతుందనే చర్చ గ్రామంలో జరుగుతుంది. సదరు ఉపాధ్యాయుడిని ఒక గ్రామస్తుడు అడగగా మీటింగ్ వెళ్తున్నానని చెప్పడం, అదే రోజు అతను కొండపాక మండలంలో పాఠశాల నడిచే సమయంలో క్రికెట్ ఆడుతుండడం గమనార్హం. పాఠశాల లో నుండి బయటకు వెళ్లిన ఉపాధ్యాయుడు సరిగ్గా ములుగు క్రికెట్ గ్రౌండ్ లో ఉన్న దృశ్యాలు తెలంగాణ పత్రిక ప్రతినిధి కి చిక్కాయి. ఇదే విషయంపై గజ్వేల్ ఎంఈఓ ను వివరణ కోరగా ఆయన తెలియదు అనడం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాత్రం గంట ముందు హాస్పిటల్ పనుల మీద అనుమతి అడిగి వెళ్లిన మాట వాస్తవమేనని, ములుగు గ్రౌండ్ లో ఉన్న విషయం తనకు తెలియదన్నారు. పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు సెలవు పెట్టి బయటకు వెళ్తున్నారా!? లేక స్కూల్ లో ఉన్నట్టే సంతకం పెట్టి బయటకు వెళ్తున్నారా అనే కనీస నియంత్రణ చేసే విధంగా ఉన్నతాధికారుల చర్యలు లేకపోవడం ఎవరి అలసత్వమో అర్థం కానీ పరిస్థితి. ఈ విషయాలపై గ్రామస్థులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఒక్క సందర్భం కూడా అక్కడ లేకపోయింది. గజ్వేల్ మండలంలో కోనాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఒకటి ఉంది, అందులో పిల్లలు చదువుతున్నారు అనే విషయం అధికారులకు తెలుసో!? తెలియదో!? అనే ప్రశ్న కు సమాధానం అధికారులే చెప్పాలి. చూడాలి మరి ఈ విషయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీస్కుంటారో.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సెక్రటరీ



కుకునూరుపల్లి, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం మెదినీపూర్ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సోమవారం రాష్ట్ర హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ గౌతమ్ పరిశీలించారు. మెదినీపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గ్రామపంచాయతీ కార్యాలయం నందు సమావేశమై ఇండ్ల నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇండ్ల నిర్మాణ విషయంలో ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా వ్యవహారిస్తుందన్నారు. లబ్ధిదారులు ఎవరు కూడా ఏ అధికారికి ఒక్క రూపాయి లంచం ఇవ్వవల్సిన అవసరం లేదన్నారు. అలాంటిది ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వం నుండి డబ్బులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, కుకునూరుపల్లి, కొండపాక మండలాల ఎంపీడీఓ లు రాం ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో సుజాత, కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి బాబు మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 27, (తెలంగాణ పత్రిక)సిపిఎం పార్టీ కలకోవ గ్రామ శాఖ కార్యదర్శి మండవ శాంతి కుమార్ మృతి సిపిఎం పార్టీ కి తీరని లోటని సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో కలకోవ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మండవ శాంతి కుమార్ (35) అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం ఖమ్మం హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచారు. మృతుడి భార్యా ఆరు నెలల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఒంటరైన కుమార్తె. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, సైదా, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు,దేవరం వెంకటరెడ్డి,మండవ వెంకటాద్రి,సురభి వెంకటనారాయణ,అనంతుల గుర్వయ్య, కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీ ల నాయకులు, గ్రామ ప్రజలు పార్టీ శ్రేణులు, అభిమానులు కుటుంబ సభ్యులు, బంధువు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు




తుర్కపల్లి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని గేజిటెడ్ హెచ్ఎం రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా అర్హతలు, సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలలో బోధన నిర్వహిస్తున్నట్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్ అందజేస్తున్నట్లు, మధ్యాహ్న ఉచిత భోజనము వారానికి మూడు గుడ్లు, రుచికరమైన భోజనం అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యాసన స్థాయి మెరుగు కోసమై ఇంటింటికి సందర్శన, జిల్లా స్థాయిలో సైన్స్ ఫెయిర్ లో బహుమతులు, అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కీ.శే.వెంపటి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా

సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):2021 ఏప్రిల్ 21న కరోనా మహమ్మారి కాటుకు మరణించిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మిత్రుడు వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ నందు అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో కీ.శే. వెంపటి శ్రీనివాసును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ నవాబ్ జాని,బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూదన్, కొల్లోజు నాగేంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి పేదల ఇంట్లో భోజనాలు చేయాలి

## టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21 ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాజపేట మండలంలో కాల్వల ద్వారా వండిన వరి పంట బియ్యం తో భోజనాలు చేస్తే రైతులు మండల ప్రజలు సంతోషిస్తారని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ ఎద్దేవా చేశారు. సోమవారం రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం అందజేసిన పేదింటి ఆడపిల్ల ఇంట్లో భోజనం చేయాలని, పూర్తి రుణమాఫీ చేసిన గ్రామాలలో భోజనం చేస్తే బాగుంటుందని,ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చిన ఇంటికి వెళ్లి వారితో కలసి భుజించాలని తిరుమలేష్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి భోజన కార్యక్రమం చేపడితే తాము కూడా తప్పకుండా పాల్గొంటామని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ పక్షాన తిరుమలేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు వివిధ వీరేశం,రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, బిల్ల కుదురురాజు, ఉల్లి రమేష్ గౌడ్,గుంటి కృష్ణ, నర్సింలు నాయక్,అంకతి సుదర్శన్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింలు తదితరులున్నారు.

# భూభారతి చట్టం పేదల పాలిట గొప్ప వరం

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21 భూభారతి చట్టం పేదల పాలిట గొప్ప వరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,ఆర్డిఓ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూభారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..భూ భారతి చట్టం రైతుల చట్టం భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్, దేవాదాయ,భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సి సి ఎల్ ఏ కి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చమని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మోదైతే ఎమ్మార్వో, ఆర్డీవో,జేసీ,కలెక్టర్ కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చాన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు పేదలు కోట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదాని అన్నారు. ధరణి అన్నదమ్ములు కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు.ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు..

# పాలనను గాలికోదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష- టెస్కాబ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి - ఉచ్చరణే గాని ఆచరణ లేని ఏతుల వెంకట్ రెడ్డి-మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

గుండాల,తెలంగాణ పత్రిక: అమలు కానీ హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ పాలనను గాలికోధిలిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఏ నిర్ణయం తీసుకోవాలన్న రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లాల్సిందేనని పాలనపై పట్టులేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో ఈ నెల 27న చలో వరంగల్ కార్యక్రమం లో భాగంగా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన పోరాటం వల్లనే రాష్ట్రం సాధ్యమైందని కెసిఆర్ హయాంలోనే పల్లెలన్నీ పచ్చని పంటలతో సుభిక్షంగా ఉన్నాయని కాంగ్రెస్ 15 నెలల పాలనలో రాష్ట్రంలో మళ్లీ పూర్వ వైభవం వచ్చి పంట పొలాలు ఎండి నేలలు నెర్రలుభారాయని నవాబుపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి సాగునీరు అందించిన ఘనత కెసిఆర్దేనని ప్రజలు ప్రతిపక్ష హోదా కట్టబెట్టారని ప్రజా తీర్పును గౌరవిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేసే పార్టీ బిఆర్ఎస్ అని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానాలలో అతి త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు జరుగుతాయని ఆ తదుపరి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, కోల్కొండ రాములు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు వంగాల మల్లేష్, మచ్చ చెన్నారెడ్డి, మద్దుల బాల్ రెడ్డి,అట్ల రంజిత్ రెడ్డి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, కొమ్మ గళ్ళ దయాకర్, అండెం మమత ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భిన్నత్వంలో ఏకత్వంపై అవగాహన ఉండాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21 : రాజపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలలో సోమవారము ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ మతసామరస్యం పై అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహిస్తూ వ్యాసరచన పోటీలు చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మతసామరస్యం పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. భిన్నత్వంలో ఏకత్వంపై విద్యార్థులు చిత్రాలను గీసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రకటించి అందజేశారు.ఈ కార్యక్రమంలో వి. శివరామ కృష్ణ,కే. శ్రీనివాస చారి, ఆర్.అపర్ణాదేవి,కే. సత్యనారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు,డి.జయప్రద, ఎం. సునీత, వై. సమ్మిరెడ్డి, టి. శ్రీహరి,ఎస్ సుబ్బ రాజు బి స్వప్న వై. యాదయ్య, ఆర్. సరిత, వై. బాలకృష్ణ, జె. మౌనిక,ఎన్. కృష్ణమూర్తి, కే. మనోహర్, టీ.మనిషా తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాలలో మై హోమ్ ముందంజ



మఠంపల్లి, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక)సామాజిక కార్యక్రమాలలో మై హోమ్ సంస్థ ముందు వరసలో ఉంటుందని సంస్థ హెడ్ యన్. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా మఠం పల్లి మండలం గుండ్లపల్లి గ్రామం నందు ఇటీవల ప్రతిష్ట చేసిన25 అడుగుల శ్రీ ఆంజనేయ స్వామి ఏకశిల విగ్రహ ఆలయ అభివృద్ధి కోసం మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేళ్లచెరువు యాజమాన్యం రెండు లక్షలు సహాయం అందజేయడం జరిగింది.ఈ యొక్క రెండు లక్షల రూపాయల చెక్ ని సంస్థ యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు ఆలయ కమిటీ కి అందచేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మా యొక్క సంస్థ సామజిక కార్యక్రమములలో భాగంగా అన్న దాన కార్యక్రమమునకు ఆర్థిక సహాయం అందిచడం జరిగింది అని అన్నారు, సి.యస్.ఆర్ నిధుల నుంచి పరిసర గ్రామాల యందు అభివృద్ధి కోసం సంస్థ ఎప్పుడు ముందువుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధి గుండా బ్రహ్మారెడ్డి, సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ రామ్, ఏజియం శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేడే ను వాడ వాడ లో ఘనంగా నిర్వహించాలి



మఠంపల్లి, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక) ప్రపంచ కార్మికుల దినోత్సవం వాడవాడల ఘనంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లోని పార్టీ కార్యాలయం లో మండల పార్టీ సీనియర్ నాయకుడు శాగం రెడ్డి జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886 అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యజమాన్యం పోలీసులతో జరిపిన దాడిలో తమ రక్తాన్ని చిందించి పోరాడిన కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని నాటి నుండి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు మేఒకటో తేదీన మేడే ఉత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొనచ్చిందన్నారు. కార్మికుల పని గంటలు పెంచి యూనియన్లను ఏర్పర్చకుండా హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, పొడిచెట్టి రాము, బి. శంభయ్య, డి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో నిర్వహించబడుతున్న ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా, అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో, నేడు హర్యానా ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, హర్యానా రాష్ట్ర సాంప్రదాయ దుస్తులను ధరించి, పాఠశాలలో హర్యానా ఉత్సవాలను, హర్యానా రాష్ట్ర వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ. జె. రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ జాతీయ సమైక్యతను పెంపొందించుకోవాలని, ఇతర రాష్ట్రాల భాషలను, సంస్కృతిని, ఆహారాన్ని గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, జ్యోతి రాణి, కళ్యాణి, రాణి, షాహిద్ అలీ, జగదీశ్వర్, చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, లక్ష పతి, వెంకటయ్య, పవన్, నవీన్ లు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఐఐటిల్లో ఉపాధి అవకాశాలు ఎందుకు తగ్గుతున్నాయి?

దేశంలోని 23 ఐఐటిల్లో క్యాంపస్ సెలక్షన్లు తగ్గడంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తాజా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటిల్లోనూ ప్లేస్‌మెంట్లు గణనీయంగా తగ్గాయని ఈ నివేదిక తెలిపింది. 2021-22లో 98.54 శాతం ఉన్న ప్లేస్‌మెంట్లు 2023-24 నాటికి 79.88 శాతానికి తగ్గాయి. ఇందులో దేశ రాజధాని ఢిల్లీ ఐఐటి లో 15 శాతం, ఆర్థిక రాజధాని ముంబయిలో 12.72, మద్రాసులో 12.42, కాన్పూర్‌లో 11.15 శాతం మేర తగ్గిపోవడం తీవ్ర ఆందోళనకరమని నివేదిక అభిప్రాయపడింది. ఈ పరిస్థితి కొత్తగా స్థాపించిన ఐఐటిలకే పరిమితం కాలేదని, 2015కు ముందు నుండి వున్న వాటిల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. పరిస్థితిని వివరించిన స్టాండింగ్ కమిటీ ఇది సాధారణమేనంటూ, ఈ క్షీణతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టాలంటూ సూచనలతో సరిపుచ్చింది. దేశంలో అత్యున్నత సాంకేతిక విద్యాలయాలుగా వున్న ఐఐటి, ఎన్ఐటి లలో చదువుకున్న వారికే ఉద్యోగాలు రాకపోతే ఇతర ఇంజనీరింగ్ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? ఈ పరిస్థితులకు కారణాలు ఏమిటి? యువతకు ఉపాధి చూపే పరిష్కారాలు ఏమిటని కేంద్ర పాలకులు ఆలోచించడంలేదు. మరోవైపు ఐటి రంగంలో కొత్త కంపెనీలు రావడంలేదని, వున్నవే మూత పడుతున్నాయని సేవా రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజా నివేదిక ప్రకటించింది. ప్లేస్‌మెంట్లు ఎందుకు లేవు? అంటే ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గడం. అవి ఎందుకు తగ్గాయంటే యూరప్, అమెరికాతోపాటు మన దేశ ఆర్థిక వ్యవస్థల సంక్షోభం కారణం. సంక్షోభం ఎందుకు వచ్చిందంటే ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, దీనికి మూలం అత్యధికమంది ఆధారపడిన వ్యవసాయం దివాళా తీయడం. లక్షల మందికి ఉపాధినిచ్చిన ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరించడం, కొత్త పరిశ్రమలను స్థాపించకపోవడం, దేశీయ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించకుండా అదానీ, అంబానీలను పెంచి పోషించడం. వీటి ఫలితంగా కోట్లాది యువత నిరుద్యోగంలో కూరుకుపోతుంటే, అతి కొద్దిమంది అత్యంత సంపన్న బిలియనీర్లుగా ఎదుగుతున్నారు. ఈ వాస్తవాలను ప్రజలు గుర్తించకుండా వుండేందుకు మొన్నటి వరకు మహా కుంభమేళా, తాజాగా అమెరికా అధ్యక్షుడు మోడీని పొగిడిన వార్తలతో మీడియా హోరెత్తిస్తున్నది. 1991 తర్వాత అనుసరించిన ప్రపంచీకరణ విధానాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యకు కొత్త క్రేజ్ వచ్చింది. ఇంజనీరింగ్ పూర్తయితే చాలు, ఐటి రంగంలో ఉద్యోగం, లక్షల వేతనం గ్యారంటీ అనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. దీంతో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల్లో అత్యధికమంది కొన్నేళ్ళుగా కంప్యూటర్స్, డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి విభాగాల్లో చదవడం పెరిగింది. రెండేళ్ళుగా కంప్యూటర్ సైన్స్‌లో 85 శాతం పైగా సీట్లు భర్తీ అవుతుంటే, మెకానికల్‌లో 40-45 శాతం, సివిల్‌లో 25-30 శాతం సీట్లు కూడా భర్తీ కావడంలేదు. సాంకేతిక రంగంలో పరిశోధనలు గణనీయంగా తగ్గాయి. మన రాష్ట్రంలో 2021-22 విద్యా సంవత్సరంలో 87 వేల మంది ఇంజనీరింగ్‌లో చేరితే అందులో 58 శాతం మంది కంప్యూటర్ కోర్సులు చదివారు. దానికి కారణం ఐటి రంగంలో ఉపాధి అవకాశాలతో పాటు, అధిక వేతనాలకు అవకాశాలు వుండడమే. గత రెండు దశాబ్దాలుగా మన దక్షిణాది రాష్ట్రాల్లో ఇంజనీరింగ్ విద్య అనేది ఒక దర్జాగా మారింది. 2022 నాటికి దేశవ్యాప్తంగా 12,47,667 బీటెక్ సీట్లు వుంటే దక్షిణాది రాష్ట్రాల్లోనే 6,74,697 సీట్లు ఉన్నాయి. ఎంసీఏలో 70,065 సీట్లు వుంటే 30,812, ఎంబిఏ, పిజిడిఎం లాంటి మేనేజ్‌మెంట్ కోర్సులకు సంబంధించిన కోర్సుల్లో కూడా ఎక్కువ భాగం దక్షిణాది రాష్ట్రాల్లోనే వున్నాయి. అందులో కూడా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యధిక భాగం వున్నాయి. గత ఐదేళ్ళుగా సంవత్సరానికి సగటున 4 లక్షల మంది విదేశీ విద్యకు వెలుతుంటే అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 2.8 లక్షల మంది ఉన్నారని ఎఐసిటిఇ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి) అధ్యయనంలో తేలింది. ఐటి లో తమ పిల్లల భవిష్యత్ బాగుటుందనే ఆశతో లక్షల రూపాయలు ఖర్చు చేసి తల్లిదండ్రులు, తీవ్ర ఒత్తిళ్ళతో పిల్లలు కష్టపడుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆభరణంగా పిలవబడిన ఐటి రంగం మన దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారింది. 2004లో ఆరు లక్షల మంది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు పొందుతుంటే నేడు సుమారు పది లక్షలకు పైగా పెరిగింది. ఈ రంగం నుండి దేశ ఆర్థిక వ్యవస్థకు 1990లో 197 మిలియన్ల ఆదాయం రాగా, 2020 నాటికి 8,000 మిలియన్లకు పెరిగింది. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపిలో సేవా రంగం వాటా 55 శాతం వుంటుందని పాలకులు అంచనా వేశారు. అయితే గత మూడు సంవత్సరాల నుండి ఈ రంగం తీవ్ర సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ప్రపంచ ఐటి అవుట్ సోర్సింగ్‌లో మన దేశం కీలక స్థానంలో వుందని ఇన్నాళ్ళూ గొప్పగా చెప్పుకున్నాం. మొదట్లో ఐటి రంగం కాల్ సెంటర్లకే పరిమితం అయ్యింది. క్రమంగా ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసులు, ఫైనాన్స్, వినోదం ఇలా అనేక రంగాలకు ఈ సేవలు విస్తరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 6-8 శాతం మాత్రమే ఐటి రంగం వృద్ధి అయ్యే అవకాశం వుందని సేవ రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజాగా అంచనా వేసింది. గత ఐదు సంవత్సరాల్లో కొత్తగా స్థాపించబడిన ఐటి కంపెనీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా పార్లమెంట్‌లో ప్రకటించింది. 2020లో 16,338 ఐటి కంపెనీలు వుంటే 2025 నాటికి 2,419 కి అంటే 90 శాతానికి తగ్గడం దేశీయ ఐటి రంగం పట్ల ఆశలతో వున్న కోట్లాది యువతను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. తాజాగా లోకసభలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ఆధారంగా కార్పొరేట్ దగ్గిజాలుగా పిలవబడుతున్న ఇన్ఫోసిస్, విప్రో వంటి కంపెనీలకు కేంద్రంగా వున్న బెంగళూరులో కొత్త ఐటి కంపెనీలు రావడంలేదు. కర్ణాటకలో 2020లో కొత్త ఐటి కంపెనీలు 2,544 స్థాపించగా, 2025 మార్చి నాటికి 212కు, మహారాష్ట్రలో 2,483 నుండి 375కు, తెలంగాణలో 2,077 నుండి 233 తగ్గాయని మంత్రితత్వశాఖ నివేదిక తెలిపింది. ఇది కేవలం కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాలేదని, దేశమంతటా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. కొత్త సంస్థలు రాకపోగా వున్నవి మూత పడడం ఈ రంగాన్ని మరింత కలవరపరుస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2,300 కంపెనీలు మూతపడ్డాయి. వీటిలో మహారాష్ట్రలో 459, కర్ణాటకలో 440 మూతపడడం ఈ రంగంలో వున్న సంక్షోభానికి పరాకాష్ట. 2023 ఆర్థిక సంవత్సరంలో 2.40 లక్షల మందికి ఐటి రంగం ఉపాధి కల్పించగా, 2024 నాటికి ఇందులో 40 శాతం అంటే లక్ష మందికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది. దేశంలోని ఐదు పెద్ద ఐటి కంపెనీల్లో 21,838 మంది ఉద్యోగాలను కోల్పోయినట్లు మంత్రతత్వ శాఖ నివేదిక తెలిపింది. ఐటి ఉద్యోగాలు తగ్గడమంటే దానితో ముడిపడిన ఈ అన్ని రంగాలు కష్టాల్లో వున్నట్లే. అందుకే క్యాంపస్ నియామకాలు తగ్గిపోతున్నాయి.

## ఎట్టకేలకు జడ్.పి.హెచ్.ఎస్ ప్రహారీ గోడ,మూత్రశాలలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### -నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులు-విద్యార్థులకు సరైన పోషకాహారం ఇవ్వాల్సిన బాధ్యత మనదే



పాలకుర్తి ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక):నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సుమారు 30 లక్షల ప్రభుత్వ నిధులతో పాలకుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం, టాయిలెట్ల నిర్మాణం తదితర పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే స్కూల్లో వంట గదిని పరిశీలించి భోజన నాణ్యతను తనిఖీ చేశారు. పాఠశాల సదుపాయాల గురించి అక్కడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన విద్యతో పాటు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడం మన బాధ్యత అని చెప్పారు. విద్యార్థులకు పోషకాలు అందించడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచిందని గుర్తు చేశారు. పాలకుర్తి జెడ్పీహెచ్ఎస్ లో చదివిన వాళ్ళు అందరూ కూడా మంచి స్థానాల్లో ఉన్నారని, వారి సహకారం తీసుకొని మరింత అభివృద్ధి చేసుకుందాం అన్నారు. పాలకుర్తి ప్రజల చిరకాల వాంఛ అయిన డిగ్రీ కళాశాలను మంజూరు చేయమని సీఎం రేవంత్ రెడ్డిని అడిగామని, వారు మంజూరు చేయడానికి సుముఖంగా ఉన్నారని తెలియచేశారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి పేద వాడికి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ స్కూల్స్ పనిచేస్తున్నాయి అన్నారు. మా కుటుంబం కూడా మా స్వగ్రామం చర్ల పాలెంలో ప్రభుత్వ పాఠశాలను డెవలప్ చేశామని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఏ సమస్యలున్నా... తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, స్థానిక నాయకులు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ ను సందర్శించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్





కల్లూరు, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీ వ్యాల్, వారి సతీమణి ఉయ్యూరి వెంకటేశ్వరి, కిరణ్ కుమారి (జిఎస్ టి సూపరింటెండెంట్ హైదరాబాద్) ఆదివారం కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కల్లూరు చుట్టుపక్కల పేద, ఉన్నత చదువులు చదువుతున్న ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కొనియాడారు. సేవా గుణాన్ని మెచ్చుకొని కిరణ్ కుమారి స్ఫూర్తి ఫౌండేషన్ లో బాగంగా జల్ది సాత్విక కు క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సాహ బహుమతిని శ్రీ వ్యాల్ దంపతులు, ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఆధ్వర్యంలో విద్యార్థికి అందించటం జరిగింది. బహుమతిని అందించిన ధాత కిరణ్ కుమారి కి, శ్రీవ్యాల్ కి, రామారావు కి సాత్విక తల్లీదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ కాలంలో దాదాపు 40 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి వాలంటీర్లు సన్మాన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు, వాలంటీర్లు ఉబ్బన బాబురావు, రామకృష్ణ , లబ్ధిదారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకు, కోడలు

### - కొడుకు,కోడలు సమాజంలో ఉన్నత స్థానంలో ఉండి కూడాచట్టాలను గౌరవించని వైనం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21 ఆస్తి పంచి ఇవ్వాలని వృద్ధ దంపతులను మానసికంగా హింసిస్తున్న కొడుకు కోడలు పై చర్యలు తీసుకోవాలి కని, పెంచి, పెద్ద చేసి, పెళ్ళి కాగానే తల్లిదండ్రులను వదలి వేసి వెళ్ళిపోయిన కొడుకు కోడలు, తన వాటాను వచ్చే ఆస్తి పంచి ఇవ్వాలని వృద్ధ తల్లిదండ్రులను మానసికంగా హింసిస్తున్న సంఘటన భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆజాద్ రోడ్ లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బండారు శ్రీనివాస్ రావు, తనని కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల బాగోగులను ఏమాత్రం పట్టించుకోకుండా, వారికి ఎలాంటి జీవన భృతి ఇవ్వకుండా,తన వాటాకు వచ్చే ఆస్థిని పంచి ఇవ్వాలని తల్లిదండ్రులను మానసికంగా హింసిస్తున్నట్లు, శ్రీనివాస్ రావు తల్లి, 70 సంవత్సరాల వృద్ధురాలైన బండారు కమలమ్మ సోమవారం భువనగిరి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు.తన పెద్ద కోడలు బండారు జయశ్రీ, యాదాద్రి భువనగిరి జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్నారని, తాను ప్రభుత్వ చట్టాలను గౌరవించకుండా, వయోవృద్ధులైన మమ్మల్ని మానసికంగా హింసిస్తున్నట్లు కమలమ్మ వినతి పత్రం లో పేర్కొన్నారు. భువనగిరి ఆర్డీవో వయోవృద్ధుల సంక్షేమ చట్టం – 2007 మరియు 2024 చట్టం ప్రకారం చర్యలు తీసుకొని, వయోవృద్ధులమైన మాకు న్యాయం చేయాలని వారు ఆర్డీవో ను కోరారు.

## ఎన్డీఏ కూటమి నాయకులను కలిసిన మద్దిశెట్టి టీమ్



సత్తుపల్లి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)మహారాష్ట్రలోని ముంబై లో నేషనలిస్ట్ యూత్ కాంగ్రెస్ (ఎన్ సి పి – ఎన్డీఏ కూటమి) నేషనల్ ప్రెసిడెంట్ ధీరజ్ శర్మ ని వారి నివాసం లో ఉమ్మడి రాష్ట్రాల బిజెఎంసి బిజెపి అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, హర్యానా నుండి కొందరు నాయకులు పాల్గొన్నారు. ప్రధానంగా ప్రజా సమస్యలపై మహరాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ దాదా దృష్టికి తీసుకెళ్ళిన ధీరజ్ శర్మ కి ధన్యవాదాలు తెలిపారు మద్దిశెట్టి. మహారాష్ట్ర, హర్యానా ముఖ్యమంత్రులు ఇద్దరూ తెలంగాణ రాష్ట్రంలోని 6 జిల్లాలకు సంబంధించి ప్రజా సమస్యలపై ప్రధాన మంత్రి కి లేఖ రాయడం జరిగిందని, త్వరలోనే ప్రధాన మంత్రి కార్యాలయం నుండి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా 6 జిల్లాలకు సంబంధించి లేఖ రావడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో చంద్రుగొండలో జరిగిన సభ విజయవంతం చేసినందుకు మద్దిశెట్టికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ రైల్వే బోర్డు వైస్ చైర్మన్ యశ్ పవార్, పంజాబ్ స్టేట్ ప్రెసిడెంట్ అంగ్రేజ్ సింగ్, పలగాని శ్రీనివాసరావు, చంద్ర, చేని శివశంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులతో కలిసి సన్న బియ్యం భోజనం చేసిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం మోతీరామ్ తండాలో గిరిజనులతో కలిసి సన్నబియ్యంతో సహపంక్తి భోజనాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం గిరిజనులకు, పేదలకు ఒక వరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు .రైతులందరికీ రుణమాఫీ, రైతుబంధు అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూభారతి తీసుకొచ్చినట్టు తెలిపారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మదర్ డైరీ చైర్మన్ గుడి పాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సం జీవరెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ,ఏవో ఉమాశ్రీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసిం హులు, మాజీ సర్పంచులు సోక్కుల మోహన్ రెడ్డి, సోమల్ల వెంకటేశం, ఏలగల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్, బొత్త రాములు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఓబీసీ జిల్లా కార్యదర్శి దేవరాజ్ పవన్ రాజ్ ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రఘు ,యూత్ అధ్యక్షుడు రమేష్, పాల్గొన్నారు.

## ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు అవగాహన కల్పించిన సీనియర్ సిటిజన్స్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21:యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం %ఒ% నియమావలి సంబందించిన ఫ్లెక్సీ,పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ కొలనుపాక,రాఘవాపురం, పటేల్ గూడెం,శారాజిపేట, గొలనుకొండ,కొల్లూరు, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అతికించడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఆలేరు మండల శాఖ అధ్యక్షులు చింతకింది మల్లయ్య,జిల్లా ఎగ్జిక్యూట్ నెంబర్ బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,కొలనుపాక గ్రామ అధ్యక్షులు గాదె రాజిరెడ్డి లు మాట్లాడుతూ..తల్లిదండ్రులకు తమ పిల్లలే పోషణ కల్పించి ఏలూరు రాకుండా చూసుకోవాలని వారు అన్నారు. వృద్ధాశ్రమంలో చేర్పించవద్దని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కూరెళ్ళ. తిరుమల చారి,రామకృష్ణ, సంగు.రవీందర్,యాట. రాములు,శీలం.రాంరెడ్డి, బండ.పాపయ్య, నమిలె. రాజయ్య, బండ ఐలయ్య, కల్లూరి. రామిరెడ్డి,పసుపు నూరి.రవీందర్,మేకల. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుభాషను... కనుమరుగు చేయొద్దు.!

### - రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు - తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక): వేలయేండ్ల నుండి మాట్లాడే తెలుగుభాష, దైనందిన వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయలు, విజ్ఞాన సంబంధ కార్యకాలాపాలతో ముడిపడివున్న మాతృభాష మనుగడను కనుమరుగు చేయాలనుకోవడం అవివేకమే అవుతుందని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండిమల్లారెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ లో సంస్కృతాన్ని ద్వితీయభాషగా అనుమతించే నిబంధనకు నిరసనగా తెరవే రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాల్లోని కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతవాహనుల కాలంనుండి తెలుగుభాష మనుగడలో వున్నదని, ప్రపంచంలో ఎక్కువమంది మాట్లాడేభాషల్లో తెలుగు 16 వస్థానంలోనూ, భారతదేశంలో 4వ స్థానంలోవుందని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భావజాలవ్యాప్తికి ఎంతగానో ఉపయుక్తమైందన్నారు. అంతేకాకుండా తెలుగుభాష సుసంపన్నమైన సాహిత్యసంపదను కలిగివున్నదని చూడముచ్చటైన లిపి.., అన్ని ధ్వనులను పలుకగలిగే వర్ణమాల తెలుగు భాష సొంతం అని వర్ణించారు. ఇన్ని విశిష్ఠతలు, వ్యాప్తికలిగిన తెలుగు భాష అస్తిత్వానికి ఎసరుపెట్టే ప్రభుత్వ అధికారుల నిర్ణయం విచారకరం, అసంజసమైనదన్నారు. విద్యార్థికి మాతృభాషలోనే విద్య అందాలని.., వైద్య ఇంజనీరింగ్ శాస్త్ర సాంకేతిక విద్యలుసైతం మాతృభాషలోనే బోధించాలని నూతన విద్యావిధానం చెప్పుతున్నదన్నారు. హైస్కూల్ వరకు తెలుగు ప్రథమభాషగా తెలంగాణలో అమలులోవుతుంది... కానీ ఇంటర్మీడియట్ డిగ్రీలలో ఇందుకువిరుద్ధంగా తెలుగును కనుమరుగు చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెరవే అభిప్రాయపడుతుందన్నారు తెలుగుభాష అస్తిత్వాన్ని దెబ్బతీసే చర్యలకు నిరసనగా తెరవే దశలవారీ నిరసన కార్యక్రమాలను చేపట్టిందని... అందులో భాగంగానే నేడు అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పిస్తున్నామని, సంతృప్తి కరమైన చర్యలు తీసుకోనట్లైతే కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, మేధావులు, ఉద్యమకారులు, భాషాభిమనులను, కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకార్యక్రమాలతో ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెరవే జిల్లా అధ్యక్షులు మహమూద్ పాషా, ప్రధానకార్యదర్శి స్రవంతి మహిపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్కపెల్లియాదగిరి, నరసింహారెడ్డి, ప్రవీణ్, మహెందర్, అశోక్ రాజు, స్వామి, ఉమాశంకర్, రాజు, గోత్రాలసంతోష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

### - దుబ్బాక తహశీల్దార్ సంజీవ్ కుమార్.

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్21 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం రాష్ట్రంలో నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై దుబ్బాక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ సంజీవ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఓఆర్ లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, ఇంటి స్థలాల హక్కుల రికార్డ్, భూధార్ కార్డు, భూ భారతి చట్టం ఏ భూములకు వర్తిస్తుంది అనే పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతదన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వ విప్



తుర్కపల్లి, ఏప్రిల్ 21( తెలంగాణ పత్రిక) వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్, పెద్ద తండా, గంధమల్ల గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. నాణ్యమైన వడ్లను అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ,ఏవో ఉమాశ్రీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ సర్పంచులు సోక్కుల మోహన్ రెడ్డి, సోమల్ల వెంకటేశం, ఏలగల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్, బొత్త రాములు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,ఓబీసీ జిల్లా కార్యదర్శి దేవరాజ్ పవన్ రాజ్ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రఘు ,యూత్ అధ్యక్షుడు రమేష్, నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాలు యాదవ్ ,పలుగుల శ్రీనివాస్, పాంగల బాలకృష్ణ, నిఖిల్ గౌడ్ రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి....



నంగునూరు, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన సాగుతుందని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ముందస్తు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఫీజులెందుకు దండుగ ప్రభుత్వ బడులు ఉండగా అనే నినాదాలతో గ్రామ వీధుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో బడిబాట కరపత్రాన్ని పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మనీష్ కుమార్ తో కలిసి ఎంఈఓ దేశిరెడ్డి ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల స్కూల్ డ్రెస్సులు, మధ్యాహ్న భోజనం, అన్ని విధాలైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. మౌలిక వసతులతో పాటు అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం విద్యాభ్యాసం అందిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రామంలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో పిల్లలను చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, ఎండి అర్షద్, యాదగిరి, సునిత, లలిత, సిఆర్పి రేణుక పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు “భద్రత స్కీమ్” తో భరోసా.!

### - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక): పోలీస్ కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అండగా ఉంటూ “భద్రత స్కీమ్” భరోసా కల్పిస్తుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ నవీన్ కుటుంబానికి పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత స్కీం ద్వారా వచ్చిన రూ. 16 లక్షల చెక్కులను సోమవారం కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధినిర్వహణలో మృతిచెందిన పోలీసులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. 2024 నవంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ నవీన్ కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున అందవలసిన బెనిఫిట్స్ లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన 16 లక్షలు చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసే.., వాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి పైసను జాగ్రత్తగా పిల్లల పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. నవీన్ కుటుంబ సభ్యులకు రావలసిన మరికొన్ని బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, ఏ, సూపరిండెంట్ మహమ్మద్ ఫయాజుద్దీన్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ రవిరాజు, సీసీ నితిన్ రెడ్డి, తదితరులుకానిస్టేబుల్ పాల్గొన్నారు.


## ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్యాయత్నం.. తల్లిని కాపాడిన స్థానికులు పిల్లలు ఇద్దరు మృతి




వెల్దుర్తి, ఏప్రిల్ 21, (తెలంగాణ పత్రిక):తల్లి ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటనలో ఇద్దరు పిల్లలు మృతిచెందగా తల్లిని స్థానికులు కాపాడిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు శివంపేట మండలం దంతానపల్లికి చెందిన మమత కు మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన స్వామి తో పదేల క్రితం పెళ్లయింది. వీరికి ఇద్దరు పిల్లలు తేజస్విని(5),పూజిత(7), కూతుర్లు ఉన్నారు. కొన్నేళ్ల క్రితం మమత భర్త స్వామి చనిపోవడంతో మమత ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి గారి ఊరు దంతాలపల్లి లోనే నివాసం ఉంటోంది. సోమవారం ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన తల్లి మమత తూప్రాన్ వెంకటరత్నాపూర్ శివారులోని హల్దీ వాగులో ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి దూకింది. వీరు హల్ది వాగులో దూకేది గమనించిన స్థానికులు వచ్చేసరికి చిన్నారులు వాగులో మునిగిపోగా తల్లి ఒడ్డుపై ఏడుస్తూ కూర్చుంది. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. సంఘటన స్థలాన్ని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి,సీఐ రంగాకృష్ణ ఎస్ఐ శివానందం పరిశీలించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరెవి న్యూసి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.
ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిధులు గోల్మాల్..!





తెలంగాణ పత్రిక/కొల్చారం/ చిన్న ఘనపూర్ సహకార సంఘంలో చైర్మన్,పాలకవర్గ సభ్యులు అప్పనంగా సహకార సంఘానికి సంబంధించిన నిధులను పెద్దఎత్తున తమ సొంత ఖాతాలోకి మళ్లించి తమ అవసరాలకు వాడుకున్నట్లు ఆరోపణలు వస్తున్నా యి. సహకార సంఘంలో పలు అభివృద్ధి కార్యక్ర మాల పేరిట నిధులను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పాలకవర్గ సభ్యులు సహకార సంఘంలో ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటుకు రూ. 15వేలు ఒక కంప్యూటర్ కొనుగోలుకు రూ. 30వేలు ఒక ఇన్వర్టర్ ఏర్పాటు రూ. 16వేలు, నాలుగు డిజిటల్ కాంటాల కొనుగోలు కోసం రూ. 30 వేలు పాలకవర్గం నేమ్ బోర్డు కోసం ఐదు వేలు ఖర్చు చేశారు. ఖర్చు చేసిన డబ్బులు రూ. లక్ష వరకు ఉంటే సహకార సంఘం పాలకవర్గ సభ్యులు చైర్మన్ మరో ఇద్దరు పాలకవర్గం సభ్యులు కలిసి రూ. పది లక్షల 18 వేల రూపాయలు పలు విడతల్లో తమ ఖాతాలోకి మళ్లించుకున్నట్లు ఆరోపిణలు వస్తున్నాయి. ఈ నిధుల పంపకాలలో తేడాల కారణంగా సీఈఓకు పాలకవర్గ సభ్యులకు గొడవలు జరిగాయి. దీంతో పాలకవర్గ సభ్యులంతా ఎకమై సీఈవో ను విధుల్లోంచి తప్పించారు. తాము స్వాహా చేసిన సహకారం సంఘం డబ్బులు ఆడిట్ నివేదికలో రాకుండా ఉండడం కోసం సహకార సంఘానికి ఆడిటింగ్ కు వచ్చే అధికారులకు పెద్దఎ త్తున బుడుపుల సైతం పాలకవర్గ సభ్యులు చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. చిన్నగణపురం సహకార సంఘంలో నిధుల అవకతవకలు అక్రమాలపై గతంలో పలుసార్లు గ్రామానికి చెందిన యువకులు చిన్నఘనపూర్ సహకారసంఘంలో చైర్మన్, డైరెక్టర్ల ఖాతాలోకి నిధుల మళ్లింపు? ఆడిట్ అధికారులకు డబ్బులు ఇచ్చి తప్పుడు నివేదికలు డబ్బుల పంపిణీలో



సీఈఓకు పాలకవర్గ సభ్యులకు విభేదాలు నిధులు దుర్వినియోగం జరగలేదు చిన్న గణపురం సహకార సంఘంలో నిధులు దుర్విని యోగం జరగలేదని పేర్కొన్నారు. దుర్వినియోగం జరిగి నట్లు నిరూపిస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధం అని పేర్కొన్నారు. మంద నాగులు, సహకార సంఘం చైర్మన్ సహకార సంఘం సీఈవో జిల్లా అధికారుల కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సహకార సంఘంలో నిధుల ఖర్చుపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహిస్తే పెద్దఎత్తున నిధులు దుర్విని యోగం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని గ్రామానికి చెందిన రైతులు అంటున్నారు. ప్రతి యేటా వరి ధాన్యం కొనుగోళ్ల సమయంలో హమాలీల పేరా పెద్దఎత్తున నిధులు దుర్వినియోగా నికి పాలకవర్గ సభ్యులు పాల్పడుతున్నట్లు సైతం ఆరోపణలు ఉన్నాయి. రైతుల వద్ద నుంచి ధాన్యం తూకం కోసం లారీల ఏర్పాటు కోసం ఎక్కువ మొ తంలో డబ్బులు వసూలు చేసి హమాలీలకు తక్కువగా డబ్బులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ఇప్పటికైనా అధికారులు సహకార సంఘంలో గత ఎనిమిది సంవత్సరాలలో జరిగిన ఆర్థిక లావా దేవీలపై పూర్తిస్థాయి ఆడిటింగ్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేదల సంక్షేమం...కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

### - సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం
### - మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక):పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు మంజూరీ చేయగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి మొదటి విడతగా రూ లక్ష చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుండగా, త్వరలోనే రేషన్ కార్డులు అందించనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తుండగా, ఎస్సీ వర్గీకరణ, కుల గణన, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఖాళీ పోస్టుల భర్తీ వంటి సాహసోపేత నిర్ణయాలతో కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, కుంట్ల లక్ష్మారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, నేతలు వూడెం శ్రీనివాస్ రెడ్డి, సత్యం, కన్నా యాదవ్, పొద్దుటూరి వేణు, గుండు లక్ష్మణ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, శివారెడ్డి, మల్యాల భద్రయ్య, అక్కరం యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు మార్కెట్ కమిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్ల నియామకం

### - కొండపాక చైర్మన్ గా విరుపాక శ్రీనివాస్ రెడ్డి
### -వంటిమామిడి చైర్మన్ గా బాగానోళ్ల విజయ







గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మార్కెట్ కమిటీ లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గంలోని వంటిమామిడి, కొండపాక మండలాలకు పాలక వర్గాలను ఏర్పాటు చేస్తూ వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ గా కుకునూరుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, బట్ట పర్శరాములు, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ గా విజయ, వైస్ చైర్మన్ గా కొడిత్యాల ప్రభాకర్ గుప్తా నియామకం అయ్యారు. సోమవారం వంటిమామిడి మార్కెట్ కమిటీ పాలకవర్గం మార్కెట్ కమిటీ సెక్రటరీ రేవంత్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు. కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకాన్ని స్వాగతిస్తూ కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆయన అనుచరులు బాణాసంచ కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి, పదవులు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## వినూత్న రీతిలో బోధనా అందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు..!

### అభినందించిన జిల్లావిద్యా అధికారులు

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)వినూత్న రీతిలో బోధన అందిస్తున్న అంతక పేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ నాయక్ ను అభినందిస్తూ భవిష్యత్తులో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా బోధన చేయాలని జిల్లా అధికారులు తెలియజేశారు గోవర్ధనగిరి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్ మరియు అక్కన్న పేట మండల విద్యాధికారి రంగా విద్యార్థులను అభినందించడం జరిగింది రావి ఆకులతో జింక, ఏనుగు, కుందేలు ,ఎలుక బొమ్మల తయారు చేయడం, బంక మట్టితో పండ్లు దానిమ్మ, అరటి, పుచ్చకాయ, కూరగాయలు వంకాయ, బెండకాయ, మిర్చి, టమాట, చిక్కుడుకాయ జంతువులు బంకమట్టితో పెద్ద బండి, బండి చక్రాలు, ఎద్దులు, తయారు చేయడం చూడడానికి ఎంతో కనుల విందుగా ఇవి చేయడానికి విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు అభినందిస్తూ అట్టలతో ఎద్దుల బండి, అట్టలతో తయారుచేసిన వాటర్ ట్యాంక్, మరియు బోట్ హౌస్ లను తిలకిస్తూ పరిసరాల విజ్ఞానం గైడ్ టీచర్ అయిన బానోతు మోహన్ నాయక్ ను ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి ప్రాజెక్టులు చేస్తాడని చెప్పి ఆశిస్తూ ఈ ప్రాజెక్టులను చూడడం చాలా ఆనందంగా అనిపించింది అని చెప్పి జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్ చెప్పడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ప్రధానోపాధ్యాయులు మోహన్ నాయక్ తెలిపారు.



# సిద్ధన్నపేటలో పోషణ పక్షం మహోత్సవం...



నంగునూరు, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో అంగన్వాడీల ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్షం మహోత్సవాలు నిర్వహించారు. గర్భవతులకు, తల్లులకు పోషణపై అవగాహన కల్పించారు. బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలు తెలిపారు. సామూహిక శ్రీమంతాలు, అన్న ప్రాసన, అక్షరాభ్యాసం కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, ఆరోగ్య సహాయకుడు భాస్కర బట్లు , మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, పంచాయతీ కార్యదర్శి రవింధర్, అంగన్వాడీ టీచర్లు కత్తుల భవాని, కాచగోని లావణ్య పాల్గొన్నారు.

# అడుగంటిన నీరు.. చనిపోయిన చేపలు...



నంగునూరు, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్ధుంపూర్ చెరువులో నీరు అడుగంటి పోవడంతో రూ.50 వేల విలువగల చేపలు చనిపోయాయని ముదిరాజు సంఘం నాయకుడు పోతిరెడ్డి పర్శరాములు ఆందోళన వ్యక్తం చేశాడు. వానా కాలంలో చెరువు నిండటంతో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.70 వేల పెట్టుబడితో 50 వేల చేప పిల్లలను చెరువులోకి వదిలామని అన్నారు. ఇప్పటికి ఒక్కసారి మాత్రమే చెరువులో చేపలు పట్టామని తెలిపారు.

# అర్హులందరికీ యువ వికాసం అందించాలి సంగారెడ్డి జిల్లా కలెక్టర్



సంగారెడ్డి ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ పంది.....సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా రాజు యువ వికాసం పథకాన్ని అందించాలని బ్యాంకులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో రాజు యువ వికాసం పై సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 51 .657 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నర్సాయలు, ఒంటరి మహిళలు, దివ్యాంగులని నిరుద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. యువ వికాసం అంటే యువకుల్లో చైతన్యం వచ్చి యువకులందరూ ఖాళీగా లేకుండా జరగాలని కుండా ఏదో ఒక పని చేసుకుని బతకాలని ఆమె సూచించారు. మదీప్ ప్రాధాన్యత మహిళలకు తదుపరి దివ్యాంగులకు, తదుపరి వివిధ యువకులకు ఓ వికాసం అందరికీ ప్రాధాన్యత ఇవ్వాలన్నదే ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)....అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ. దేశ వ్యవసాయ మార్కెట్ను గురించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు భారతదేశంలో పర్యటిస్తున్నారని ఆరోపించారు. భారతదేశంలో ఉన్నటువంటి వారికి పెట్టుబడులు ఇవ్వకుండా వేరే దేశాలకు వెళ్లి కమిషన్ల పేరిట, కమిషన్ల కోసం ఇతర దేశాలకు వెళ్లి అమెరికా గాని ఇతర ఏ దేశాలకు వెళ్లిన కమిషన్ల కోసమేనని ఆయన యద్దేవా చేశారు. కంపెనీలు పెట్టే స్తోమత భారత్లో లేకుండా ఉన్నారా వారికి ఇచ్చే ప్రోత్సాహకాలు వీరికి ఇస్తే సరిపోతుంది అని ఆయన డిమాండ్ చేశారు.ఎక్కడో విదేశాలకు వెళ్లి వారిని బతిమిలాడి తోలుకొచ్చి అన్ని ప్రోత్సగాలు ఇచ్చి ఆఖరికి వాడు వాడితో సహా లేపుకొని వెళ్లిపోవడం ఎన్ని కంపెనీలను చూడలేకపోయామని ఆయన నిలదీశారు. ఇలాంటి అప్పుడు ఉన్న కంపెనీలకు మంచి ప్రోత్సాకాలిచ్చి వాటిని మెరుగుపరుచుకుని భారత దేశ అభివృద్ధికి పాటుపడాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు రాజయ్య, మల్లేశం పాల్గొన్నారు



# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025

## అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయం

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- ఏప్రిల్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ - 2025, చట్టం అని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు సోమవారం కొత్త గూడ, గంగారం మండలాల కేంద్రం రైతువేదికలలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె. వీరబ్రహ్మం చారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్లు రమాదేవి,సత్యనారాణ, ఎంపిడిఓలు రవీంద్రప్రసాద్, బి. అప్పారావు, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు. జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి, అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఉంటుందని అన్నారు. పూర్తిగా న్యాయమైన భూ సమస్య లను ప్రభుత్వం సూచించిన, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి, తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయిలలో ఇప్పుడు వర్తిస్తుందని, రైతులు ఎలాంటి భూ సమస్యల కైనా అప్పీల్ ద్వారా, హక్కును పొందే స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ.. గత ధరణి పోర్టల్ ద్వారా సా మాన్య రైతులకు, రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి, భూ సమస్యలను అలానే వదిలివేసారని గుర్తుకు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దు లు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా, ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలనుపరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండింతల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. 2014 సంవత్సరంలో సాదా బైన మా కోసం కానీ 2020 సంవత్సరంలో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని, 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్,సంబంధితఅధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తే ఉపేక్షించేదెలేదు

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్



ఏటూరు నాగారం(ములుగు) ఏప్రిల్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల%శీ%లోని రోహిర్ క్రాస్ వద్ద ఆదివారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనంలో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి 27 పశువులను వాటి కళ్ళు చేతులు విరిసి మూగ జీవాలకు ఎలాంటి మేత. తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా హింసించి కబేళాలకు తరలిస్తుండగామార్గమధ్యంలో పట్టుకున్నారు. పశువులను వెటర్నరీ వైద్యుల తొ వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పశువుల సంరక్షణ కోసం భూపాలపల్లి రాంపూర్ గోశాల తరలించారు. ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ,ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి రొహిరు చేక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న. డీసీఎం వాహనం ఆపి తనిఖీ చేయగా అక్రమంగా అనుమతులు లేకుండా మూగ జీవాలు పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 27 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు . ఈ సందర్భంగా సి, ఎస్పై మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. అన్నారు. నిత్యం తనిఖీలు చేసి కట్టడి చేసిన గో అక్రమ రవాణా యాదేచ్ఛగా కొనసాగించడం చట్టరీత్యా నేరం ఈ అక్రమ రవాణాలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల కరపత్రిక ఆవిష్కరణ మండల విద్యాధికారి,ఎన్ శంకర్...



సంగారెడ్డి జిల్లాప్రతినిధిఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక) సదాశివపేట మండల పరిధిలోని నందికంది ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల యొక్క గోడపత్రిక మరియు కరపత్రికను ఆవిష్కరించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ముఖ్య అతిథి ఎం.ఈ.ఓ మాట్లాడుతూ చిన్నారుల యొక్క బంగారు భవిష్యత్తుకై విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, విద్యార్థులకు అనుభవజ్ఞులైన టీచర్లచే బోధన, విద్యార్థుల మాసిక ఉల్లాసానికి క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను టీచర్లు నిర్వహిస్తారని, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు మరియు ప్రతి విద్యార్థి కి రెండు జతల యూనిఫాం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు,తర్వాత కాంప్లెక్స్ హెచ్.ఎం వినయకుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మీ మిత్రులు ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్నట్లుయితే వారికి మరియు వారి తల్లిదండ్రులకు మన పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలను వివరించి వారిని మన పాఠశాలకు వచ్చే విధంగా చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం బసవయ్య, అక్బర్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ హంసమ్మ,సిఆర్పిలు రాజేశ్వర్,మల్లేశం మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు..

# మోడీపై పిచ్చి ప్రేలాపణలు మానుకోవాలి

### - బీజేపీ నాయకులు సదానంద గౌడ్



కుకునూరుపల్లి, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక): భారతదేశ రాజకీయాల్లో గాంధీ కుటుంబం ప్రజల సొమ్మును అప్పనంగా కొట్టేసే ప్రయత్నాన్ని ప్రభుత్వ సంస్థలు ఈడీ దర్యాప్తు చేస్తే ఆ కుటుంబ బానిస మనస్తత్వం కలిగిన అద్దంకి దయాకర్ లాంటి నేతలు 130కోట్ల ప్రజలు గర్వంగా తమ ప్రధాని మోడీ అని చెప్పుకొనే పిచ్చి ప్రేలాపణలు మానుకోవాలని బీజేపీ నాయకులు సదానంద గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో ప్రధాని మోడీ నీ ఉద్దేశించి ఆయన చేసిన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలు అందించి వారి మనసులు గెలవాలే తప్ప, అబద్ధాలు, కుట్రలు, కుతంత్రాలు చిల్లర వ్యాఖ్యల ద్వారా సాధించేది ఏమి లేదన్నారు. ఇప్పటికైనా అద్దంకి దయాకర్ పశ్చత్తాపం వ్యక్తం చేసి మోడీకి క్షమాపన చెప్పాలని సదానంద గౌడ్ డిమాండ్ చేశారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో 63 ఫిర్యాదులు



సంగారెడ్డి న్యూస్ పర్నిది ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)....సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణికి భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 63 మంది తమ సమస్యలను అదనపు కలెక్టర్కు విన్నవించారు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఎన్నిసార్లు ఇచ్చిన అధికారులు ఇదే పాట వాడుతున్నారని వచ్చినటువంటి ప్రజావాణికి వచ్చిన రైతులు కానీ వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి సమస్యలున్నటువంటి రైతులు అందరూ తెలపడం జరిగినది. ప్రతి వారం ఇచ్చిన దరఖాస్తులు ఎక్కడ వెళుతున్నాయి తక్షణమే చర్యలు తీసుకోవాలని చెప్పడమే తప్ప చర్యలు ఏమి జరగడంలేదని వారు తెలిపారు. అందులో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మీయొక్క సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు మీ యొక్క కంప్లైంటు పత్రాలను ఇక్కడే ఉంచుతామని ఆయన తెలిపారు. అంతటితో వారు సమ్మగిల్లి వెళ్లిపోయారు.

# విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ లో చెలరేగిన మంటలు





వెల్దుర్తి, ఏప్రిల్ 21, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామ శివారులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది ఉప్పు లింగాపూర్ నుండి మన్నె వారి జలాల్పూర్ గ్రామానికి ట్రాక్టర్ల లో గడ్డి తరలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి గడ్డి పూర్తిగా దగ్ధమైంది ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేశారు

# బిఆర్ ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



నర్సంపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఈ నెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట రూరల్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మోతే జై పాల్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,క్లస్టర్ ఇన్చార్జి లు మోతే పద్మ నాభ రెడ్డి,మంచిక నర్సయ్య,మోటురీ రవి,కోడారి రవి,తాల్లపెల్లి రాం ప్రసాద్,కట్ల సుదర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామిబండారి రమేష్,మాజీ కో ఆప్షన్ మెంబర్ చాంద్ పాషా,కందుల రాజీ రెడ్డి,మండల ఉప అధ్యక్షులు అల్లి రవి,మంచిక రాజు,వళ్ళల కర్ణకార్ తదితరులు ఉన్నారు.

## డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు అక్రమంగా వాడుతున్న వారిపై కేసు నమోదు చేసిన సివిల్ సప్లై అధికారులు.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:గోవిందరావుపేట్ మండలం లో ఉన్న లో ఉన్న వివిధ హోటల్లు మరియు గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపుల పైన మరియు చికెన్ సెంటర్స్ , టీ స్టాల్స్ మరియు కిరాణా షాప్ షాపులలో అక్రమంగా నిలువ చేసి మరియు వాడుతున్న వారిపై సివిల్ సప్లై జిల్లా అధికారి ఫైసల్ హుస్సేన్ మరియు డిప్యూటీ తాసిల్దార్ పౌర సరఫరా ములుగు మరియు ఏటూరు నాగారం సంయుక్తంగా తనిఖీ చేసి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ ఆర్డర్ఆర్డర్ 2000 ప్రకారం అట్టి షాప్ యజమానులపై కేసు నమోదు చేసినారు. తదుపరి డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న హొటల్,చికెన్ సెంటర్ యజమానులకి డొమెస్టిక్ సిలండర్ వాడవద్దని కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని సూచించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని కలిసిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ..... నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికై మరింత కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చూపాలని పలు సూచనలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ . బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## కిసాన్ సంయుక్త మోర్చా నిరసన కార్యక్రమం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, అమెరికన్ బహుళ జాతి కంపెనీలతో భారత ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో చేసుకున్న ఒప్పందాన్ని నిరసిస్తూ! కిసాన్ సంయుక్త మోర్చా (ఎస్ కే యం) ఆధ్వర్యంలో, కొత్తగూడ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఒప్పందం వల్ల ఉత్పత్తులు పాడి పరిశ్రమ, చేపలు, ఆహార ఉత్పత్తులు దెబ్బతిని అనేక విధాలుగా ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని, కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు కంగాల పాపన్న, యుగంధర్ లు అన్నారు. వెంటనే ఇలాంటి ఒప్పందాలను భారత ప్రభుత్వం విరమించుకోకపోతే కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిద్రబోయిన పాపన్న, శంకర్, పైడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ రోగులకు ప్రభుత్వం వెంటనే పెన్షన్లు ఇవ్వాలి

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్

వనపర్తి జిల్లా ఏప్రిల్ 21 తెలంగాణ పత్రిక: ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో డయాలసిస్ రోగులకు ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐ వై ఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆరోపించారు సోమవారం ఆయన ఆత్మకూరు పట్టణంలో మాట్లాడుతూ డయాలసిస్ రోగులకు రెండు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాల్సిన ప్రభుత్వం చాలా మందికి ఇవ్వకపోవడం లేదని ఆయన అన్నారు ఉమ్మడి మండలాల్లో డయాలసిస్ చేసుకుంటున్న రోగులకు పెన్షన్లు ఇచ్చిన పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడ ఉన్న డయాలసిస్ పేషెంట్లకు ఎప్పటికప్పుడు పెన్షన్లు అందిస్తుందని అక్కడ మాత్రం రోగులను గాలికి వదిలేసారని ఆరోపించారు తక్షణమే తెలంగాణ ప్రభుత్వం డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్లను మంజూరు చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఏఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐ వైఎఫ్ నాయకులు యానస్ సమీర్ వసీం చరణ్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు



## ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మే5న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21 : ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ ఆదేశాలతో 5 మే 2025 న షెడ్యూల్ ప్రాంత భూమి చట్టాలు, నిబంధనలు, హక్కులు అమలు కొరకు ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయటానికి ములుగు జిల్లా కన్వీనర్ గా పర్శిక సతీష్, కో కన్వీనర్ గా టింగ భుచ్చయ్య, కుర్సం శివశంకర్,తాటి రామచందర్, పాయం భారతి ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ భూభాగంలో నివాసం ఉంటున్న ఆదివాసులు ఏజెన్సీ ప్రాంతాలల్లో ప్రవేశించిన గిరిజనేతరులు మరియు1970 సంవత్సర తర్వాత వలస వచ్చిన గిరిజనేతరుల కారణంగా ఎన్నో ఏళ్లుగా ఆదివాసులు దోపిడీకి, అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాలకు వర్తింపజేసిన న్యాయ పాలన, రెవిన్యూ పద్ధతులు చట్టాలు, నిబంధనలు, హక్కులు, భూస్వాధీనానికి అక్రమ మార్గాలకు అడ్డుకట్ట వేయలేక పోయారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు రాను రాను ఆర్థిక పరిస్థితి దిగజారిపోతూ ఉంటే గిరిజనేతరులు పై పైకి ఆర్థికంగా, రాజకీయంగా ఎగబాకుతూ తమ ఆధిపత్యాన్ని పెంచి పోషించుకుంటూ ఉన్నారని ధ్వజమెత్తారు. గిరిజనుల భూమిపై వారికున్న సహజ హక్క నిర్వీర్యం కాకూడదనే ఉద్దేశంతోనే బ్రిటిష్ హయంలో నుండి చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఆదివాసి చట్టాలు, హక్కులు అమల కొరకు 5 మే 2025 న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రోగ్రాం అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా నూతన కమిటీ ఉంటుందని అన్నారు. రాష్ట్ర కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా నూతన కమిటీ ఎంపిక జరుగును. ఉద్యమాభివందనాలతో పూనెం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్ –తెలంగాణ దనుసరి రాజేష్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆదివాసీ సంక్షేమ పరిషత్ సనప విష్ణు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బోదె బోయిన స్వాతి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీఇర్ప రాజేష్, రాష్ట్ర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగలవేణిలో ట్వినింగ్ కార్యక్రమం







పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగలవేణిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి, నాయకుపల్లి,రాజనపల్లి, అప్పరాజుపల్లి, లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాల తీగలవేణీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగలవేణి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జె. రవి కుమార్ మాట్లాడుతూ.. పాఠశాలల మధ్య పరస్పర సహకారం ఉండాలని, విద్యార్థుల అభివృద్ధికి అందరూ కలిసి పని చేయాలని కోరారు. తీగల వేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాలలో ఉన్న సదుపాయాలు సైన్సు ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్, గ్రంథాలయం, డైనింగ్ హాల్, ఐఎఫ్. ప్యానెల్ ద్వారా విద్యా బోధన, విశాలమైన క్రీడమమైదానం, క్రీడా పరికరాలు, టైలరింగ్ విద్య మొదలగు విద్యార్థులకు ప్రదర్శన చేశారు. అనంతరం వివిధ క్రీడలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 21. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడి రాసమల్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన, నేడు గూడూరు మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని, మండలానికి విచ్చేసినటువంటి ముఖ్యఅతిథి పొదిళ్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ.. మండల కమిటీ నియామకాలను పూర్తి చేయాలని, అదేవిధంగా మాజీ జడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి మాట్లాడుతూ.. బిజెపి పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెల్పూర్ వెంకన్న, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్, మాజీ సర్పంచ్ విజయశ్రీ, చెల్పూరి శ్రీశైలం, గుర్రం నాగేశ్వరరావు, పడాల నాగరాజు, ఎలుగం రవి, బలుసుకూరి సంపత్, కోరే అనిల్, దేశ్ సురేష్, ధరావత్ దేవేందర్, కత్తి వెంకన్న, వాంకుడోత్ బద్రు నాయక్, బోడ వెంకన్న, సాయికుమార్, దేవ్ సింగ్, గుజ్జ సురేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొప్పుల రాజును కలిసిన డాక్టర్ రామకృష్ణ

**-ఉపాధి హామీ రూపశిల్పి కొప్పుల రాజుకు కూలీల సమస్యలు తెలిపిన మాదాసి సురేష్!**

**-డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో కొప్పుల రాజుకు ఘన స్వాగత సన్మానం!**



వరంగల్ జిల్లా ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) గత యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపశిల్పి మాజీ ఐఏఎస్ అధికారి ఏఐసీసీ కార్యదర్శి కొప్పుల రాజు సోమవారం హన్మకొండకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ హన్మకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి,పుష్పగుచ్ఛాలు అందించి,శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ తోపాటు ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ లు దేశవ్యాప్తంగా 70 కోట్లకు పైగా కూలీలు పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తూ మొబైల్ మానిటరింగ్ సిస్టం తీసుకువచ్చి కూలీలను ఇబ్బందులకు గురిచేస్తుందని,పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించడం లేదని,సమ్మర్ అలవెన్స్ ఇవ్వకుండా సకాలంలో,వేతనాలు అందించకుండా,బడ్జెట్లో అరకొర నిధులను ప్రవేశపెట్టి ఉపాధి హామీ పథకా నికి తూట్లు పడుతుందని కొప్పుల రాజుకు వివరించారు. సానుకూ లం గా స్పందించిన కొప్పుల రాజు మాట్లాడుతూ పేదల కోసం ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ ప్రభుత్వం హయాంలో తీసుకువచ్చామని దీనికి ఎన్డీఏ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని పథకం పరిరక్షణ కోసం పార్లమెంటు వేదికగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు మోరే ఐలయ్య,మోరే రంజిత్, మంద నవీన్,నాంపల్లి లక్ష్మి, వట్టం జ్ఞానేశ్వరి,చిటికెన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చట్టానికి లోబడి పని చేస్తా ఎస్ ఐ రాజేష్ రెడ్డి




నర్సంపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) చెన్నారావుపేట మండలం కేంద్రంలో పనిచేస్తున్న ఎస్సై రాజేష్ రెడ్డి ని నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... పోలీసు వారు శాంతికి మారుపేరు , చట్టానికి లోబడి పని చేసే ప్రతి ఒక్క పౌరులకు హాని జరగకుండా మా వంతు పాత్ర పోషిస్తూ ప్రజలచే మన్ననలు పొందుతామని అన్నారు పైరవులకు తావు లేకుండా నేరుగా బాధ్యులకు న్యాయం చేస్తామని అన్నారు... నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పోలీస్ అంటే జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ లాంటివారని , వారు లేనిదే ప్రజల సమస్యల పరిష్కారం కాదు అని పోలీస్ వ్యవస్థ గురించి పూర్తిగా అవగాహన లేకుండా, కొంతమంది రాజకీయ నాయకులు అవమానకరంగా వారి సేవలు తెలుసుకోకుండా పిచ్చిపిచ్చిగా మాట్లాడడం బాధాకరమని పోలీసు వారు తలుచుకుంటే ఏ నాయకుడు బయటకు వెళ్లలేడు.. వారి మనుగడ లేదు అని పోలీసు వారి వ్యవస్థ గురించి తెలుసుకొని చట్టానికి లోబడి పనిచేయాలని తెలంగాణ శ్రీనివాస నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మొగలి ప్రతాపరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉప్పలయ్య, శ్రీనివాస్, బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందచేత



వనపర్తి జిల్లా ఏప్రిల్ 21 చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక: చిన్నంబావి మండల పరిధిలోని వెంకటాంపల్లి గ్రామానికి చెందిన భవాని కి యాభై నాలుగు వేల రూపాయలు,కర్ణిక మోహన్ కు పదహారు వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పురం రామ్మోహన్, గువ్వల పుల్లయ్య మండల యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జగదీష్ లు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు సమస్యలు పరిష్కరించాలి

### వనపర్తి జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షుడు ఎస్.రాజ్



వనపర్తి జిల్లా ఏప్రిల్ 21 తెలంగాణ పత్రిక: ఆత్మకూర్ మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.రాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వారాల కూలి డబ్బులు పెండింగులో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని ఇందిరమ్మ ఇండ్లు వివాహిత మహిళలకు 2500 రూపాయలు ప్రతి కుటుంబానికి రేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈనెల 26వ తేదీన మరికల్ మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తామని ఈ బహిరంగ సభకు వ్యవసాయ కూలీలంతా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## ఉపాధి హామీ కూలీల 10 వారాల పెండింగ్ అమౌంట్ వెంటనే విడుదల చేయాలి



వనపర్తి జిల్లా ఏప్రిల్ 21 తెలంగాణ పత్రిక: ఆత్మకూర్ మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.రాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వారాల కూలి డబ్బులు పెండింగులో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ప్రతి లబ్ధిదారులు ఇవ్వాలి, వివాహిత మహిళలకు 2500 రూపాయలు ఇవ్వాలి, ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ ఇవ్వాలని, అన్ని వారు డిమాండ్ చేశారు ఈనెల 26వ తేదీన మరికల్ మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తామని ఈ బహిరంగ సభకు వ్యవసాయ కూలీలంతా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## గో మహా హారతి కార్యక్రమం విజయవంతం చేయాలి



సత్తుపల్లి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,నటులు వైభవ్ సూర్య అధ్యక్షతన మే నెల 4 వ తేదీన హైదరాబాద్ లోని లలిత కళా క్షేత్రంలో నిర్వహించే గో మహా హారతి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలో శివ శక్తుల పూజారుల తరపున కొంత ఆర్థిక సహాయం అందజేసినట్లు విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దిశెట్టి సామేలు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి 1000 మంది జనసమీకరణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా 34 మంది శివ శక్తుల పూజారులకు, గుడులకు నిధులు మంజూరు చేయాలని, ఆ విషయాన్ని విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కి లేఖ రాయాలని సూర్య ని కోరారు. అదే విధంగా 34 మంది జాబితాను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ప్రమాదాల నియంత్రణ ధ్యేయం

**- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**



ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ లో ట్రాఫిక్ ప్రమాదాల నియంత్రణపై ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ అశోక్ కుమార్ అదేశానుసారం ట్రాఫిక్ ప్రమాదాల నియంత్రణ ధ్యేయంగా పని చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనం నడపవద్దని మద్యం సేవించి వాహనం నడపవద్దని తెలిపారు. కావున వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వ్యాసరచన ఉపన్యాస పోటీలు





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 21) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జయంతి పురస్కరించుకొని ఈరోజు సిరిసిల్ల పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిరిసిల్ల పట్టణ సహకార్యవాహ వేణు కిరణ్, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ని ఆదర్శంగా తీసుకొని భావితరాలకు వారి చరిత్రను తెలియజేసే విధంగా మనందరం కూడా ముందుకు వెళ్లాలని మహనీయులను మనందరం కూడా పూర్తిగా బాధ్యత తీసుకొని భారత రాజ్యాంగానికి లోబడి ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, వైస్ ప్రిన్సిపల్ సుజాత, నెహ్రూ యువ కేంద్ర మాజీ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, గణేష్ అధ్యక్షులు, గణేష్ యూత్ అధ్యక్షుడు,శివప్రసాద్, వినయ్ కుమార్, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గాలిపెల్లి లో పోషణ పక్వాడ కార్యక్రమం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21 ఇల్లంతకుంటహొరాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐ.సి.డి.ఏస్హొజీ. ఉమారాణిహొఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్షం వారోత్సవాలుహొనిర్వహించారు.ఈ సందర్భంగా ఉ మారాణి మాట్లాడుతూహొహొగర్భిణీ స్త్రీలు మొదటి నెల నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు ప్రాణాలిక తో పాటు మంచిహొపౌష్టికహొపోషక ఆహారం తీసుకోవాలని కోరారు. పోషణ నిలువ చేసే ఆహార పదార్థాలను పిల్లలకు సరైన సమయం లో ఇవ్వాలి అన్నారు. పౌష్టిక ఆహార పదార్థాల గురించిహొఅవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కందికట్కూర్హొక్లస్టర్ సూపర్ వైజర్. సూర్య కళ.అంగన్వాడీ టీచర్లు,హొపాల్గొన్నారు.

# డెకరేషన్స్ సామాన్ల కు నిలయంగా మారిన మామిడాలపల్లి ఓల్డ్ జిపి..

**- అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేటు వ్యక్తుల ఇష్టారాజ్యం..**




తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,ఏప్రిల్ 21.వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో అధికారుల పర్యవేక్షణ లోపంతో, గ్రామ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాత గ్రామపంచాయతీ, డెకరేషన్ వస్తువుల నిలయంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం గ్రామ గ్రామాన గ్రామ పరిపాలన సౌలభ్యానికి, గ్రామాల అభివృద్ధిలో భాగంగా నూతన భవనాలు చేపట్టగా, మామిడాలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించగా, పాత గ్రామపంచాయతీ ఆవరణలో ప్రైవేటు వ్యక్తులు తమ ఇష్టారాజ్యంగా వాడుకుంటూ, ఏకంగా పాత గ్రామపంచాయతీలోనే టెంట్ హౌస్ సంబంధించిన సామాన్లు, మహారాజ కుర్చీలు దర్శనం ఇవ్వగా, వెనుక భాగంలో డెకరేషన్ సంబంధించిన ఐరన్ ఫ్రేమ్ లు, అవేకాక మద్యం సేవించిన ఖాళీ సీసాలు కుప్పలుగా పడి ఉన్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని,పాత గ్రామపంచాయతీ ఆవరణలో ప్రైవేటు వ్యక్తులు వాహనాలను నిలపడం, సామాన్లు ఉంచడం జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని, ప్రైవేట్ వ్యక్తుల సామాన్లు తొలగించి,పాత గ్రామపంచాయతీ భవనాన్ని పునరుద్ధరణ చేసి, గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, విద్యావంతులకు ఉపయోగపడే లైబ్రరి భవనాన్ని నిర్మించాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ప్లెక్సీ చింపిన దుండగులను కఠినంగా శిక్షించాల

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభిమానుల డిమాండ్..**



రాయికల్ ఏప్రిల్ 21(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని కొమురం భీమ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ప్లెక్సీని గుర్తుతెలియని దుండగుల చింపడం అనాగరిక చర్య అని పేర్కొకుంటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభిమానులు ఎస్ఐ సుధీర్ రావు కు ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు అభిమాన నాయకుల ఫొటోలతో ప్లెక్సి లను ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉ ంది అది కొనసాగుతూనే ఉంది మొన్న శనివారం రాత్రి 11 గంటల తర్వాత ఎవ్వరో దుండగులు అరాచక వాదులు కావాలని ప్లెక్సి లను చింపి వేసినట్లు తెలిస్తోంది ఎందుకంటే అట్టి ప్లెక్సి బ్యానర్ లు ఫ్రేమ్ లతో ఉంటాయి కావున వాటిని కావాలని మాయం చేసినట్లు ఖచ్చితంగా చెప్పవచ్చు రాయికల్ లో గొప్ప విషయం ఏమంటే ఈ ప్రాతంలో ఎ రాజకీయ పార్టీ అయినా కలసి మెలసి ఉండే పరిస్థితి అందుకు బిన్నంగా చింపడం అందరూ ఖండించవలసిన విషయం ఈ సంబధర్బంగా అరాచక వాదులను గుర్తించి ఇటువంటివి పునావృతం కాకూడదు ఎవ్వరైతే ప్లెక్సి లను తొలగించారో వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రశాంతంగా ఉన్న మండలం ఇలాంటి ఘటనలు ఎప్పుడు జరగలేవు అని ఎంతో ఆనందంగ ఆహ్లాదంగా ప్రేమ పూర్వకంగా ఉండే పరిస్థితులు కొనసాగాలంటే ఇలాంటివి పునావృతం కాకుండ అందరూ జాగ్రత్త పడాలని తెలిజేస్తూ పోలీసులు చర్యలు తిసుకుంటే ఇలాంటి ఘటనలు జరగవు అని అన్నారు . ఈ కార్యక్రమంలో రవీంధర్ రావు,కోల శ్రీనివాస్,పిప్పాజి మహేందర్ బాబు, గన్నే రాజారెడ్డి , పడిగెల రవిందర్ రెడ్డి ,జక్కుల చంద్రశేఖర్, బెజ్జంకి మోహన్ , బత్తిని రాజేశం గౌడ్, మరిపెల్లిశ్రీనివాస్ గౌడ్ , నర్సయ్య ,సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి సన్మానం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21 ఇల్లంతకుంట ఇల్లంతకుంట నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నియమితులైన కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని మండల మాల మహానాడు సభ్యులు సోమవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ గుడిసె ఐలయ్య, మండల మాల మహానాడు అధ్యక్షులు ఎలుక రామస్వామి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మామిడి సంజీవ్ , మామిడి రాజు,ఎలుక స్వామి, సోల్లు ప్రశాంత్, న్యాత అశోక్,మామిడి కమలాకర్,ఎలుక అనీల్, ధామెర నర్సయ్య, సుధాకర్, మామిడి అంజయ్య, సోల్లు కిష్టస్వామి, ఎలా రాజు, సోల్లు శ్రీకాంత్,సోల్లు కరుణాకర్ ఎలుక బాబు, ఎలుక కనుకయ్య, ఎలుక స్వామి, సోల్లు శేఖర్,దండి రాజేషం, దాసనం ఆంజనేయులు, కోడిపెల్లి మల్లేషం,నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21 జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల దుంపేట గ్రామ యు.పి.యస్ పాఠశాల ప్రభంజనం జిల్లా స్థాయి క్విజ్ పోటీలో 5వ తరగతి విద్యార్థి ఊడుగుల శ్రీవాన్ టీం జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినందున ఊడుగుల శ్రీవాన్ కి పాఠశాల ఉపాధ్యాయుల బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు, పాఠశాల శ్రేయోభిలాషులు తరుపున హార్దిక శుభాకాంక్షలుఇంతటి ఘనత సాధించినందున విద్యార్థి భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించాలని ఆశిస్తూ ఉపాధ్యాయుల బృందం ఆశిస్తున్నట్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి రిమాండ్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21 ఇల్లంతకుంట ఇల్లంతకుంట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసిల్దార్ సురబీ సత్యనారాయణపోలీస్ స్టేషన్ లో పిర్యాదు మేరకు ఇల్లంతకుంట పరిధిలో రాత్రిపూట ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్నాయానే సమాచారం తో వారి సిబ్బంది తో గస్తీ తిరుగుతుండగా తేదీ 31.03.2025 రోజున తెల్లవారు జామున 4:30 గంటల సమయం లో పోత్తూరు బిక్క వాగులో అదే గ్రామానికి చెందిన ఆకుల తిరుపతి అను అతడు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తన ట్రాక్టర్లో ఇసుక నింపుతుండగా రెవెన్యూ అధికారులను చూసి ట్రాలీని వదిలేసి ట్రాక్టర్ ఇంజన్ తీసుకొని తిరుపతి పారిపోయినాడు. డిప్యూటీ తాసిల్దార్ ఫిర్యాదు మేరకు తిరుపతిపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.అప్పటి నుండి అతను తప్పించుకొని తిరుగుతూ ఉండగా సోమవారం ఆకుల తిరుపతిని పట్టుకుని అతని నుండి ట్రాక్టర్ ఇంజిన్ ను కూడా స్వాదీనాపేరుచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి రిమాండ్ చేయడం జరిగింది ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేసినట్లుయితే కేసు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21 కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షుడు యాగండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని సమస్యలపై చర్చించడం జరిగింది అలాగే దుబాయ్ లో జరిగిన సంఘటన గురించి చర్చించడం జరిగింది అందులో భాగంగా బాధిత కుటుంబాలకు కేంద్రం నుంచి ఏమైనా సహాయం చేయాలని రమేష్ గౌడ్ అభ్యర్థించడం జరిగింది వెంటనే కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వారి కుటుంబాలని ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే గల్ఫ్ బాధితుల కోసం ఎప్పుడూ ఇలాగే అండగా ఉంటానని ఆయన సూచించడం జరిగింది

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) మెట్పల్లి మండలంసీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి నాణ్యమైన పంట కొనుగోలు ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే జరగాలి ఎప్పటికప్పుడు ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి.జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలంలోని విట్టంపేట్ గ్రామం ప్యాక్ సెంటర్ మరియు మెట్ల చిట్టాపూర్ ఐకెపి వరి ధాన్యం సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ లో డాటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ డిఆర్డిఓ పిడి రఘువరన్ ఎంపీడీవో ఎమ్మార్వో శ్రీనివాస్ సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంబట్లలో ఐ.కె.పి వరి కోనగలు కేంద్రం ప్రారంభం



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్21సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని ఐ.కె.పి వరి కోనగలు కేంద్రం ప్రారంభంచారు.ఈ కార్యక్రమంలో వి.వో.ఏ హారిక,కమిటీ మెంబెర్స్, మాజీ సర్పంచ్ బొడ్డుపెల్లి రాజన్న,సారంగాపూర్ బీ.ఆర్.ఏస్ మండల అధ్యక్షుడు తేలు రాజు, సి.సి తిరుపతి , ఎ.ఈ.ఓ ఆంజనేయులు,తేలు రాజన్న ,తోట రాజలింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దారి తప్పుతున్న యువత..!?

## తెలంగాణ ఉద్యమకారుల పోరం ప్లినర్ కి హైదరాబాద్ బయలుదేరిన తెలంగాణ ఉ ద్యమకారులు



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక)తెలంగాణ ఉ ద్యమకారుల పోరం ఆధ్వర్యంలో ఈ రోజు ప్లినరి సమావేశం హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమనికి సిరిసిల్ల జిల్లా నుండి పెద్ద ఎత్తున బయలుదేరారుఈ సందర్బంగా తెలంగాణ ఉ ద్యమకారుల పోరం సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షులు వెంగల శ్రీనివాస్ మాట్లాడుతూ జూన్ 2 వ తారికు వరకు ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే మరో ఉ ద్యమం చెపడతమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొక్కుల ఆంజనేయులు. బింగి ఇజ్జగిరి. గజబీంకార్ బాబు. గుజ్జే దత్త్రద్రి. వెంగల వెంకటేశం తదితరులు ప్లినారిలో పాల్గొన్నారు

**- మత్తులో తూగుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్న యువతరం..!**
**- యువత దారి మత్తు వైపా..!? బంగారు భవిష్యత్తు వైపా..!?**
**- యువతరం నిర్ణయంలోనే వారి భవిష్యత్తు**

గంగాధర ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) : యువత దేశానికి వెన్నెముక అని మేధావులు చెబుతుంటారు. అలాంటి వెన్నెముక అయిన యువత భవిష్యత్తు నేడు చూస్తుంటే ప్రశ్నార్థకంగా మారింది. గంజాయి, పాన్ గుట్కా, సిగరెట్, లిక్కర్ తదితర మత్తు పదార్థాలకు బానిస అయి నాశనం అవుతుంది. చిన్నచిన్న సంతోషాల కోసం యువత వారికి తెలియకుండానే వారి జీవితాన్ని అర్ధాంతరంగా చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. మొదట యువత తల్లిదండ్రులు వారికి మార్గదర్శకంగా ఉండాలి. విద్యార్థి దశలోనే టీచర్లు వారిపై శ్రద్ధపెట్టి చెడు మార్గంలో నడవకుండా కాపాడాలి. విద్యార్థి దశలోనే వారికి మంచి చెడు తెలియక పోవడం వల్ల యవ్వన వయసులో చెడు వ్యసనాలకు అలవాటు పడి సమాజంలో వారి జీవితంపై చెడు ముద్రను వేసుకుంటున్నారు. విదేశీ సంస్కృతి యువతరంపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది. గొప్ప గొప్ప వాళ్ళు ఎందరో మహనీయులు వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మనకు స్వతంత్రాన్ని తెచ్చి రాజ్యాంగంలో యువతకు ఎంతో ప్రాధాన్యత కల్పించారు. భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చి దేశ భవిష్యత్తును మార్చగల శక్తి ఉండి భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలవాల్సిన యువత, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావలసిన యువతరం ఇలాంటి చెడు మార్గాలను ఎంచుకొని వారి జీవితాలను అర్ధాంతారంగా ముగించిన సందర్భాలు కోకొల్లలుగా చూస్తున్నాం. నేటి యువతరం దారి ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా 15 నుండి 25 సంవత్సరాల వయస్సు యువత గంజాయి, డ్రగ్స్, మద్యం, మత్తుకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పోలీసు అధికారులు సమయం దొరికినప్పుడల్లా పాఠశాలలో, కళాశాలలలో, విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మద్యం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నారు. అయినప్పటికీ యువత ఏదో విధంగా తప్పు త్రోవలో పయనిస్తున్న పరిస్థితి ప్రస్తుతం అందరిని కలవరపెట్టే అంశం. ముఖ్యంగా గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల యువత మద్యంకు



అలవాటై, అది మితిమీరి ఎక్కువ మోతాదు కోసం గంజాయిని విక్రయించడం, సేవించడం, చెట్లను పెంచుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. తల్లిదండ్రులు పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఏమి చేస్తున్నారని ఎప్పటికీ గమనిస్తూ, అదేవిధంగా పోలీసులు బెల్ట్ షాపులను నియంత్రించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. పోలీసులు, ప్రజలు మమేకమై యువత చెడు మార్గంలో వెళ్లకుండా కృషి చేయాల్సిన అవసరం ఉంది. యువతరం మంచి మార్గాన్ని ఎంచుకొని వారి జీవితాన్ని నాశనం చేసుకోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏ మార్గాన్ని ఎంచుకోవాలో అనే అంశం యువతరం చేతుల్లోనే ఉందనేది యువతరమే గుర్తిస్తే మంచిమార్గం వారికి బంగారు బాటగా మారుతుంది.

**బొల్లబత్తిని రంజిత్**
**గంగాధర మండలం రిపోర్టర్**
**(తెలంగాణ పత్రిక)**

## రాజన్న సిరిసిల్ల జేఎన్టీయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ల నిరవధిక సమ్మె..




సిరిసిల్ల, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని జేఎన్టీయూ అగ్రహారం కళాశాలలో మూడవ రోజు నిరవధిక సమ్మె.తెలంగాణ లోని 12 యూనివర్సిటీస్ లో పని చేస్తున్న రాష్ట్ర కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అసోసియేషన్ పిలుపు మేరకు ఈరోజు కళాశాలలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మె మూడవ రోజు కొనసాగుతుంది.మా సమస్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటేనే సానుకూలంగా స్పందించి 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేసున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో డి .భాస్కర్ బి.రంజిత్ కుమార్, జి. శ్రవణ్ కుమార్ ,బి.రవి కుమార్ మరియు కళాశాలలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అవుదుర్తి కళాకిషన్, అవుదుర్తి కళ్యాణిఎల్లయ్య, బాలగోని భాగ్యగంగయ్య, కనుకుంట్ల మహితరాజశేఖర్, గూడేపు లక్ష్మి రాజయ్య, తీగల మాధవిరాజశేఖర్, ఎలగందుల భాగ్య, లు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం కలెక్టర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసమే ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా గంగాధర మండలం కురిక్యాల గ్రామాన్ని ఎంపిక చేసిందని , గ్రామంలో అర్హులైన మిగతా వారికి కూడా వంద శాతం ఇండ్లను అందజేస్తామని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందనీ తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, ఎంపీడీవో రాము , పంచాయతీ కార్యదర్శి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యమ పార్టీకి ఇరవై ఐదేళ్లు...

**- మహా కుంభ మేళా తలపించే విధంగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ**
**- వేలాది గా తరలి వెళ్లి సభను విజయవంతం చేద్దాం**
**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

కొడిమ్యాల ఏప్రిల్ 21.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,సభకు ప్రజలు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొడిమ్యాల మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు. ఈ 16 నెలల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు,ఉద్యోగులు,విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని,రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు



## మల్లాపూర్ విద్యార్థులకు వాలీబాల్ కిట్ల పంపిణీ




మల్లాపూర్ ఏప్రిల్ 21 2025 (తెలంగాణ పత్రిక)జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల మల్లాపూర్ విద్యార్థులకు మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డం సోమ రెడ్డి వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని కాబట్టి విద్యార్థులందరూ క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, సురేష్ ,నరసయ్య ,శివరాం, సలీం ,సౌజన్య ,సాజిద్ ,రమేష్ రాజశేఖర్ ,మరియు వ్యాయామ ఉపాధ్యాయులు విక్రమ్ మరియు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

**- 25 కోట్ల నిధులతో ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణం**
**- 15 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.**
**- రామగుండం ఏరియా వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్**

గోదావరిఖని: ఏప్రిల్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)సింగరేణికి సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫస్ట్ అని రామగుండం ఏరియా వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సింగరేణి ప్రభావిత జనగామ గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన దోబీ ఘాట్, టాయిలెట్స్, వాటర్ ట్యాంక్, రెస్ట్ షెల్టర్, బోర్వెల్ తదితర అభివృద్ధి పనులను శిలాఫలకం ద్వారా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి జీఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రభావిత గ్రామాల అభివృద్ధి కంపెనీ లక్ష్యం అని అన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాల కోసం 25 కోట్ల నిధులతో ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణం చేపట్టినట్లు వివరాలు తెలియచేశారు. ఈ ఫిల్టర్ బెడ్ పూర్తి అయినట్లయితే సింగరేణి ఆర్జీవన్, ఆర్జీటూ, ఆర్జీత్రి ఏరియాలకు సరిపడా తాగునీటి సౌకర్యం లభిస్తుంది అని అన్నారు. అనంతరం జనగామ గ్రామంలో 15 లక్షల రూపాయలతో ఐకెపి కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## బడిబాట కరపత్రం ఆవిష్కరణ



మల్లాపూర్ ఏప్రిల్ 21 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో - ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్రం మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైసూర్ రెడ్డి మరియు ఉపాధ్యాయు బృందం వెంకటరమణ, రాజిరెడ్డి, భూమేశ్వర్, ముజబీర్, జైపాల్,అంగన్వాడీ టీచర్స్ లావణ్య, స్వరూప,స్నేహ లత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగానికి ఆంగ్లమే ఆయువుపట్టు

**- విద్య, ఉద్యోగం, రిలేషన్షిప్ అన్నింటికి యూనిక్ ఇంగ్లీష్**
**- పెద్దపల్లి డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వనజ**

గోదావరిఖని: ఏప్రిల్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ప్రపంచ (వరల్డ్) కెరీర్ వృద్ధికి వారధిగా ఇంగ్లీష్ భాష నిలుస్తున్నదని పెద్దపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే మహిళ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వనజ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో “ద రోల్ ఆఫ్ ఇంగ్లీష్ ఇన్ గ్లోబల్ కమ్యూనికేషన్” అనే అంశంపై ఒకరోజు సెమినార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వనజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె డిగ్రీ విద్యార్థులకు పలు సూచనలను చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లీష్ భాష ప్రముఖం అని తెలిపారు. గ్లోబల్ కమ్యూనికేషన్‌లో ఇంగ్లీష్ పాత్ర అపూర్వం, అమోఘం, అనంతం అని అన్నారు. విద్య, ఉ ద్యోగం, రిలేషన్షిప్ అన్నింటికి యూనిక్ ఇంగ్లీష్ భాష వివరించారు. వ్యక్తిగత వృద్ధిపై ఇంగ్లీష్ ప్రభావం అధికం కాగలదు అని అన్నారు. ఇంటర్నెట్ భాషగా ఇంగ్లీషును నిర్ణయించడానికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాష అందుబాటులో ఉండటమే అని అన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, డాక్టర్ సురేష్, ఉషారాణి, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ అజెండా





**- సన్నాలకు 500రూ బోనసిస్తున్న మనసున్న ప్రభుత్వం**
**- 48 గంటల్లోనే రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులు**
**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

గోదావరిఖని: ఏప్రిల్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)చెమటోడ్చుతున్న రైతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గం పరిధిలోని జనగామ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....కటింగ్ లేకుండా వడ్లు కొనేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. సన్నాలకు 500రూ బోనసిస్తున్న మనసున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్మిన రైతుకు 48 గంటల్లోనే వడ్ల డబ్బులు రైతుల ఖాతాలో పడే విధంగా చర్యలు తీసుకున్న గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రశంసించారు.

# ముత్యంపేటలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ

మల్లాపూర్ ఏప్రిల్ 21 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలోమండల విద్యాధికారి కె.దామోదర్ రెడ్డి చేతుల మీదుగా బడిబాట కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీడీసీ చైర్మన్, సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్, వెటర్నరీ స్టాఫ్, గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్స్, మహిళా సంఘం సభ్యులు, సి ఆర్ పి దేవరెడ్డి , పేరెంట్స్, హెడ్ మాస్టర్ జంగ గంగాధర్ ఉపాధ్యాయులు జగన్మోహన్, ఉపాధ్యాయురాలు రవీనా పాల్గొన్నారు.



# కొండగట్టు జె ఎన్ టి యు ఎచ్.కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలుపిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్





కొడిమ్యాల ఏప్రిల్ 21.తెలంగాణ పత్రిక. .కొండగట్టు జె ఎన్ టి యు ఎచ్.కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మెలో భాగంగా 3 వ రోజు కూడా అధ్యాపకులు దీక్షా శిబిరంలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తూ వినూత్నంగా పాదరక్షలు లేకుండాఅధ్యాపకులు అందరూ మండుటెండలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ఈరోజు చొప్పదండి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అధ్యాపకుల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "మా బి ఆర్ ఎస్.ప్రభుత్వ హయాంలో జె ఎల్.పి ఎల్.మరియు డీ ఎల్,తదితర పోస్టులను క్రమబద్ధీకరించడమే కాకుండా,యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించే చర్యలు కూడా చేపట్టాం.కానీ ఎన్నికలు రావడం,ప్రభుత్వం మారడం వల్ల ఆ ప్రక్రియ కొనసాగలేకపోయింది.అయితే ప్రస్తుత ప్రభుత్వం వారి మేనిఫెస్టో లో వారిని క్రమబద్ధీకరిస్తాం అని హామీ ఇచ్చి, ఇప్పుడు జి ఓ.నెంబర్-21ను విడుదల చేసి ప్రత్యక్ష నియామకాలు చేపట్టి కాంట్రాక్ట్ అధ్యాపకులందరికీ అన్యాయం చేయతలపడితే ఊరుకునేది లేదని వీరికి అన్ని విధాలుగా అండగా ఉంటాం అని వీరి న్యాయమైన డిమాండ్లను అమలు చేసేంత వరకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్.నాయకులు పొనుగంటి కృష్ణా రావు తదితర నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కౌలు రైతు కుటుంబానికి 40 వేల రూపాయల మేకలు అందజేత..

**- రైతు స్వరాజ వేదిక రాష్ట్ర నాయకులు..బి కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 21. వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన మారుముళ్ల కుమారస్వామి అనే కౌలు రైతు, అప్పుల బాధతో సెప్టెంబర్ 21,2015 న పురగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.తమ స్వంత భూమితో పాటు కొంత భూమి ని కౌలు తీసుకొని అందులో పత్తి,వరి పంటలు సాగు చేయగా అందులో పంట దిగుబడి రాకపోవడం వలన 3 లక్షల వరకు అప్పులు కాగా తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేకపురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది.ఇతనికి ఇద్దరు పిల్లలు, కూతురు,కొడుకు ఉన్నారు. అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక వారు పరామర్శించి వారి కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా వారు స్పందించి ఆ సంస్థ ద్వారా 40,000 నలభై వేయిల రూపాయల ఆర్థిక సహాయంతో మేకలు కొని ఇవ్వడం జరిగింది. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు, బి, కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ..రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే



తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 194, జి ఓ ల ద్వారా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు,6,00,000,రూలు, నష్టపరిహారం చెల్లించాలని, అదేవిధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు, ఎక్స్ గ్రేషియ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక, ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నూరి సదానందం,రాచపల్లి సమ్మయ్య,ఇంజన్ చైతన్యలు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాస్ పథకలో భాగంగా ఇంటర్వ్యూ ల నిర్వహణ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,21) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మండల స్పెషల్ ఆఫీసర్ బి. వినోద్ కుమార్,ల ఆదేశానుసారము రాజీవ్ యువ వికాసం పతకములో బాగంగా తేదీ: 23.04.2025 బుధవారము రోజున మరియు తేదీ: 24.04.2025 గురువారము రోజులలో ఉదయం 10. 00 గంటల నుండి స్థానిక మండల ప్రజా పరిషత్ బోయినిపల్లి కార్యాలయంలో అన్ని గ్రామాల అన్ని కులాల వారిగా ఇంటర్వ్యూలను మండల కమిటి లు మరియు బ్యాంకు మేనేజర్ ఎస్,బి,ఐ %ఽ% యూ,బి, ఐ, ల అద్వర్యంలో నిర్వహించబడును.



# జనరేటివ్ ఏఐ పై జాతీయ సదస్సు





**- గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనరేటివ్ ఏఐ పైన ఒక్క రోజు జాతీయ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలక్రిష్ట రెడ్డి హాజరయ్యారు మంత్రం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో భాగంగా కుత్రిమ మేధస్సు (ఏ ఐ ) అనువర్తనాలను అనుసంధానం చేసి మారుమూల గ్రామాలలోని కళాశాలను పట్టణ కళాశాలలకు దీటుగా అభివృద్ధి చేయవచ్చునని పేర్కొన్నారు ఎన్ఈపి కి అనుగుణంగా ఐసిటి లో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యారంగాన్ని అభివృద్ధి చేయవచ్చునని,మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా 21 సెంచరీ స్కిల్స్ ఉపయోగించుకుని విద్యార్థులు అభివృద్ధి పొందాలని సూచించారు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి .విజయలక్ష్మి మాట్లాడుతూ ఈఐ ద్వారా భవిష్యత్తుకు తగిన విద్యార్థులను తయారు చేయవచ్చున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు పరిశోధన నైతిక విలువ లతో పాటు జ్ఞానం పెంపొందించుకోవచ్చు అన్నారు. అయితే ప్రొఫెసర్ రామకృష్ణ ఎలమంచిలి ప్రాజెక్ట్ హ్యాండ్లింగ్ గురించి, ఐడియా జనరేషన్, రీసెర్చ్ మెథడాలజీ గురించి తెలియజేశారు. డాక్టర్ పి కళ్యాణి మాట్లాడుతూ లిటరేచర్ రివ్యూ రీసెర్చ్ మెథడాలజీ లో ఎలా చేయాలో పేర్కొన్నారు. డాక్టర్ స్వాతి మాతుర్ మాట్లాడుతూ లాంగ్వేజి ఏఐ టూల్స్ గురించి వివరించారు.హంట్ మెట్రిక్ సీఈవో అయూబ్ షేక్ మాట్లాడుతూ పిల్లల యొక్క అసెస్మెంట్ అటెండెన్స్ ఎక్సర్సైజ్ వాల్యుయేషన్ లను ఏఐ టూల్స్ ఉపయోగించి ఏ రకంగా చేయాలో అధ్యాపకులకు తెలియజేశారు.సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఏఐ టూల్స్ గురించి విద్యార్థులు క్షుణ్ణంగా నేర్చుకొని ఎప్పటికప్పుడు కాలానుగుణంగా మార్పు చెందాలని తెలియజేశారు.ఈ సెమినార్ లో వివిధ కళాశాలల ప్రొఫెసరస్ ,పరిశోధకులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ సెంటర్ లే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన నిందుతుడు దాసరి మురళి అరెస్ట్

**- గతంలో మురళికి సహకరించిన నలుగురు నిందుతులు అరెస్ట్, రిమాండ్ కి తరలింపు.**
**- జిల్లా పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.**



వేములవాడ,ఏప్రిల్,21, తెలంగాణ పత్రిక. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహారాష్ట్ర భివండి కి చెందిన దాసరి మురళి అనే వ్యక్తి భివండిలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపించుకుంటు వచ్చిన డబ్బుతో జీవనం కోసాగించగా విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని భివండికి చెందిన తన స్నేహితులు అయిన విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అనే వ్యక్తులతో కలసి ఒక ముఠాగా ఏర్పడి మురళి అనే ఆన్లైన్ సెంటర్ లను లక్ష్యంగా చేసుకొని మొదటగా ఆన్లైన్ సెంటర్ వ్యక్తులకు కాల్ చేసి తనని తను ఒక ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిగా పరిచయం చేసుకుని నాకు రోజు వారిగా నాకు ఆన్లైన్ లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి నేను మా వారితో నగదు డబ్బులు పంపిస్తాను నాకు ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేయాలని నమ్మించి విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ ల అకౌంట్ లోకి వెళ్లేలా ప్రణాళిక చేసుకొని వారి అకౌంట్ లోకి వచ్చిన నగదు ను ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడటం జరుగుతుంది.అందులో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలో గల ఒక ఆన్లైన్ సెంటర్ ను మరియు సిరిసిల్లలో గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను లక్ష్యంగా చేసుకొని దాసరి మురళి అనే నిందుతుడు వారిని మోసం చేయగా అట్టి యజమానులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా వేములవాడ పట్టణ పోలీస్ వారు కేసు నమోదు చేసి స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నాలుగురు వ్యక్తులువిలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని,పరారీలో ఉన్న దాసరి మురళి అనే వ్యక్తి కోసం వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ రమేష్ సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్,కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీ ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా కోరుట్ల వద్ద అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో వేములవాడ టౌన్ ఎస్.ఐ రమేష్,సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్,షమీ పాల్గొన్నారు.

# గెలిచిన ఆది శ్రీనివాస్ న్యాయపోరాటం...

**- నేడు కోర్టు జరిమానా విధించిన 30 లక్షలు అందజేసిన చెన్నమనేని రమేష్ బాబు**



వేములవాడ, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆది శ్రీనివాస్ చేన్నమనేని రమేష్ బాబు పౌరసత్వం పై గత దశాబ్ద కాలంగా చేస్తున్న న్యాయపోరాటంలో విజయం సాధించారు. గతంలో చెన్నమనేని రమేష్ బాబు కు 30 లక్షల ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు, సోమవారం హై కోర్ట్ అడ్వకేట్ లు వి రోహిత్ రావు ల సమక్షంలో ఆది శ్రీనివాస్ గారికి 25 లక్షలు జరిమానా అందజేయడం జరిగింది. హై కోర్టు లో ఆది శ్రీనివాస్ తరుపున సీనియర్ కౌన్సిల్ వి.రవికిరణ్ రావు, వి .రోహిత్ రావు లు వాదనలు వినిపించారు.డిసెంబర్ 9, 2024 లో మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ కు వ్యతిరేకంగా హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడని తేల్చి చెప్పింది. తప్పుడు పత్రాలతో అధికారులు, న్యాయస్థానాలను 15 ఏళ్ల పాటు తప్పుదోవ పట్టించారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చెన్నమనేని భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించి చెన్నమనేని కి 30 లక్షలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. 30 లక్షల్లో పిటిషనర్ ఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ కి 5 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.చెన్నమనేని రమేష్ 2009 లో మొదటి సారి వేములవాడ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని గత 15 ఏళ్లు గా ఆది శ్రీనివాస్ న్యాయ పోరాటం చేస్తున్నారు.ఆది శ్రీనివాస్ న్యాయ పోరాటం కారణంగా 2019 లో చెన్నమనేని భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తు కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చింది. చెన్నమనేని కేంద్ర నోటిఫికేషన్ పైన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పైన ఐదేళ్ల పాటు విచారణ జరిగిన అనంతరం జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి తీర్పు వెలువరించారు. ఏకంగా కోర్ట్ 30 లక్షలు చెల్లించాలని తీర్పునిచ్చిన కేసులు చరిత్రలో లేవంటున్న న్యాయ వర్గాలు, 15 యేళ్ల పాటు పోరాడి విజయం సాధించిన కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్, భారత పౌరుడు కాకున్నా 15 ఏళ్ల పాటు భారత దేశ చట్ట సభల్లో సభ్యుడిగా కొనసాగిన చెన్నమనేని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా కాకుండా ఆది శ్రీనివాస్ అవకాశాలకు గండి కొట్టాడు. కోర్టు తీర్పు పైన అప్పీల్ చేయకుండా తప్పు ఒప్పుకుని 30 లక్షల రూపాయలను చెన్నమనేని రమేష్ చెల్లించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటం లో న్యాయం గెలిచింది. తప్పుడు ధ్రువ పత్రాలతో న్యాయస్థానాలను, ప్రభుత్వాలను చెన్నమనేని రమేష్ మోసం చేసాడు. గతంలో హైకోర్టు చెన్నమనేని రమేష్ భారత దేశ పౌరుడు కాదని తీర్పు ఇచ్చింది. దింతో పాటు 15 ఏళ్ల పాటు న్యాయస్థానాల్లో పోరాటం చేస్తూన్న నాకు 25 లక్షలు, లీగల్ సెల్ కు 5 లక్షలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది అని అన్నారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఈరోజు చెన్నమనేని రమేష్ 25 లక్షలు తన న్యాయవాదు ద్వారా డి డి అందించాడని, 5 లక్షలు లీగల్ సెల్ కు కూడా చెల్లించాడని, 4సార్లు మోసం చేసి గెలిచినా చెన్నమనేని రమేష్ పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని, ఇప్పటికే డీజీపి కి ఫిర్యాదు చేశానని. వేములవాడ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.2009 నుండి 2023 వరకు అతను ఎమ్మెల్యే కాదని గెజిట్ నోట్ విడుదల చెయ్యాలని, మాజీ ఎమ్మెల్యే కూడా కాకుండా అతనికి ప్రభుత్వం నుండి ఎలాంటి బెనిఫిట్స్ రాకుండా చూడాలని, నా కేసును వాదించిన సీనియర్ కౌన్సిల్ వి. రవి కిరణ్ రావు, రోహిత్ రావు లకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

# వ్యవసాయ మెళుకువలను అందించడానికే" రైతు మహోత్సవ కార్యక్రమం"







నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 21: రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుండి 23 వరకు కొనసాగనున్న రైతు మహోత్సవం కార్యక్రమం సోమవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు మహోత్సవాన్ని లాంచనంగా ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి మంత్రితో కలిసి హెలికాప్టర్ లో విచ్చేసిన సహచర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ ఆలీ తదితరులు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. వీరితో పాటు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ అధికారులు భవాని శ్రీ, గోపి, వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు భాగస్వాములు అయ్యారు. రైతు మహోత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, వ్యవసాయ ఉత్పత్తులు, అధిక దిగుబడులను అందించే అధునాతన వంగడాలు, మేలు జాతి పశువులు, ఆహార పదార్థాల ప్రదర్శనకు దాదాపు సుమారు 150 స్టాళ్లు ఏర్పాటు చేశారు. సేంద్రీయ విధానంలో పంటల సాగు, ఆధునిక పద్ధతుల్లో లాభసాటి వ్యవసాయం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను అందించే వంగడాలు తదితర వాటి గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, ఆదర్శ రైతుల ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ఐదు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్టాల్స్ సందర్శించి, నూతన ఆవిష్కరణలు, అధునాతన వంగడాలు, వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తులను పరిశీలిస్తూ, వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచే ఈ తరహా సదస్సులను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో పూడికతీత పనుల కోసం ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని, పూడిక తొలగింపు ద్వారా లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీటి వసతి సమకూరుస్తామని ప్రకటించారు. కాళేశ్వరం 20, 21, 22 ప్యాకేజీల పెండింగ్ పనులతో పాటు గుత్ప ఎత్తిపోతల పథకం మిగులు పనుల పూర్తికి అవసరమైన నిధులను కేటాయించి పనులను పూర్తి చేయిస్తామని అన్నారు. భూగర్భ జలాలు వృద్ధి చెందేలా అవసరమైన చోట విరివిగా చెక్ డ్యామ్ లు నిర్మించేలా చూస్తామని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగానికి లక్షా 81 వేల కోట్ల రూపాయలను వెచ్చించినప్పటికీ, సాగు రంగానికి ఒనగూరిన ప్రయోజనం శూన్యంగా మారిందని ఆక్షేపించారు. అనాలోచిత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి లక్షా 25 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని, ఉమ్మడి జిల్లాలో ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజీల పనులను కూడా పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చాక, కాళేశ్వరం ప్రాజెక్టు చుక్క నీటిని కూడా వినియోగించకుండానే రాష్ట్రంలో ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా దేశంలోనే అత్యధికంగా వరి పంటను పండించి సరికొత్త రికార్డును సృష్టించామని హర్షం వెలిబుచ్చారు. గత ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకుని 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట తెలంగాణాలో ఉత్పత్తి అయ్యిందని, దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో ఇంత పెద్ద ఎత్తున వరి సాగు కాలేదని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వపరంగా కొనుగోలు చేస్తూ, వారికి పూర్తిస్థాయి మద్దతు ధర అందిస్తున్నామని, సన్నాలు అదనంగా క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. పంట విక్రయించిన రెండు రోజులలోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని, కేంద్రాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. ఎక్కడ కూడా గన్నీ బ్యాగుల కొరత లేదని, ఎక్కడైనా గన్నీ బ్యాగులు సమకూర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన అన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి, రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ధాన్యం సేకరణ చేస్తున్నామని తెలిపారు. కాగా, దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలోని 84 శాతం జనాభాగా ఉన్న సామాన్య, పేద కుటుంబాలకు కూడా తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ఇదివరకు దొడ్డు రకం బియ్యం 2.81 కోట్ల మందికి పంపిణీ చేసేందుకు 10625 కోట్ల రూపాయలను వెచ్చించేవారని, కానీ 70 నుండి 80 శాతం మంది దొడ్డు బియ్యాన్ని భోజనానికి వినియోగించేవారు కాదని అన్నారు. దీంతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ వంటి అక్రమ దందాలు జరిగేవని తెలిపారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం వల్ల ఆ తరహా అక్రమాలకూ కళ్లెం పడిందని, రాష్ట్రంలోని 84 శాతం జనాభాగా ఉన్న 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎంత ఖర్చు అయినా భరిస్తామని, సన్నబియ్యం పంపిణీని కొనసాగిస్తామని స్పష్టం చేశారు

## జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం తోపాటు, ఆధునిక సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వ్యవసాయ మెళుకువలను అందించడానికి రైతు మహోత్సవ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరి కోరిక మేరకు నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. బోర్డును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చి పసుపు రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు, పసుపు ఆధారిత పరిశ్రమలు, ఉత్పత్తులకు కూడా కేంద్రం చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా కోరుతామని తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనాలే పరమావధిగా పంట రుణాల మాఫీ కింద రైతుల ఖాతాలలో 33 వేల కోట్ల రూపాయలను జమ చేశామని అన్నారు. త్వరలోనే రైతు భరోసా నిధులను కూడా రైతుల ఖాతాలలో జమ చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతాంగానికి నష్ట పరిహారం సైతం అందించే ఏర్పాట్లు చేస్తామని ప్రకటించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా రైతుల నుండి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పెద్ద ఎత్తున వరి ధాన్యం కొనుగోలు చేస్తూ, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుపుతున్నామని అన్నారు. తెలంగాణాలో ఉన్నది రైతు ప్రభుత్వమని, రైతాంగ సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రకృతి పరంగా, క్రిమికీటకాలు రూపంలో పంటల సాగుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయని, అయినా కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోకుండా వారికి అన్ని విధాలా అండగా నిలువాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమని వెల్లడించారు. ఇతర దేశాల్లో ఎలాంటి పంటలు పండించి లాభం పొందుతున్నారు, ఆధునిక సాగు, కొత్త పంటల పై రైతులకు మూడు రోజుల ఈ మహోత్సవంలో శాస్త్రవేత్తలు, నిపుణులు అవగాహన కల్పిస్తారని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యంత లాభదాయకమైన పంట పామాయిల్ అని, దీనిని జంతువులు , చీడ పురుగులు నష్టం చేయవని, అందువల్ల పామాయిల్ పంటను రైతులు సాగు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. కాగా, వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తుమ్మల తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ లను మళ్లీ పునరుద్ధరిస్తూ, నిజామాబాద్ జిల్లాకు వీటి మంజూరీలో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

# ట్రాప్ చేసి గంజాయి ముఠా అరెస్టు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-21గంజాయి కొనుగోలు చేస్తామని నమ్మించి పట్టుకున్న వైనంఐదుగురు అంతర్ రాష్ట్ర స్మగ్లర్లను చాకచక్యంగా పట్టివేత32 కిలోల250 గ్రాముల గంజాయి, కారు, రెండు బైక్ లు స్వాధీనం గంజాయి ముఠానుఎక్సైజ్ పోలీసులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. అంతర్ రాష్ట్ర స్మగ్లర్లు గంజాయి రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారం అందడంతో వారిని పట్టుకునేందుకు ప్లాన్ వేశారు. స్థానికంగా అయూబ్ గంజాయి విక్రయిస్తున్నట్లు తెలుసుకుని తమకు గంజాయి అవసరం ఉందని సాధారణ పౌరుల్లా అతడిని సంప్రదించారు. అయూబ్ రెండు రోజుల క్రితం గంజాయి తీసుకుని అర్సపల్లి వద్దకు రాగానే అదుపులోకి తీసుకుని విచారించారు. అతడి ద్వారా మహారాష్ట్రలోని బోకర్ కు చెందిన ఫారూఖ్ ఖురేషి, షేక్ ఫహీం, షేక్ సిద్దిక్, జుబేర్ ఫఠాన్ ను అరెస్టు చేశారు. పట్టుబడిన వారి నుంచి 32 కిలోల గంజాయితోపాటు కారు, రెండు బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తెలిపారు. మరో కీలక సూత్రధారి కోసం ఎక్సైజ్ పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం. పోలీసులకు చిక్కకుండా గంజాయి స్మగ్లర్లు ముందుగా వాహనాల్లో రెక్కీ నిర్వహించి కారులో గంజాయి రవాణా చేస్తున్నట్లు తెలిసింది. గంజాయి దందా లో తలపండిన వారి కోసం ఎక్సైజ్ అధికారుల వేట కొనసాగుతోంది. గంజాయి కి చాలా డిమాండ్ ఉండడంతో చిన్నచిన్న ప్యాకెట్లలో అమ్ముతూ విద్యార్థులను, యువతను వ్యసనపరులుగా మారుస్తున్నారు.

# రైతు మహోత్సవానికి తరలి వెళ్లిన రైతులు



ఎల్లారెడ్డి, ఏప్రిల్21(తెలంగాణ పత్రిక):నిజామాబాద్ జిల్లా గిరిరాజ్ కళాశాల మైదానంలో నేటి నుండి మూడు రోజుల పాటు రైతు మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి సదాశివ నగర్ మండలం నుంచి 100 మంది రైతులు తరలి వెళ్లారు. ఈ మహోత్సవంలో పాల్గొనే రైతుల బస్సును జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు అవసరమైన సాంకేతిక పద్ధతులు,పంటల నిర్వహణ,ఉత్పత్తి మెరుగుదల వంటి అంశాలపై రైతు మహోత్సవంలో అవగాహన కల్పించనున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పురోగతిపథంలోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్ నాయక్,కవిత,ప్రణీత,శ్రీలక్ష్మి,గాయత్రి,రైతులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..



**- మహేందర్ రెడ్డి**

ఎల్లారెడ్డి, ఏప్రిల్21(తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు సమయం దగ్గరపడుతున్నది. ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో భారీ మహాసభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు,శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఊరూవాడా తిరుగుతూ ప్రజలను సన్నద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు సదాశివనగర్ మండలంలోని పద్మజవాడి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున రజతోత్సవ మహాసభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బుచ్చయ్య,నాగగౌడ్,రమేష్,ర్సింలు,రాజు,ఉమర్,శ్రీనివాస్ రెడ్డి, రాజు,దత్తు,నర్సారెడ్డి,రాజిరెడ్డి,రంజాన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోతంగల్ లో పోషణ పక్వాడ కార్యక్రమం



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21.పోతంగల్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడి సూపర్వైజర్ గోపి లక్ష్మి ఆధ్వర్యంలో సెక్టార్ పరిధిలోని బాలింతలకు గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తల పై ఆహారం కూరగాయలు చిరుధాన్యాలు వలన కలిగే ప్రయోజనాల పై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ రాధిక మాట్లాడుతూ....... పౌష్టికమైన ఆహారం ఆకుకూరలు కూరగాయలను గర్భిణీలు ప్రతిరోజు తీసుకొవాలని సూచించారు. గర్భిణీ స్త్రీ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు వెయ్యి రోజులు గోల్డెన్ డేస్ పై వివరించారు. హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ.... వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉండటం వలన పిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చందర్ నాయక్ పంచాయతీ ఈఓ చంద్రకాంత్ సూపర్వైజర్ గోపీ లక్ష్మి ఆయుష్ డాక్టర్ రాధిక హెల్త్ సూపర్వైజర్ సుజాత అంగన్వాడి టీచర్లు కల్పన సుజాత బాల లక్ష్మి హేమలత జ్యోతి స్వరూప పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్ ప్రతినిధి - ఏప్రిల్ 21 తెలంగాణ పత్రికలక్ష్మణ్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బాపట్ల ఆశన్న గారి కోడలు అనారోగ్యానికి గురై మరణించడంతో విషయం తెలుసుకొని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, అతని కార్యకర్తలు, తదితరులు అంత్యక్రియలకు పాల్గొనడం జరిగింది

# 50 పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన



కామారెడ్డి ,ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా మార్చడంతో. ఆస్పత్రి నిర్మాణానికి సోమవారం నాడు హైదరాబాద్ కు చెందిన ఎంఐ డిపి అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి స్థలాన్ని పరిశీలించారు. దోమకొండలోని దేవుని కుంట. గుండ్ల చెరువు ప్రాంతంలో. ముత్యంపేట రోడ్డు ప్రాంతంలో స్థలాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి సూచన మేరకు అధికార యంత్రాంగం తల పరిశీలనకు విచ్చేసినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. స్థల పరిశీలనలో అధికారులు కుమార్ నరసింహ అశోక్. డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి. ఎమ్మార్వో సంజయ్ రావు. మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి. పట్టణ అధ్యక్షుడు మధుసూదన్. కాంగ్రెస్ నాయకుడు రామస్వామి . డాక్టర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఆరోగ్యంతో కేజీబీవీ పాఠశాల విద్యార్థిని మృతి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 21 :-ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని కేజీబీవీపాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మృతి చెందింది. వివరాల ప్రకారంగుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన బోరెకర్ సౌజన్య (15) విద్యార్థిని ప్రతి రోజు లాగే అందరి తో కలిసి కట్టుగా ఉండే అమ్మాయి ఆదివారం రోజు రాత్రి ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా కేజీబీవీ ప్రిన్సిపాల్ రజిత సిబ్బందితో అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించగా..అదే రోజు రాత్రి 1:30 గంటలకు చికిత్స పొందుతూ మరణించినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

బోథ్ -ఏప్రిల్ 21- తెలంగాణ పత్రిక బోథ్ మండలంలోని నక్కల వాడ గ్రామానికి చెందిన భూమన్న (30) వ్యవసాయ కూలీ రైతు సోమవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు పోలీస్ వివరాల ప్రకారం నక్కలవాడ గ్రామానికి చెందిన నైతం భూమన్న తండ్రి భీమ్ రావు తో కలిసి వ్యవసాయ కూలి పనులు పనులు చేస్తూ సహజీవనం సాగించేవారు. ఈయన ఆయనకు భార్య నైతం లక్ష్మి భూమన్న సంతానం కిరణ్ 3 సంవత్సరాలు అయితే బోథ్ లో ఒకరి దగ్గర పాలేరుగా పనిచేస్తూ ఉన్నా భూమన్న కొద్దిరోజులకే తాగుడికి బానిసై తరచూ ఇంట్లో గొడవ పడేవాడు అలా చేయడంతో ఇంట్లో వారు మందలించగా మనస్థాపానికి గురై మోనోసిల్ అనే పురుగుల మందును సేవించినా బొమ్మలను నక్కలవాడాకు చెందిన ఆటోలో బోథ్ దవఖానకు



తీసుకెళ్లారు.చికిత్స పొందుతూ సోమవారం రోజున 10:50 నిమిషాలకు మృతి మృతి చెందాడని బోథ్ ఎస్సై ప్రవీణ్ తెలపడం జరిగింది.

# నాయిని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలి

**- ఆదివాసీ గిరిజన పేదల భూములకు రక్షణ కల్పించాలి**

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21 దండేపల్లి దండేపల్లి మండలంలోని మాకులపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాముని గూడెంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున నాయిని కన్నయ్య మృతికి కారణమైనా వారిని ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ ద్వారా శిక్షించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించి, రోడ్డు పై కూర్చొని నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్కె అబ్దుల్లా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ వేమనపల్లి మండలంలోని మంగేనపల్లి గ్రామంలో నాయిని కన్నయ్య తన కుటుంబం అదే గ్రామానికి చెందిన ఒక అగ్రవర్ణ కులానికి చెందిన వారి ఇంట్లో పాలేరుగా పని చేసేవాడు.వారి ఇంట్లో పొలానికి మందు కొట్టడానికి ఉపయోగించే స్ప్రె పనిచేయకుండా చేసావని, నువ్వే మంచిగా చేయాలని కన్నయ్యపై ఒత్తిడి చేసి, చెడుగా దుర్భషాలాడుతూ, కులం పేరుతో ఇష్టం వచ్చినట్లు తిట్టినారు, బెదిరించిన అగ్రవర్ణ కుటుంబ సభ్యులు.వారి బెదిరింపులకు వేధింపులకు తట్టుకోలేక నాయిని కన్నయ్య అదే అగ్రవర్ణ కుటుంబం వాళ్ళ ఇంట్లోనే మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..నాయిని కన్నయ్య కుటుంబంకు ఉన్న ఒక్క ఎకరం భూమిని కూడా ఇదే అగ్రవర్ణ కుటుంబం వాళ్ళు



అక్రమంగా పట్టా చేసుకున్నారు.కాబట్టి ఆదివాసీ గిరిజన పేద రైతు నాయిని కన్నయ్య మృతికి కారణమైనా వారిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ ద్వారా శిక్షించాలని, తన భూమిని అక్రమ పట్టా చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి , కన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. వెంటనే ఐటీడీఏ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదివాసీ కన్నయ్య కుటుంబాన్ని సందర్శించాలి. లేకుంటే ఛలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పరమేష్, హరి,ఆత్రం రఘు ఆత్రం లచ్చు,కొట్నాక చిన్న జలపతి, కుడిమేత రాజు, కొట్నాక పెద్ద జలపతి,కోవ కృష్ణ, సిడం రవి శంకర్ కూరం గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మందమర్రి టౌన్ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణంలో మార్కెట్ ఏరియాలోని సింగరేణి గ్రౌండ్ మైదానంలో ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికులు రోడ్డు పక్కన కార్మికులు మరియు సామాన్య ప్రజలకు దాహాన్ని తీర్చుకోవాలనేది మా సంస్థ లక్ష్యం ఇదే మా సామాజిక బాధ్యత అని ఆయన తెలిపారు. ఒక లక్ష్యం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండడమే మా ఆదరించు సేవా సమితి యొక్క ప్రథమ లక్ష్యం.ప్రతి ఒక్కరు కూడా సామాజిక బాధ్యత గా గుర్తించి ఇలాంటి సేవ కార్యక్రమాలకు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి,



వరదరాబర్ట్, సీపతిరమేష్, తోగారి జూస్ప, వి. రమేష్, జీ. జాన్, గోమాషా వెంకటేష్, మాధను చిన్నప్ప, గొర్లపల్లి దుర్గయ్య తదితరులు పాల్గున్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయం సంచలనం

**- జేఈఈ మెయిన్స్‌లో పాలమూరు జోన్ నుంచి ఘన ఫలితాలు %-**

**- విజయాన్ని కోలాహలంగా జరుపుకున్న జడ్చర్ల శాఖ**

జడ్చర్ల, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు సంచలన విజయం సాధించారు. ముఖ్యంగా పాలమూరు జోన్‌కు చెందిన జడ్చర్ల శాఖ విద్యార్థులు మెరిశారు. ఈ ఘన విజయం సందర్భంగా జడ్చర్ల బ్రాంచ్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి విజయోత్సవం జరిపారు.ఈ సందర్భంగా పాలమూరు జోన్ ఏజీఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "పరీక్ష ఏదైనా గెలుపు శ్రీ చైతన్యదే. ఇది తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల కృషికి ఫలితం. మేధావుల కరికులం కు ఇది నిదర్శనం," అని తెలిపారు.విజయోత్సవ కార్యక్రమంలో శాఖ ప్రిన్సిపల్ డాక్టర్ సజీలా పర్వీన్ మాట్లాడుతూ విజయం సాధించిన



విద్యార్థులను అభినందించారు. ఐపీఎల్ కేటగిరీ నుండి అభినవ్ యాదవ్, సుశాంత్ రెడ్డి, సాయి ప్రణయ్ రెడ్డి, లలిత్ తులసీరామ్, హర్షవర్ధన్ రాథోడ్‌లు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కోఆర్డినేటర్ రఘుబాబు తెలిపారు.కార్యక్రమంలో డీన్ విజయవర్ధన్ రెడ్డి, సీ బ్యాచ్ ఇంచార్జ్ స్రవంతి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రగతి భవన్‌లో జిల్లెల్ల చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అమడపురం రాజు గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డా. జిల్లెల్ల చిన్నారెడ్డిను ఈరోజు ప్రగతి భవన్‌లో అమడపురం రాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాల అమలు పై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగినట్టు సమాచారం. ముఖ్యంగా పల్లె ప్రగతి, పట్న ప్రగతి, పథకాలకు సంబంధించిన ప్రజల వినతులు, వాటి పరిష్కారాలు వంటి అంశాలపై రాజు గౌడ్ చర్చించినట్టు తెలిపారు.డా. చిన్నారెడ్డి నుంచి లభించిన సూచనలు, మార్గదర్శకాలు తనకు మిశ్రమమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేయడానికి బలంగా నిలుస్తాయని అమడపురం రాజు గౌడ్ వెల్లడించారు.

# రైతు మహోత్సవం...

**- గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ నందు రైతు మహామేళ.**


**- సోన్ అగ్రికల్చర్ ఆఫీసర్ వినోద్ కుమార్:**

సోన్ మండలం ఏప్రిల్ 21తెలంగాణ పత్రిక. సోన్ మండల రైతన్నలకు శుభవార్త 23వ తారీకు బుధవారం రోజున నిజామాబాదులోని గిరిరాజ్ కాలేజ్ గ్రౌండ్స్ నందు మహా రైతు మేళ నిర్వహిస్తున్నట్లు సోన్ మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్ తెలియజేశారు. ఇది కేవలం సోన్ మండల రైతులకు మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతన్నలందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతు మహోత్సవం కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, పాశుసంవర్ధక, మత్స్యశాఖ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు,అవార్డు గ్రహీతలు పాల్గొంటారని అనంతరం అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమం కూడా ఉంటుందని ఆయన తెలియజేశారు. వ్యవసాయ అనుబంధ శాఖల మరియు ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన 150 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి అవకాశాన్ని సోన్ మండల రైతన్నలు



సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ మరియు ఫోన్ నెంబర్ ఇచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. 23 వ తారీఖున ఉదయం 9 గంటలకు సోన్ మండల కేంద్రం నుండి బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొని అక్కడ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలను, సూచనలను పాటించి నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని అధిక దిగుబడులను పొందాలని ఆయన కోరారు.

# అక్రమ వెంచర్ (జెఎస్‌డి టౌన్ షిప్ ) పై చర్యలు తీసుకోవాలి


"R.D.O" Hujurnagar

**- ఆర్డీవో కు పిర్యాదు**

హుజూర్ నగర్ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక):హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గట్టుకు వెళ్ళే దారిలో జె ఎస్ డి టౌన్ షిప్ పేరుతో సీలింగ్ భూమిలో అక్రమంగా వెంచర్ వేసి అమ్మకాలకు సిద్ధమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం




హుజూర్ నగర్ రెవిన్యూ డివిజన్ అధికారులకు పిర్యాదు చేసినట్లు ముండ్ల నగేష్ పిర్యాదు చేశారు. వెంచర్ ఏర్పాటు చేసిన భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం సీలింగ్ కింద ఉందని ఇదే విషయంపై గతంలో కలెక్టర్, తహసీల్దార్ కు పిర్యాదు తో పాటు లోకాయుక్త లో కేస్ వేశామని విచారణ జరుగుతుందని, 38-ఈ రక్షిత కౌలుదారు ఆర్డీవో దగ్గర పెండింగ్ ఉన్నదన్నారు. ఐన కూడా సీలింగ్ భూమిని నాలా గా మార్చి , ప్రభుత్వానికి చెందాల్సిన కోట్లాది రూపాయలు రాకుండా జె. ఎస్.డి టౌన్ షిప్ పేరుతో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల అమ్మకాలకు సిద్ధమవుతున్నారని ఈ విషయంలో సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరామని తెలిపారు.

# ప్రేమ్ సాగర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి

సోన్ మండలం ఏప్రిల్ 21 తెలంగాణ పత్రికసోన్ మండలంలో అష్టపు పకీర్ గరి కూమరుడు అష్టపు ప్రెమ్ సాగర్ ఇటీవల దుబాయ్ లో పాకిస్తాన్ దేశస్తుడి దాడిలో ప్రాణాలు కొలిపోయిన నిర్మల్ జిల్లా, సోన్ గ్రామం అష్టపు ప్రేమ సాగర్ కుటుంబాన్ని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో వినోద్ కుమార్ మాజీ సర్పంచ్, దాసరి రాజేశ్వర్ మాజీ ఉప సర్పంచ్, బండి లింగన్న మాజీ సర్పంచ్, మురళీధర్ రెడ్డి, జగన్, మూతన్న, ప్రదీప్, శ్రీనివాస్, రాజేశ్వర్, రాము, శ్రీకాంత్ యాదవ్, అనుముల భాస్కర్, రవికిరణ్, తదితరులు ఉన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుంది...

**- మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్**

**- పటేల్ ను కలిసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు**

నిర్మల్ జిల్లా భైంసా ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక): ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ ను మండలంలోని వానల్పాడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో పటేల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు అసలైన అర్హులకే కేటాయించాలని వారికి సూచించారు. గతంలో పాలించిన బారాసా ప్రభుత్వం పదేళ్లలో పేద కుటుంబాలకు ఉండడానికి ఇళ్లను నిర్మించడంలో విఫలమైందని కావున కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కల ఆదేశానుసారంగా ప్రతి పేదవాడికి వారు కలలు కన్నటువంటి సొంత ఇంటి కలను నెరవేర్చే



విధంగా ప్రతి ఒక్కరు అర్హులకే కేటాయించాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా అర్హులకు మాత్రమే ఏందిరమ్మాయిలు అందేలా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాంకుమార్ , విద్యాసాగర్, నాగరాజు, సాయన్న, రాజు, పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-21రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేతఆర్మూర్ డివిజన్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్మూర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శర్మ ఏడు వేల లంచం



తీసుకుంటుండగా సోమవారం సాయంత్రం పట్టుకుని అరెస్టు చేశారు. ఈఈ సంతకం చేయించేందుకు గాను రూ.7500 లంచం డిమాండ్ చేయగా చివరకు బాధితుడితో బేరం కుదుర్చుకుని రూ.7000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతన్ని అరెస్టు చేసి హైదరాబాద్ లోని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చి విచారణ చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## భూభారతి చట్టంతో- భూముల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం

# ఆధార్ కార్డు లాగే రైతులకు భూదార్ కార్డు



### - జూన్ 2 నుండి గ్రామాల్లో భూ సమస్యల పై అధికారులు దరఖాస్తులు స్వీకరణ
### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి - రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### - కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎంఎల్ఏ బాలు నాయక్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 21: భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతిపేద వాడికన్నీళు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టంఅని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి-లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని




పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గం లోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ,దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని ,వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధరణిలో అనేక సమస్యలు ఉండేవని సాగు కాలాన్ని తీసివేశారని, అలాగే కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని, వీటన్నిటిని పరిష్కరించేందుకు భూ భారతి తీసుకు వచ్చిందని, డీ ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని, నల్గొండ జిల్లాలో సర్వేయర్లు తక్కువగా ఉన్నందున మండలానికి ఒక సర్వేయర్ ను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారిభూమి రికార్డులను అప్డేట్ చేసె అవకాశం భూభారతి లోఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు.చందం పేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## తెలంగాణలో రోహిత్ వేముల

# చట్టం అమలు చేయాలి

### రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ లేక...!



RAHUL GANDHI
LEADER OF OPPOSITION
LOK SABHA

17th Apr, 2025

Shri A. Revanth Reddy
Chief Minister of Telangana

Dear Shri A. Revanth Reddy,

I hope this letter finds you well. These are the words of Dr. B. R. Ambedkar.

Here he describes an incident during a long bullock cart journey:

"There was plenty of food with us. There was hunger burning within us; with all this we were to sleep without food; that was because we could get no water, and we could get no water because we were untouchables."

He tells us about his experience in school:

"I knew I was an untouchable, and that untouchables were subjected to certain indignities and discriminations. For instance, I knew that in the school I could not sit in the midst of my classmates according to my rank, but that I was to sit in a corner by myself."

I know you would agree that what Dr. B.R.Ambedkar faced was shameful and should not be endured by any child in India. It is a shame that even today, millions of students from Dalit, Adivasi and OBC communities have to face such brutal discrimination in our educational system.

10 JANPATH, NEW DELHI – 110011

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 21: తెలంగాణ రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం అమలు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.ఈ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.దీనిపై ఎంపీ చామల కిరణ్ స్పందించారు,రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారని అన్నారు.రోహిత్ చట్టంపై త్వరలో సీఎం రేవంత్ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మరోవైపు రోహిత్ చట్టం తీసుకురావాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితం లేఖ రాశారు.దీనిపై స్పందించిన సీఎం సిద్ధరామయ్య,తమ రాష్ట్రంలో రోహిత్ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు.కులం, మతం ఆధారంగా ఏ విద్యార్థి కుడా వివక్షకు గురికాకుండా చూసేందుకు ఈ చట్టాన్ని తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఇదిలాఉండగా 2016 జనవరి 17న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్ సి యు) లో రోహిత్ వేముల కుల వివక్ష వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే.తాను ఎదురుకున్న వివక్ష గురించి ఆయన ఓ లేఖలో కూడా రాశారు.దీంతో యూనివర్సిటీలో విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు.దేశవ్యాప్తంగా ఈ అంశం చర్చనీయాంశమైంది. రాహుల్ గాంధీ కూడా హెచ్ సి యు కి వచ్చి విద్యార్థులకు మద్దతుగా నిలిచారు.అయితే విద్యార్థులు వివక్షకు గురికాకుండా వాళ్లని కాపాడేందుకు రోహిత్ వేముల చట్టాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టాలని రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ కు లేఖ రాయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## సైబర్ దొంగను పట్టుకుని రూమ్‌లో పెట్టుకున్న పోలీసులు..

### కట్ చేస్తే రాత్రికి రాత్రే జంప్..




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 21(ఢిల్లీ): అమాయక ప్రజలను మోసం చేస్తూ ఆన్ లైన్‌లో డబ్బులు దోచేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి ఉత్తరాది రాష్ట్రాలు డిల్లీ, యూపీ,హర్యానా కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఉన్నాయి.ఆన్ లైన్ మోసాల కేసు దర్యాప్తులో భాగంగా ఢిల్లీ వచ్చిన ఏడుగురు తెలంగాణ సైబర్ వింగ్ పోలీసులు ఒక సైబర్ నేరగాడు దినేష్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. అతనిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్ తీసుకెళ్లాల్సి ఉన్న నేపథ్యంలో రాత్రి బస కోసం తెలంగాణ భవన్‌కు తీసుకువచ్చారు.మాములు ప్రొటోకాల్ ప్రకారం,స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి,కోర్టు ద్వారా ట్రాన్సిట్ రిమాండ్ తీసుకుని నిందితులను తరలించాలి. కానీ అరెస్ట్ చేసిన సైబర్ నేరస్తుడిని తెలంగాణ భవన్ లోని రూం నెంబర్ 403 లోనే ఉంచుకొని నిద్రపోయారు తెలంగాణ పోలీసులు. తెల్లవారు జామున 1:45కి పోలీసుల కళ్లుగప్పి నిందితుడు దినేష్ కుమార్ తప్పించుకున్నాడు.దీంతో తప్పించుకున్న సైబర్ నేరస్తుడిని పట్టుకునేందుకు ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు తెలంగాణ పోలీసులు.సైబర్ నేరస్తుడిని రాత్రి సమయంలో తమతో ఎందుకు ఉంచుకోవాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని కోరారు అక్కడి పోలీసులు. సీసీ ఫుటేజీ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.గతంలో కూడా ఢిల్లీ,యూపీ,హర్యానాల్లో అరెస్ట్ చేసిన సైబర్ నేరస్తులను,ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తమకు కేటాయించిన రూముల్లో పెట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.గతంలోనూ తెలంగాణ భవన్ 4 వ ఫ్లోర్ నుంచి దూకి పరారయ్యేందుకు ప్రయత్నించి సైబర్ నేరస్తుడు గాయపడ్డాడు.వీవీఐపీలు, ప్రజా ప్రతినిధులు,తెలుగు ప్రజలు ఉండే భవన్‌కి పోలీసులు నేరస్తులను తీసుకురావడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ భవన్ అధికారులు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులకు సత్వర పరిష్కారం నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి


### ఫిర్యాదులను పరిశీలన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 21:** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## వాట్సాప్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం వార్నింగ్..!




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 21: వాట్సాప్ డెస్క్‌టాప్ వెర్షన్‌ను ఉపయోగిస్తున్న యూజర్లు సైతం డేంజర్‌లో ఉన్నారంటూ హెచ్చరికలు చేసింది. డెస్క్‌టాప్ కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లో వాట్సాప్‌ను నడుపుతున్న యూజర్లు, డెస్క్‌టాప్ వెర్షన్ 2.2450.6 కంటే పాత వెర్షన్ వాడుతున్నట్లయితే ఆయా యూజర్ల సిస్టమ్స్ హ్యాకర్ల దాడికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది.బగ్ కారణంగా,హ్యాకర్లు మీ డివైజ్‌ను వాట్సాప్ యాప్ సహాయంతో యాక్సెస్ చేసే ఛాన్స్ ఉందని సెర్ట్ తెలిపింది. వాట్సాప్ డెస్క్‌టాప్ అప్లికేషన్ సెక్యూరిటీ పరంగా బలహీనంగా ఉందని పేర్కొంది.ఇది ఫైల్ ఓపెనింగ్ ప్రాసెస్‌కు సంబంధించిందని.. ఎంఐఎంఈ రకం,ఫైల్ ఎక్స్‌టెన్షన్ మధ్య సరిపోలకపోవడం కారణంగా, వాట్సాప్ కొన్ని అటాచ్‌మెంట్స్‌ని సరిగ్గా గుర్తించలేకపోతుందని,ఈ టెక్నికల్ వీక్‌నెస్‌ని సద్వినియోగం చేసుకొని హ్యాకర్స్ మీ కంప్యూటర్లలోకి వైరస్‌ను చొప్పించే ప్రమాదం ఉందని ప్రకటించింది.

## లగచర్ల ఘటనపై సంచలన విషయాలు బయట పెట్టిన ఎన్ హెచ్ ఆర్ సి రిపోర్ట్




**తెలంగాణ పత్రికా బ్యూరో, హైదరాబాద్, ఏప్రిల్ 21:** లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని నిర్ధారించిన జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్ హెచ్ఆర్‌సి) దర్యాప్తు బృందం 2024 నవంబర్‌లో ఫార్మాసిటీకోసం భూసేకరణపై ప్రజా విచారణ కోసంవికారాబాద్ జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు వచ్చినప్పుడు నిరసనతెలిపినందుకు, అధికారులపై దాడి చేశారని కేసు నమోదు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌లో లగచర్ల నివాసితులలో కొంతమంది రైతులను పోలీసులు అరెస్టు చేసి,శారీరకంగా హింసించారని వెల్లడించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) దర్యాప్తు బృందం నిరసన జరిగినప్పుడు సంఘటన స్థలంలో లేని అనేక మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు,ఇంట్లో ఉన్న మహిళలను పోలీసులు వేధింపులకు గురిచేసినట్టు దర్యాప్తులో వెల్లడి రాత్రిపూట అరెస్టు చేయబడిన గ్రామస్థులను పరిగి పోలీస్ స్టేషన్లో కొట్టి, హింసించి,మేజిస్ట్రేట్ ముందు హింస గురించి చెప్పొద్దని బెదిరించారని రిపోర్ట్..రాజకీయ కక్షతో ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీ కార్యకర్తలను కూడా లక్ష్యంగా చేసుకుని ఘటనతో సంబంధం లేకపోయినా పోలీసులు వారిని అరెస్ట్ చేసి హింసించారని కూడా పేర్కొన్న కమిషన్.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం

### - ముఖ్య అతిథిగా ఆర్.జే.డీ హాజరు- సందడిగా గ్రాడ్యుయేషన్ డే వేడుక





నర్సంపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణంలోని బస్టాండ్ సమీపాన గల రైతు వేదికలో ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహార లేమి తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా పోషణ పక్షం కార్యక్రమం రూపొందించబడింది. ఈ నెల 8 నుండి 22 వరకు కార్యక్రమాలను నిర్వహించేలా ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల ఆరోగ్య సంరక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ ఆరోగ్యానికి సంబంధించి నిపుణులతో సలహాలు అందించేలా కార్యక్రమాన్ని చేపట్టారు. సీడీపీఓ మధురిమ మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీల మొదలు బాలింతల ఆరోగ్యాల కోసం అదనంగా అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను వివరించారు. మహిళలు, పిల్లలు, కౌమార బాలికలు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో సూచన ప్రాయంగా వివరించారు. అనంతరం రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు మొదటి నుండీ పౌష్టికాహారం తీసుకోవాలని గుర్తు చేశారు. జననం తర్వాత మొదటి వెయ్యి రోజులకు బలమైన ఆహారం అందించాలన్నారు. ఇది తల్లీ బిడ్డలకు మంచిదన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే ముందు నుండే బలవర్ధక ఆహారం తీసుకోవాలన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులని గుర్తు చేశారు. చిరు ధాన్యాలు రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్ భావన మాట్లాడుతూ... గర్భిణీలు మెంటల్ స్ట్రెస్ అసలే పెట్టుకోవద్దన్నారు. రోజూ వాకింగ్ చేయాలన్నారు. ప్రతీ దానికి మెడిసిన్ ఉ ండదని గుర్తు చేశారు. ఆకుకూరలు, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఫుడ్ తీసుకోవాలన్నారు. చిన్న పిల్లల్లో దృష్టి సమస్య ఎక్కువగా వస్తుందని, క్యారెట్ ఎక్కువగా తీసుకోవాలన్నారు. పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, టీవీలు , మొబైల్స్ ని సాధ్యమైనంత వారికి దూరం చేయాలన్నారు. బయట తినే ఫుడ్ తో ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. రక్త హీనతకు సరిగ్గా తినకపోవడం కారణం అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు. సరైన ప్రోటీన్ ఫుడ్ తీసుకోవాలని, మిల్లెట్స్ ని ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రీ స్కూల్ కార్యక్రమాలు నేర్చుకుని ప్రాథమిక పాఠశాలకు సిద్ధమైన పిల్లలకు, గ్రాడ్యుయేషన్ డే, పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం లు కవిత, సునీత, సూపర్వైజర్స్ రమ, రాధ, జయరాణి,మాధవి, నజ్మా, భాగ్యమ్మ,అరుణ,హేమలత, పారిజాతం, వాసంతి,అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాధ,శిరీష, సూపర్వైజర్స్, బీసీ శ్రీలత,టీ.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు నీరజ, టీ.ఏ.ఎఫ్ ఆఫీస్ బేరర్స్, ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, తల్లులు , ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ మండల సెక్టార్ లీడర్స్, అంగన్వాడి టీచర్స్, పెద్ద సంఖ్యలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# భూ భారతితో అన్ని సమస్యలు తీరుతాయి

### -ధరణితో రైతులు మోసపోయారు. -రైతుల భూ కష్టాలు తీర్చడం కోసమే ఈ భూ భారతి -భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి,ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన ధరణి చట్టంతో రైతులు మోసపోయారని దుయ్యబట్టారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారు. ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై, వారి సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామస్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు. ఈ అవగాహన సదస్సులో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు స్వాధీనపరచు కోవాలి

### టి బి ఏ ఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు డిమాండ్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21 తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కార్యాలయం లో కోరం ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీబీఏఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం వెంకటాపురం మండలంలో వీరభద్రవరం అంకన్న గూడెం రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వ భూములను కొందరు గిరిజనేతరులు కబ్జా చేసి బినామీ పేర్లతోటి అక్రమ పట్టాలను పొందినారు వాటిపై విచారించి అక్రమ పట్టాలను రద్దు చేయాలని ఆయన రెవిన్యూ అధికారులను డిమాండ్ చేశారు అలాగే వెంకటాపురం జెడ్ సర్వేనెంబర్ 69 మరియు వాడగూడెం సర్వే నెంబర్ 44 లో 1/70 చట్టాన్ని కి తూట్లు పొడిచి గిరిజనేతరులు గుడిసెలేస్తుంటే రెవిన్యూ అధికారులు కు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ద్వంద వైఖరి వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు ఆదివాసి చట్టాలను ఏజెన్సీ ప్రాంత భూ హక్కులను పరిరక్షించాల్సిన రెవిన్యూ యంత్రాంగం పరోక్షంగా నీరు కారుస్తుందని ఆయన విమర్శించారు ఇప్పటికైనా అధికారులకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే గిరిజనేతరుల ప్రభుత్వ భూముల కబ్జాలను అడ్డుకొని గుడిసెలను తొలగించి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి పూనెం నాగరాజ్ తాటి శ్రీనాథ్ కోరం ప్రసాద్ పూనెం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నవ లిమిటెడ్ సహకారంతో కేశవాపురం లో, మరుగుదొడ్ల సముదాయాలను ప్రారంభించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. కేశవాపురం గ్రామంలో నిర్మించిన. అదనపు తరగతి గది మరియు మరుగుదొడ్ల సమిదాయాన్ని ప్రారంభించిన. కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు. ప్రజా ప్రభుత్వం సహకారంతో. నియోజవర్గంలో అభివృద్ధి పదంలో ముందుకు నడిపించడం ముందున్న వ్యక్తి మన సాంబశివరావు. అలాంటి మనసున్న మహారాజుని. ఈ నియోజకవర్గంలో. గత ఎన్నో ప్రభుత్వాలు పనిచేసిన గాని. ఆ అభివృద్ధికి నోచుకోని. ఈ నియోజకవర్గాన్ని ముందుండి నడిపించడంలో. ఆయన శాయశక్తుల. పనిచేసుకుంటూ ముందుకు పోతున్న వ్యక్తి మన ఎమ్మెల్యే,ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా , సి ఎస్ ఆర్. హెడ్ ఎంజీఎం. ప్రసాద్ , లైసనింగ్ ఆఫీసర్ కదారేంద్ర బాబు, ఏపీపీ. రమేష్, తహసిల్దార్ వివేక్, ఆర్ అండ్ బి,డి.ఈ రామకృష్ణ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,మార్కెట్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు,స్కూల్ హెచ్ఎం హథీరాం,ఎస్.యం.సి చైర్మెన్ శైలజ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ వేణి, సిపిఐ పట్టణ సహకార కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, సిపిఐ నాయకులు గంధం నరసింహారావు, భూక్యా శ్రీనివాస్,బండి నాగేశ్వరరావు,రహ్మాన్, పాఠశాల విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లిక్కర్ మాటలు మా ప్రాంతానికి అక్కరకు రావు కవితక్క

### ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి




కల్లూరు, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)లిక్కర్ మాటలు మా ప్రాంతానికి అక్కరకు రావు కవితక్క అని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమయంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి మాట్లాడుతూ అసలే మీరు మంచిదాన్ని కాను అన్న సంగతి మా ప్రాంత ప్రజలకు ఆదివారం రాత్రి మా మండలానికి వచ్చిన తరువాతే తెలిసింది అన్నారు. కెసిఆర్ బిడ్డగా మా ప్రాంతానికి వచ్చారు.. కవితక్కలాగా వస్తారు అనుకున్నాం కానీ తైతక్క అయ్యారన్నారు. శు భకార్యానికి వచ్చారు వారు కష్టపడిన సొమ్ముతో మీకు స్వాగతం పలికారు. తిన్నామా..90 ఎమ్.ఎల్. నీళ్లు తాగమా అనేదే మీ పరిధి అంతే గాని ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డలు పొంగులేటి, భట్టి, తుమ్మల, మట్టా ల గురించి లేనిపోని వ్యాఖ్యలు చేసి రాత్రే వెళ్లారు అనుకున్నాం లేకపోతే మా ఎమ్మెల్యే మేడం తో వైద్యం చేయించి..మీకు సెట్టు అయ్యే మందులు రాసి మర్యాదగా పంపించేవాళ్లు మా ప్రజాప్రతినిధులు అన్నారు. అయిన మీ ప్రక్కన ఉ న్నవారే మీరు రావొద్దు అన్నా గాని మీరు ఎందుకు వచ్చినట్టు మా ప్రాంత ప్రజలకు తెలియాలి ఈ విషయాన్ని ఎల్కతుర్తి పార్టీ సమావేశంలో ఆయన తెలియజేయాలని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజచౌదరి అన్నారు.

# హమాలి కార్మికుల సంక్షేమంకై సామాజిక బాధ్యత వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

### -మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం జయప్రదం చేయాలి-పాలకుర్తి మండల కేంద్రంలో హమాలీలకు స్థలం కేటాయించి అడ్డ ఏర్పాటు చేయాలి



పాలకుర్తి ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక):హమాలి కార్మికుల సంక్షేమంకై సామాజిక భద్రత ఏర్పాటు చేయాలని, పాలకుర్తి మండల కేంద్రంలో హమాలీలకు స్థలం కేటాయించి అడ్డా ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో హమాలీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగన్న అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ హమాలీ20 కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి సామాజిక భద్రత. సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హమాలీల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దీనికోసం హమాలి కార్మికులందరూ ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారులి. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు యాజమాన్యాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్లు కార్మికులకు తీవ్ర నష్టం చేస్తాయని అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం మే 20 తేదీన దేశంలో కేంద్ర కార్మిక సంఘాలు జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాలలో సిఐటియు జెండాలను ఆవిష్కరించాలని వారు పిలుపునిచ్చారులి. ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఏనుగ తల వెంకన్న, ఎడవెల్లి కుమార్, ఎండి మైబు, గాదపాక ఎల్లయ్య, పర్నా రాములు, పెద్దపురం, కరీం, శ్రీను, భాస్కర్, టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

### - చేతి వ్రాత నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం



పినపాక,ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక)పినపాక మండలంలోని మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం నాడు మండల విద్యాధికారి కొమరం నాగయ్య నోట్ బుక్స్ ను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె .నాగయ్య మాట్లాడుతూ... ఈ నోట్ బుక్స్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఐటీసీ భద్రాచలం వారు 3 ,4 మరియు 5 వ తరగతులు చదివే విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. వేసవి సెలవులలో ఇంటి వద్ద రోజుకు ఒక పేజీ చొప్పున నేర్చుకున్న అంశాలను రాసుకొని పూర్తి చేసి సెలవుల అనంతరం పాఠశాలలో ఉ పాధ్యాయులకు తిరిగి అప్పజెప్పాల్సి ఉంటుందన్నారు. దీని వలన విద్యార్థుల రాత నైపుణ్యాలు మెరుగుపడడమే కాకుండా పాఠశాల లో నేర్చుకున్న అంశాలను మరచి పోకుండా పున:చరణ చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిలు, ఎంఆర్ సి స్టాఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టా ఉన్న పోడుభూముల్లో బోర్లు వేసిన గిరిజన రైతులు కక్షపూరితంగా బోర్లులలో రాళ్లు వేసిన ఫారెస్ట్ అధికారులు

### గిరిజన ఆదివాసి రైతులు ధర్నా-మద్దతు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య



చర్ల ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో ఉన్న రాళ్ల గూడెం గ్రామంలో రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఆదివాసీ రైతులు పట్టా ఉన్న పోడుభూముల్లో గిరిజన రైతులు బోర్లు వేసినందుకు ఫారెస్ట్ అధికారులు బోర్లులలో రాళ్లు వేసారని ధర్నా నిర్వహించారు. గిరిజన ఆదివాసీలకు డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ గిరిజన ఆదివాసీల రైతులపై ఫారెస్ట్ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చర్ల మండలం పులి గుండాల గ్రామంలో మీడియం లక్ష్మీ తండ్రి ముత్తయ్య, ఒక సంవత్సరం క్రితం పొలంలో బోరు వేసుకున్నారని. ఐటీడీఏ, కలెక్టర్ఆఫీస్ నుంచి వాటికి పర్మిషన్ తో ఆదివాసి గిరిజన రైతులు పోడు భూముల్లో బోర్లు వేయడం జరిగిందన్నారు. అయితే 19 ఏప్రిల్ 2025న పారెస్ట్ బీట్ ఆఫీసర్ మధ్యాహ్నం దౌర్జన్యంగా బోర్లు పగులగొట్టి రాళ్లు వేశారని అని అన్నారు. ఫారెస్ట్ అధికారులు ఆదివాసి గిరిజన రైతులపై ఈ విధంగా కక్షపూరితంగా ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు. పరిమిషన్ ఇచ్చినా కూడా వాటిని పూడ్చిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసీ గిరిజన నాయకుడు పులి గుండాల మాజీ సర్పంచ్ సోడి చలపతి మాట్లాడుతూ అర్ వో ఆర్ లో వేసిన బోర్ ని పూడ్చిన అధికారులు, అదే ఆర్ వో ఆర్ లో పట్టా భూమిలోంచి అనేక ఇసుక రాంపుల కొరకు మట్టిని గ్రావెల్ తోలుతుంటే నిమ్మకు నీరెత్తనట్టు ఉంటున్నారని అన్నారు. అదే ఒక ఆదివాసి రైతు చేసుకున్న బోర్లు మటుకు పూడ్చి వేశారని, పూచిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇకపై ఎటువంటి సంఘటన జరగకుండా చూడాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆదివాసి గిరిజన రైతులు, వివిధ గిరిజన అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు లో ఘనంగా ఈస్టర్ వేడుకలు



( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 21): క్రైస్తవులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈస్టర్ డే పండుగను తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు 41 రోజు దీక్షపరులుగా ఉంటూ పవిత్ర ఈస్టర్ డే మాసాన్ని మండల కాలంగా నిర్వహించి 41 రోజుల తర్వాత పండగ పర్వదినంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు పరలోకంలో ఉన్న నా తండ్రి సకల జనులలో నడయాడుచున్న నా తండ్రి నీవు మా బిడ్డలను నీ కనుసనులలో పెరిగే విధంగా వారి పవిత్ర ఆత్మలను పరిరక్షించవలసిందిగా వారు చేసే ప్రతి పనిలోనూ దైవ అనుజ్ఞులుగా ముందుంటూ సకల కార్యములు విజయం పొందే లాగా చూడమని దేవుడిని వేడుకుంటారు ఈ లోకంలో పాపులను పునితులను చేయడానికి ఏసుప్రభు పరలోకము నుండి భూలోకానికి మానవ రూప ప్రయాణం చేస్తున్నాడని తాను నమ్మిన భక్తులకు తన వెంట నడిపించుకుంటాడని క్రైస్తవ భక్తులు దుక్కిలి నమ్మకంతో ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు ఈస్టర్ డే పండుగను క్రైస్తవ మత పెద్దలు తమ యొక్క భక్తుల సౌకర్యార్థమై చర్చిలలో ఒకరోజు ముందుగానే పండగ సందడి వాతావరణాన్ని నెలకొల్పుతారు ప్రతి ఒక్కరూ ఈ పండుగను పురస్కరించుకొని తమ కుటుంబంతో చిన్న పెద్ద అనే తేడా ఏమీ లేకుండా చర్చిలలో మత పెద్దలు బోధించే సూత్రాలను పాటిస్తూ వారి జీవితాలను ఏ విధంగా మలుచుకోవాలో దైవ నిజ్ఞులైన యేసు ప్రభువు ఏ విధంగా వారికి దైవ మార్గం నిర్దేశికం చేస్తాడో ఆ విధానాన్ని బోధిస్తారు సమ సమాజం లో జరుగుతున్న అరాచకాలకు క్రైస్తవ మత బోధన ఎంతో దోహదపడుతుంది దీనిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని దేవుని బిడ్డలమని ఘనంగా గొప్పగా చెప్పుకోవాలని వారు తెలియపరుస్తారు భవిష్యత్తులో మన జీవన విధానం ఏ విధంగా ఉండాలి ఉద్యోగం పోయిన జబ్బునపడిన సమాజంలో మనకున్న గౌరవాన్ని కోల్పోతాం ఆ క్రమంలో ప్రతి ఒక్కరూ దేవుడా నాకేమిటి ఈ పరిస్థితి అని వేడుకొంటారు ఆ పరిస్థితిని ఏసుప్రభువుని నమ్ముకున్న వారికి ఆ జీసస్ దరిచేరనివ్వడు అనేది నగ్న సత్యం అని మత పెద్దలు బోధిస్తారు వాటిని గతంలో కొంతమంది జీవితాలను ఆదర్శంగా తీసుకొని తమ తమ భక్తి అనుసారం మీరు జీవితంలో ఏ విధంగా బతకాలనుకుంటారో ఏసుప్రభు మిమ్ముల ఆ విధంగా దీవిస్తాడని ఆ విధానానికి మిమ్ముల మారుస్తాడని వారు అదేవిధంగా వారు నమ్ముతారు ఈస్టర్ డే పండగ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తారు ఒకప్పుడు ఎస్టర్డే అంటే ఎవరికి తెలియకపోయదని ఇప్పుడు అది ప్రతి మారుమూల గ్రామానికి కూడా వ్యాపించిందని క్రిస్టియన్స్ అనేది ఒక మతం కాదని క్రిస్టియన్ మతం అనేది ఒక శక్తి అని ఆ శక్తిని మానవాళిలో పెంపొందించడానికి ఏసుప్రభువు లోకానికి మేలు చేస్తాడని వారు ఎంతో ఘనంగా నమ్ముతారు చిన్న పెద్ద పిల్ల పాప అందరు కలిసి కోలాటాలతో నృత్య ప్రదర్శనలతో బహు రూప నాటకాలతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చి పాస్టర్ వేముల ప్రకాష్ రావు సిస్టర్ లతా సంఘ పెద్దలు పప్పుల దానియేలు గోపోజి చిరంజీవి పప్పుల మాణిక్యరావు పాల్గొన్నారు

# ఏజెన్సీలో అక్రమ వ్యాపారాలు దందాల జోరు!

**- అమాయక గిరిజనులకు సొమ్ము తరుగు పేరుతో దగా ? పెట్టుబడి ఆశ చూపి ధరలు నియంత్రణ చేస్తున్న వైనం!- జీడి మామిడి గింజలలో దగా పడుతున్న ఆదివాసులు!- చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం- కథనాలు రాసిన స్పందించని ప్రభుత్వ అధికారులు- యాట కోట్ల రూపాయల అక్రమ వ్యాపారాలు !- ప్రభుత్వ అధికారులు స్పందన కరువైందంటూ విమర్శలు !**








అశ్వారావుపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) విడవమంటే పాముకు కోపం కరవమంటే కప్పకు కోపం అన్న సామెత వల్లే ఉంది దమ్మపేట జీడి మామిడి వ్యాపారస్తుల సిండికేట్ వ్యవస్థ ! అమాయక గిరిజనులను ఆసరాగా చేసుకొని సొమ్ము తరుగు పేరుతో భారీ స్థాయిలో దగా చేస్తూ వారికి ముందుగా పెట్టుబడి ఆశ కల్పించి ధరలను నియంత్రణ చేస్తున్న తీరు ఇంత అంతా కాదని తెలుస్తుంది యాట కోట్ల రూపాయల అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్న స్పందించాల్సిన అధికార యంత్రాంగం కరువైందని విమర్శలు లేకపోలేదు ఎన్ని కథనాలు రాసినప్పటికీ స్పందించని అధికార యంత్రాంగం పై అనేక అనుమానాలు లేవనెత్తుతున్నాయి ఒక్క దమ్మపేట పట్టణంలోని జీడి మామిడి గింజల వ్యాపారం కోట్ల వ్యాపారాలు కొనసాగుతున్నాయి అంటే మామూలు విషయమే కాదని పట్టణం వాసులు సైతం బొగ్గుమంటున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలో యాట జరుగుతున్న జీడి మామిడి గింజల వ్యాపారం ఎవరినైనా ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది అమాయక గిరిజనులకు ధనం ఆశ కల్పించి పెట్టుబడి పేరుతో సరుకులు తమ దుకాణాలకు తరలించేందుకు రవాణా చార్జీలు సైతం ఇస్తామని చెప్పి నమ్మబలికి తదుపరి తరుగు పేరుతో కొంత రవాణా చార్జీలు పెట్టుబడితో వడ్డీలు అంటూ రకరకాల పన్నులు విధిస్తూ భారీ స్థాయిలో కోతలు విధిస్తున్నారు.

ప్రస్తుతం జీడు మామిడి గింజలకు అధికారికంగా కిలో 120 రూపాయల నుండి 160 రూపాయల మేరకు ఉన్నప్పటికీ సిండికేట్ బాబులు మాత్రం 80 రూపాయలు 90 రూపాయల మాత్రమే ధరలను నిర్ణయించడంపై అమాయక గిరిజనులు చేసేదేమీ లేక సిండికేట్ బాబులకే అప్పగించటం సర్వసాధారణమైంది ఇటువంటి జీడి మామిడి గింజలను బడా వ్యాపారస్తులు భారీ స్థాయిలో నిలువలు చేసి అధిక మొత్తంలో భారీ వాహనాల ద్వారా వేరే ప్రాంతాలకు తరలించి కోట్ల వ్యాపారాలు కొనసాగిస్తున్న నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం మౌనం పాటిస్తుందని ఆదివాసి బిడ్డలు మండిపడుతున్నారు

**గన్ని బ్యాగు పేరుతో కిలో వరకు మింగేస్తున్న బడాబాబులు !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలో కొందరు వ్యాపారస్తులు జీడి మామిడి గింజలు కొనుగోలు కేంద్రాలను అనధికారికంగా ఏర్పాటు చేశారు ఇటువంటి దుకాణాల వద్ద సిండికేట్ కి సంబంధించిన వారిని ఏర్పాటు చేయటంతో గన్ని బ్యాగులో తోకాలల్లో బ్యాగుకు కిలో చొప్పున జీడు మామిడి గింజలను తీయడం ఓ ఆనవాయితీగా వస్తుందని కిలో కంటే ఎక్కువ రెండు కిలోల కంటే తక్కువగా ఉన్న కేవలం కిలో మాత్రమే నిర్ణయించడం సిండికేట్ బాబులా సాంప్రదాయం అంటూ ప్రచారాలు కొనసాగిస్తుంటారు ఇటువంటి సంఘటనలు అమాయక గిరిజనులు పెదవి విప్పే పరిస్థితి ఉండదని దీనికి ప్రధాన కారణం ముందుగానే అమాయక గిరిజనులకు అరకొర ధనం ఆశ కల్పించి పెట్టుబడి అనే పదంతో వారిని బందీలుగా ఏర్పాటు చేసుకోవడం జీడి మామిడి గింజల సిండికేట్ల బాబుల కు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పుకోవచ్చు.

**తోకం లో భారీ దోపిళ్లు !**

దమ్మపేట పట్టణంలోని ఏర్పడిన జీడి మామిడి గింజల వ్యాపారస్తులు మరో కొత్త మోసానికి పాల్పడుతున్నారు తూకాలలో సుమారు కేజీల కొద్దీ గింజలను తేడా చేస్తూ అక్రమంగా

గిరిజన వద్ద నుండి గుంజుతున్నారని సాక్షాత్తు ఆదివాసుల హక్కుల పోరాట సమితి సభ్యుల ఆరోపణ కొందరు సిండికేట్లు కంప్యూటర్ కాటా అని పేరుతో వారికి నచ్చిన రీతిలో కాటా మార్పులు చేస్తూ 50 కేజీల జీడి మామిడి గింజల నుండి సుమారు 10 కేజీల గింజలు తోకల్లో లేకుండా ఉండేందుకు కొత్త రకం మోసానికి పాల్పడుతున్న స్పందించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం మౌనంగా సిండికేట్లు ఇచ్చే మామూళ్లకు దాసోహమై భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలో అమాయక గిరిజనులను మోసం చేస్తున్న జీడిగింజల వ్యాపారస్తులపై తనిఖీలు నిర్వహించవలసిన అధికార యంత్రాంగం మౌనం వహించడం వెనక అంతర్గత రహస్యం ఏమిటో తెలియదంటూ పట్టణం వాసులు మండిపడుతున్నారు

నిజానికి అమాయక గిరిజనుల వద్ద నుండి అధిక మొత్తంలో గన్ని బ్యాగుల పేరుతో మోసం తోకంలో మోసం చేస్తున్న స్పందించాల్సిన అధికార యంత్రం మౌనంగా ఉండటం ప్రధాన కారణమని తేటతెల్లమవుతుంది ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి దమ్మపేటలో జరుగుతున్న కోట్ల రూపాయల అక్రమ జీడి మామిడి గింజల వ్యాపారాలపై నిగా పెట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు



# ఈ రోడ్డు గతి ఇంతేనా ?

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 21): వైరాలోని మధిర రోడ్డు అభివృద్ధి పనులు గాలిలో దీపంలా మారాయి. వైరాలోని మధిర క్రాస్ రోడ్డు నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు నాలుగు లైన్ల రోడ్డు అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ పనులను చేపట్టడంలో అధికారులు కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

సుమారు సంవత్సర కాలం గడిచినా ఈ పనులను పూర్తి చేయకుండా గాలికొదిలేశారు. దిశలో వార్త కథనాలు వచ్చిన సమయంలో ఒకటి రెండు రోజులు హడావుడిగా పని చేయడం తర్వాత యథా మామూలుగా వదిలేయడం పరిపాటిగా మారింది. 15 రోజుల క్రితం ఒక సైడ్ డబుల్ రోడ్డుకు బీటీ వేశారు. మరోవైపు రోడ్డును అలాగే వదిలేశారు. ఈ రోడ్డును వదిలేయడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వాటర్ కూలింగ్ చేయకపోవడంతో ప్రస్తుత ఎండాకాలంలో దుమ్ము ధూళితో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ రోడ్డు పనుల్లో తీవ్రజాప్యం జరుగుతున్న ఆర్ అండ్ బీ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టర్ రోడ్డు పనుల విషయంలో చేతులెత్తేశారని ప్రచారం జరుగుతోంది. వైరాలోని మధిర రోడ్డు అభివృద్ధి పనులు గాలిలో దీపంలా మారాయి. ఈ పనులను చేపట్టడంలో అధికారులు కాంట్రాక్టర్ తీవ్రనిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సుమారు సంవత్సర కాలం గడిచిన ఈ పనులను పూర్తి చేయకుండా గాలికొదిలేశారు. వైరాలోని మధిర క్రాస్ రోడ్డు నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు నాలుగు లైన్ల రోడ్డు అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో ఏడాది క్రితం రోడ్డు అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ చేపట్టారు.

అయితే ఈ పనులు నత్తనడక కంటే దారుణంగా కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్న కనీసం అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ పనుల జాప్యం పై దిశ పత్రికలో అనేక ఒక వార్త కథనాలు ప్రచురితమయ్యాయి. దిశలో వార్త కథనాలు వచ్చిన సమయంలో ఒకటి రెండు రోజులు హడావుడిగా పని చేయడం తర్వాత యథా మామూలుగా వదిలేయడం పరిపాటిగా మారింది. అయితే గత 15 రోజుల క్రితం ఒక సైడ్ డబుల్ రోడ్డుకు బీటీ వేశారు. మరోవైపు రోడ్డును గాలికి వదిలేశారు. బీటి వేసిన రోడ్డుకు, మరోవైపు సింగిల్ లేయర్ కంకర మిశ్రమం పోసిన రోడ్డుకు సుమారు అడుగుపైన ఎత్తులో వ్యత్యాసం ఉంది. దీంతో రోడ్డు క్రాసింగ్ చేయాలంటే వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత 15 రోజులకు పైగా ఎలాంటి పనులు చేయకుండా ఈ రోడ్డును వదిలేయడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా 15 రోజులుగా కనీసం వాటర్ కూలింగ్ చేయకపోవడంతో ప్రస్తుత ఎండాకాలంలో దుమ్ము ధూళితో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ రోడ్డు పనుల్లో తీవ్రజాప్యం జరుగుతున్న ఆర్ అండ్ బీ అధికారులు మాత్రం కనీసం పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టర్ రోడ్డు పనుల విషయంలో చేతులెత్తేసారని ప్రచారం జరుగుతుంది. దీంతో స్థానిక ప్రజలు ఆర్ అండ్ బీ అధికారులతో పాటు కాంట్రాక్టర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఈ రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పోపు ఫ్రాన్సిస్ కన్నుమూత సంతాపం ప్రకటించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 21): ఖమ్మం నగరం రోమన్ కతోలిక్ విశ్వ గురువు శ్రీశ్రీశ్రీ కన్నుమూత. మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య పోప్ ఫ్రాన్సిస్ కు శ్రద్ధాంజలి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య మాట్లాడుతూ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన వాటికన్ సిటీలోని రూమ్ నగరం తన నివాసంలో తుది శ్వాస విడిచారు 1836లో డిసెంబర్ 17న అర్జెంటీనాలో జన్మించిన ఆయన 2013లో మార్చి 13న 266వ పోప్ గా ఎన్నికయ్యారు అమెరికా నుంచి పోప్ గాఎన్నికైనా మొట్టమొదటి వ్యక్తిగా నిలిచారు ఫిబ్రవరిలో శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుద్ధి శ్వాస విడిచారు పేరం మల్లయ్య వారికి శ్రద్ధాంజలి సంతాపం తెలియజేశారు

# భూదార్ తో... భూ ఆక్రమణలకు చెక్.!

## - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక): భూదార్ ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి ఏప్రిల్ 14 న భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందని... ఈ చట్టంలో అందరికీ అనుకూలంగా ఉండడం కోసం కొన్ని మార్పులు చేశారని తెలిపారు. సాదా బైనామాలో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు నివృత్తి చేస్తారన్నారు. రెవెన్యూ రికార్డులో ఒకరి పేరు మీద ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టంలో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారని తెలిపారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లాలో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయన్నారు. మనిషికి ఆధార్ భూమికి భూ దార్ కార్డ్ అని... భూమి యొక్క హద్దులు జిపిఆర్ఎస్ లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఉంచడంలో ఈ చట్టం భూ దార్ కార్డ్ ఉపయోగపడుతుందని తెలిపారు. భూదార్ ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉందన్నారు. భూ భారతి చట్టం లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని... వ్యక్తిగత సమస్యలు ఉన్న యెడల ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నాతో పాటు అందరూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డీఓ సదానందం, మండల స్పెషల్ ఆఫీసర్ గణేష్ రామ్, తహసిల్దార్ ఉదయ శ్రీ, ఎంపీడీవో, మండల ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవరన్నా.. చలో వరంగల్



ఏప్రిల్ 21: రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలాలని రాష్ట్ర ఆటో యూనియన్ నాయకులు సమయాత్తమవుతున్నారు. కేసీఆర్ పాలన మళ్లీ రావాలంటూ నాచారంలో సోమవారం ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ తీశారు. 'కేసీఆర్ పాలన కావాలి.. కాంగ్రెస్ పాలన పోవాలి' అంటూ డ్రైవర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య మాట్లాడుతూ.. చావడమే మీకు దిక్కు అనేలా రాక్షస పాలన చేస్తున్న ప్రభు త్వం ఒక్క రేవంత్ ప్రభుత్వమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాలతో ఆత్మహత్యలు చేసుకున్న ఒక్క ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# కట్టు కాలువ, కుంటలను కబ్జా చేసిన గల్ఫ్ కోర్ట్ నిర్వాకులు

**- మాసాని కుంటలో అక్రమ మట్టి తవ్వకాలు - కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు - ఇరిగేషన్ ఈ ఈ రాజేందర్**



వెల్దుర్తి, ఏప్రిల్ 21, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా మాసాయిపేట మండలంకట్టు కాలువలను కుంటలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇరిగేషన్ ఈఈ రాజేందర్ అన్నారు సోమవారం నాడు మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామానికి చెందిన రైతులు మాసానికుంట కుమ్మరి కుంట కట్టు కాలువలను ధ్వంసం చేసి గల్ఫ్ కోర్ట్ నిర్వాహకులు కబ్జా చేయడం చేశారని రైతుల ఫిర్యాదు మేరకు సందర్శించడం జరిగిందన్నారు అనంతరం వారు మాట్లాడుతూ మాసాని కుంటలో అక్రమంగా గల్ఫ్ నిర్వాహకులు మట్టిని తవ్వారని అలాగే కుమ్మరి కుంటలో కట్టు కాలువను పూడ్చివేయడం జరిగిందన్నారు. కుమ్మరి కుంటలో ఫెన్సింగ్ వేశారు కుంటలో ఉన్న హల్ది కాలువను కబ్జా చేయడం జరిగిందని గల్ఫ్ నిర్వాహకులకు నోటీసులు అందజేయడం జరుగుతుందని ఏడు రోజుల్లో కట్టు కాలువను తవ్వాలని కుంటల పై ఉన్న ఫెన్సింగ్ ను తొలగించాలని నిర్వాహకులు సూచించారు మైనింగ్ అధికారులు కుంటల నుండి తవ్వకాలను కొలత నిర్వహించారు ఏడు రోజుల్లో వారికి సూచించిన పనులు చేయకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ ఆర్ ఐ తాసిల్దార్ జ్ఞాన జ్యోతి ఆర్ ఐ దన్ సింగ్ ఇరిగేషన్ ఏఈ సిద్దు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు స్టేషన్ శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 21): ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి %ట% పుష్ప దంపతుల కుమారుడు శ్రవణ్ కుమార్ %ట% సాయి పరిమళ వివాహ వేడుక కార్యక్రమం గొల్లచర్ల క్రాస్ రోడ్ లోనీ శ్రీ సాయి గార్డెన్స్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు ఆశీర్వదించిన వారిలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బాణాల.లక్ష్మణ్,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల.కృష్ణవేణి, ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,సురేందర్ రెడ్డి,సతీష్,సత్తార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణం లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి న్యూస్ ఫర్నిధి ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)...అట్టహాసంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కేక్ కట్ చేశారు. అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేలను కలిసి శాలవతో సన్మానించి పుష్పగుచ్ఛంతో గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా మొదలుకొని ఐబి కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ వద్ద ఫ్లెక్సీలు వేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు క్యాంపు కార్యాలయంలో ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జైపాల్ రెడ్డి పాల్గొని ఎమ్మెల్యేలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధులు అందరు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అందరికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయినాల వెంకటేశ్వర్లుకు నివాళు లు అర్పించిన డాక్టర్ మట్టా



తల్లాడ, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)మండల కేంద్రమైన తల్లాడ, లక్ష్మి నగర్ లో సోమవారం జరిగిన కీ. శే లు అయినాల వెంకటేశ్వర్లు దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ కిరణ్, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



సుజాతనగర్ మండలం ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక ):సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఈ కార్యక్రమంలో సుజాతనగర్ ఎస్ఐ ఎం రమాదేవి మండల కార్యదర్శి భూక్య దస్రు జాయింట్ కార్యదర్శి హనుమంతరావు మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ కుమారి కృష్ణ లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ మాజీ వార్డ్ కౌన్సిలర్ భుక్య శ్రీనివాస్ జలీల్ పాషా పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు

# మాజీఎమ్మెల్యేపద్మాదేవేందర్ రెడ్డినీ బెదిరింపులకు భయపడే రక్తం మైనంపల్లి కుటుంబంలోలేదు

### .నీవు నాపై కేసు పెట్టినందుకు భయపడి ఊరుకుంటున్న అనుకుంటున్నావా..



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21,తెలంగాణ పత్రిక) నీ బండారం బయటపెడతా ,! గతంలో హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో కేవలం సింగిల్ బెడ్రూంలో ఉండి అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ పక్కన డిడి కాలనీలో నీ జీవితం ప్రారంభించి మెదక్ అమాయక ప్రజలను ఆసరా చేసుకుని పది సంవత్సరాలు అధికారంలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడి నేడు నీతులు చెప్పడం నీ అవివేకానికి నిదర్శనం. గతంలో ఎంతో మందిపై నీ భర్త దేవేందర్ రెడ్డి కేసులు పెట్టలేదా గుర్తుపెట్టుకో? మొన్న ఎమ్మెల్యేగా బి ఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికల నామినేషన్ పత్రాలలో నీవు చూపించిన అక్రమ సంపాదన వెలుగులోకి తీసుకువచ్చి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి నిన్ను జైలుకు పంపడం ఖాయం తస్మా జాగ్రత్త ! డైరీ పేరు మీద 400 మంది వద్ద నుండి లక్ష రూపాయల చొప్పున అక్రమంగా వసూలు చేసి అమాయక నీ కార్యకర్తలను మోసం చేసి ఆ డబ్బుతో పెట్టుబడి పెట్టి దోచుకొని అవినీతికి పాల్పడ్డావు. కోనాపూర్ సొసైటీలో నీ భర్త చేసిన అవినీతి గుర్తుకు రాలేదా. మెదక్ పట్టణంలో దళితల వద్ద నుండి ప్రభుత్వ భూములు గుంజుకొని ల్యాండ్ పుల్లింగ్ పేరుపై నేటికీ వారికి ఇచ్చిన దాఖలాలు లేవు. మెదక్ లోని ప్రభుత్వ భూమి నీ సొత్తుల కుల సంఘాలకు తప్పుడు పత్రాలు ఇచ్చి మోసం చేసిన సంఘటనలు మర్చిపోయావా ! ఇకనుండి నీ అవినీతి అక్రమాలపై నిత్యం పోరాటం చేసి జైలుకు పంపుతా. ! నాపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తే భయపడే రక్తం మైనంపల్లి వంశంలో లేదు. నీ అంతం ప్రారంభం మొదలైంది. నీ నీ సొంత గ్రామమైన కోనాపూర్ లో 600 మంది రైతులను మోసం చేసిన విషయం మర్చిపోయారా ! నీ భర్త దేవేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుకు బినామీగా అండగా ఉండి ఆస్తులు అక్రమంగా కూడబెట్టుకోలేదా వాటిని సైతం వెలుగులోకి తీసుకు వస్తా.! మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడిగే స్వరూప అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

### - త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు.- ఏట ను కోసి బువ్వ పెడతామన్న మహిళా లబ్ధిదారు



పినపాక,, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక) మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్టు గా ఎంపికైన భూపాలపట్నం గ్రామాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, నాణ్యమైన సిమెంట్, మెటీరియల్స్ వినియోగించి , త్వరగా పూర్తి చేయాలని అధికారులను, లబ్ధిదారులను ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులు బొగ్గం సరిత, చల్లా వెంకటరమణ, సనప సడాలు, కుంజా లక్ష్మి, బొగ్గం రమ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించి, వారి సొంత ఇంటి కల నెరవేరుతుండడం పట్ల అభిప్రాయాన్ని చెప్పమన్నారు. ఓ లబ్ధిదారు సన్న బియ్యం ఇస్తున్నారు, సొంత ఇల్లు ఇస్తున్నారు కదా ఇంత కన్నా మాకు సంతోషం ఏమున్నది సార్ అంటూ ఇల్లు పూర్తి చేసుకున్నాక ఏట కోసి బువ్వ పెడతానని చెప్పడంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నవ్వుతూ, సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలో రూ లక్ష జమ అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, సూరెడ్డి తిరుపతి రెడ్డి, గొగ్గలి నాగేశ్వర రావు, కొర్సా ఆనంద్ , కోర్స కృష్ణం రాజు, పేరం వెంకటేశ్వరరావు , బండారు సాంబ, నవీన్, అర్జున్, సమ్మయ్య యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు డుమ్మా



నార్సింగి ఏప్రిల్ 21 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం ఈ వారం కూడా జరిగింది. ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిన 14 శాఖల అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సై, మండల విద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి, మండల వైద్య ఆరోగ్య అధికారి, పశు వైద్యాధికారి, ఐకెపి, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తప్పకుండా హాజరు కావాల్సి ఉండగా ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి తహశీల్దార్ షేక్ కరీం, ఎంపీడీవో ఆనంద్, వ్యవసాయ అధికారి యాదగిరి, ఏపీఎం అశోక్ మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు ప్రజావాణి కి గైర్హాజరయ్యారు.రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తొలుత ప్రతి జిల్లాలో నిర్వహిస్తూ, అనంతరం మరింత సౌకర్యం కలిగేలా జిల్లా కలెక్టర్ల ను ఆదేశించి,ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగేలా ఆదేశించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోవాల్సిన వారు మళ్ళీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పోవలసి ఉ ంటుందా? అధికారుల గైర్హాజరు పై తహశీల్దార్ షేక్ కరీం ను వివరణ కోరగా ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు తప్పకుండా హాజరు కావాల్సి ఉన్నా కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరవుతున్నారని అన్నారు. మిగతా అధికారులు తాము క్షేత్ర స్థాయి పర్యటన, ఇతరత్రా పనులలో లో ఉన్నామని అంటున్నారని, ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలు, ఇతరత్రా పనులు మిగతా రోజులలో చూసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇకపై తప్పకుండా హాజరు కావాలని ఆజ్ఞాపించారు.

### పదవి విరమణ పొందిన

# మండల విద్యా అధికారికి సన్మానం



నార్సింగి ఏప్రిల్ 21 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రిన్సిపాల్, ఇన్చార్జి మండల విద్యా అధికారి నేలనూతుల మురళీమోహన్ పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణ చందర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్య అధికారి రాధా కిషన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నెల 31 న పదవీ విరమణ పొందుతున్న మురళీమోహన్ కు మండల తహశీల్దార్ షేక్ కరీం, ఎంపిడిఓ ఆనంద్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, వివిధ మండలాల వైద్యాధికారులు, జడ్పీహెచ్ఎస్ సిబ్బంది, మండల పరిధిలోని వివిధ పాఠశాల సిబ్బంది, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు జ్ఞాపికలు, శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీ.ఈ.ఓ, తహశీల్దార్, ఎంపిడిఓ, సంఘాల నాయకులు తదితరులు మురళీమోహన్ విద్యా రంగానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. వక్తలు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో నియుక్తమవడం, పదోన్నతులు పొందడం, విరమణ అనే మూడు దశలు ఉంటాయని, అన్నిట్లో బాధాకరమైన అంశం అన్ని ఒడిదుడుకులను, సవాలను ఎదురుకుని ఉద్యోగ భాధ్యత నిర్వర్తిస్తూ కూడా పదవీ విరమణ పొందడం అని అన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్ నియుక్తుడయినప్పటి నుంచి విద్యా రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆయూర్ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో కొనసాగాలని కోరారు. అనంతరం మురళీ మోహన్ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో ఉన్నత పదవులను పొందడానికి, ఉద్యోగ జీవితం సజావుగా సాగడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉ ద్యోగ విరమణ బాధిస్తున్నపటికి తప్పదని, ఉద్యోగ జీవితం ప్రసాదించిన అనుభూతులను, తీపి జ్ఞాపికలను నెమరువేసుకుంటూ శేష జీవితం గడుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.ఓ సుదర్శన్ మూర్తి, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మధు మోహన, ఏంఎన్ఓ రామ కృష్ణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ మండలాల విద్య అధికారులు, మండల పరిధి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమం



పినపాక, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక)పినపాక మండలం, పినపాక సెక్టార్ పరిధి లో అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమం సోమవారంనాడు సీతంపేట గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ జయలక్ష్మి, సూపర్వైజర్ సత్యవతి, ఈఓ ఎ.హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ... మహిళలకు, పిల్లలకు సమతుల్య ఆహారం చాలా అవసరమన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు పోషకాహారం చాలా ముఖ్యమని సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు ,పండ్లు విరివిగా ఉపయోగించడం వలన అధిక పోషకాలు లభిస్తాయని వివరించారు.ఈ సందర్భంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు ,అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, తల్లులు , అంగన్వాడి టీచర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పగడాల దర్గమ్మ జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ వితరణ



తల్లాడ, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామం లో సోమవారం జరిగిన కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహ రావు అమ్మమ్మ కీ.శే.లు పగడాల దర్గమ్మ దశ దిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కీ.శే.లు పగడాల దర్గమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ కిరణ్, తల్లాడ మండల, అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికిన. వనమా



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా భద్రాచలం రాములవారి దర్శనానికి విచ్చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి స్వాగతం పలకడానికి మాజీమంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు. నాయకత్వంలో వనమా రాఘవ ఆధ్వర్యంలో భద్రాచలం చేరుకున్న కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,మండల,పట్టణ అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 22న బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవ మేళా

సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక).సంగారెడ్డి జిల్లాలోని బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఈనెల 22న సేవామేల నిర్వహించినట్లు ఆ శాఖ పీజీఎం శ్రీమతి రాజరాజేశ్వరి, తెలిపారు. సంగారెడ్డి లోని బైపాస్ రోడ్ లోని జిఎం ఆఫీస్ లో ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మేలా కొనసాగుతుందని తెలిపారు. సిద్దిపేట పరిధిలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఈనెల 25వ తేదీన సేవామేల వినియోగదారుల నిమిత్తం నిర్వహించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, బిల్లులు, సిగ్నల్ తదితర సమస్యలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. బిఎస్ఎన్ఎల్ సంస్థ చాలా ఏళ్ల నుంచి వెనుకబడి ఉన్నదని ప్రస్తుతం కొంచెం కొంచెం ముందంజలోకి వస్తుందని వినియోగదారులు తెలిపారు. కొన్ని ఏరియాలలో సిగ్నల్స్ ఉన్నా లేకపోయినా వాడటంలో చాలామంది జియోను, ఎయిర్టెల్ ను, ఎక్కువ రేట్లు పెంచడంతో బిఎస్ఎన్ఎల్ వైపు మారడం అభినందనీయమని ప్రజలు చెప్పారు. ఇంకా కొంచెం బిఎస్ఎన్ఎల్ సంస్థ సిగ్నల్ గాని బిల్లులు గాని అదుపులో ఉంటే ఈ అన్ని సంస్థల కంటే బిఎస్ఎన్ఎల్ సంస్థ ముందంజలో ఉంటుందని తెలిపారు. నేడు జరగబోయే కార్యక్రమానికి జిల్లాలోని వినియోగదారులందరూ హాజరుకావాలని ఆమె తెలిపారు.బిఎస్ఎన్ఎల్ సంస్థ చాలా ఏళ్ల నుంచి వెనుకబడి ఉన్నదని ప్రస్తుతం కొంచెం కొంచెం ముందంజలోకి వస్తుందని వినియోగదారులు తెలిపారు ప్రతి వినియోగదారునికి బిఎస్ఎన్ఎల్ సంస్థ అందుబాటులో ఉంటుందని ఎవరికీ ఇబ్బంది లేకుండా పని జరిగిపోయేలా చూస్తామని జిఎం తెలిపారు.

# గ్రామపంచాయతీకి బోరు మోటర్ బహుకణ

చిన్న శంకరంపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) చిన్నశంకరంపేట: మండలం ఖాజాపూర్ గ్రామపంచాయతీకి సోమవారం కావేరి స్టీల్ పరిశ్రమ యజమాన్యం బోరు మోటర్ బహుకరించింది. ఖాజాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న బోరు మోటర్ చెడిపోవడంతో ఆ కాలనీలో తాగునీటి సమస్య నెలకొంది. ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానికంగా ఉన్న కావేరి స్టీల్ పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిశ్రమ యాజమాన్యం గ్రామ పంచాయతీకి 5 హెచ్పి బోరు మోటర్ ను అందించి మంచినీటి సమస్యను పరిష్కరించింది. వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా తమ దృష్టికి తీసుకువస్తే గ్రామానికి తక్షణ సహాయం చేస్తామని తెలిపారు గ్రామానికి బోరు మోటర్ అందించిన కావేరి స్టీల్ పరిశ్రమ. ఎండి గారికి. సీఈఓ గారికి హెచ్ఆర్ గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక):మద్యం సేవించి వాహనాలు నడపరాదని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 21 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి 15,000/-వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ మురళి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సీఐ మురళి సూచించారు.

# ఆడపిల్లలను రక్షించుకోవాలి.



చిన్న శంకరంపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) చిన్నశంకరం పేట:ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాణి అన్నారు. సోమవారం చిన్న శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భేటీ బచావో బేటి పడావో పోషణ పక్కవాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్దుల్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, ఐకెపి ఎపిఎం లక్ష్మీనారాయణ, ఐసిడిసి సూపర్వైజర్ అంజమ్మ, వైద్య సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎలక్షన్ నామినేషన్ పక్రియ ప్రారంభించిన ఎలక్షన్ అధికారులు

సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనది సోమవారం ఎన్నికల అధికారులు ఎమ్మెస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లకు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జక్కుల వీరయ్య, ఉపాధ్యక్ష పదవికి కుక్కడపు సైదులు, ప్రధాన కార్యదర్శి పదవికి బి.నాగేశ్వరరావు(నగేష్ రాథోడ్) జాయింట్ సెక్రెటరీ పదవికి మద్దుల నాగేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ పదవికి కొణతం శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యురాలుగా షేక్ మౌలాబీల నామినేషన్ దాఖలు చేయగానామినేషన్ పత్రాలను స్వీకరించినారు

# గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆకు కూరలు బాగా తినాలి

గుండాల, తెలంగాణ పత్రిక:గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆకు కూరలు బాగా తినాలని ,పౌష్టికాహారం ఎక్కువ తింటేనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐ సి డి ఎస్ మోత్కూరు ప్రాజెక్టు సి డి పి ఓ జ్యోత్స్న తెలిపారు.సోమవారం గుండాల మండలం అనంతారం లో ఏర్పాటు చేసిన పోషన పక్షం అవగాహన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటి నుండి మొదటి 1000 రోజులు అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజులని గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,పిల్లల ఆహార విషయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిశుభ్రత గురించి తగిన సలహాలు సూచనలు చేశారు. మిల్లెట్స్,చిరుదాన్యాలు,విటమిన్లు కల్గిన పండ్లు,ప్రోటీన్లు కలిగిన పదార్థాలు మరియు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ యాక్ ఫాష బేగం,ఫోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ అంగన్వాడీ టీచర్లు ఉపలమ్మ,రేణుక,స్వప్న, ఎ ఎన్ ఎం రజియా, ఆశా కార్యకర్తలు నజ్మా,సరిత, సి హెచ్ పద్మ,నాంచారమ్మ, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



## తెలుగు భాషను

# కనుమరుగుచేసే చర్యలను నిలిపివేయాలి

### - ప్రభుత్వం తెలుగులో జీవోలను విడుదల చేయాలి- తెలుగు భాషను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ చర్యలుండాలి- తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి

కొండపాక, ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక): వేలయేండ్లనుండిమాట్లాడేభాష తెలుగు, దైనందినవ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, విజ్ఞానసంబంధకార్యకాలాపాలతోముడి పడివున్నమాతృభాషమను గడనుకనుమరుగుచేయాల నుకోవడం అవివేకమేఅవుతుందని, తెలంగాణ రచయితలవేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండిమల్లారెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ లో సంస్కృతాన్నిద్వితీయభాషగా అనుమతించేనిబంధనకునిరసనగా తెరవే రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాల్లోని కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమంలోభాగంగా సోమవారం సిద్ధిపేటజిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శాతవాహనులకాలం నుండి తెలుగుభాష మనుగడలోవున్నదని, ప్రపంచంలోఎక్కువ మందిమాట్లాడేభాషల్లోతెలుగు పదహారవస్థానంలోనూ, భారతదేశంలో నాలుగవస్థానంలో వుందని,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భావజాలవ్యాప్తికి ఎంతగానోఉపయుక్తమైందని, అంతేకాకుండా తెలుగుభాష సుసంపన్నమైన సాహిత్యసంపదను కలిగివున్నదని చూడముచ్చటైనలిపి, అన్నిధ్వనులనుపలుకగలిగేవర్ణమా ల తెలుగుభాషసొంతం అని అన్నారు.ఇన్నివిశిష్ఠతలు, వ్యాప్తికలిగిన తెలుగు భాష అస్తిత్వానికి ఎసరుపెట్టే ప్రభుత్వ అధికారుల నిర్ణయంవిచారకరం,అసంజసమైన దన్నారు. విద్యార్థికి మాతృభాషలోనేవిద్య అందాలని, వైద్య ఇంజనీరింగ్ శాస్త్ర సాంకేతిక విద్యలుసైతం మాతృభాషలోనే బోధించాలని నూతన విద్యావిధానం చెప్పుతున్నదన్నారు. హైస్కూల్ వరకు తెలుగు ప్రథమభాషగా తెలంగాణలో అమలులోవుంది. కానీ ఇంటర్మీడియట్ డిగ్రీలలో ఇందుకు విరుద్ధంగా



తెలుగును కనుమరుగుచేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెరవే అభిప్రాయపడుతుందన్నారు. తెలుగుభాష అస్తిత్వాన్నిదెబ్బతీసేచర్యలకు నిరసనగా తెరవే దశలవారీ నిరసనకార్యక్రమాలను చేపట్టిందని అందులోభాగంగానే అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పిస్తున్నామని, సంతృప్తి కరమైన చర్యలు తీసుకోనట్లైతే కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, మేధావులు, ఉద్యమకారులు, భాషాభిమనులను, కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకార్యక్రమాలతో ఉద్యమిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తెరవే జిల్లా అధ్యక్షులు మహమూద్ పాషా, ప్రధానకార్యదర్శి స్రవంతి మహిపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్కపెల్లి యాదగిరి, నరసింహారెడ్డి, ప్రవీణ్, మహెందర్, అశోక్ రాజు, స్వామి, ఉమాశంకర్, రాజు, గోత్రాలసంతోష్, కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు... పక్కా ఇళ్లు అందించాలి..!

### - రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ యం.డి వి.పి గౌతమ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక): పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు అందించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని, ఈ పథకంలో ఒక్క అనర్హునికి కూడా లబ్ధి చేకూర్చరాదని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ యం.డి వి.పి గౌతమ్ తెలిపారు. సోమవారం సిద్దిపేట ఐడిఓసిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులతో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ యం.డి వి.పి గౌతమ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం ఏ విధంగా సాధ్యమన్న సందేహాన్ని తీర్చి లబ్ధిదారుల్లో నమ్మకాన్ని కల్పించేలా జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామాలలో ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు వచ్చిన దరఖాస్తులలో స్థలం ఉండి పూర్తిగా ఇళ్లు కట్టుకునె స్థోమత లేని నిరుపేదలను మాత్రమే గుర్తించాలని.., ఆర్థిక సహకారం కోరుకునే వారికి మహిళా సమాఖ్యల ద్వారా రుణం ఇప్పించేలా అధికారులు చొరవ చూపించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో పూర్తయ్యే ఇంటి నిర్మాణ పనులను పంచాయితి సెక్రటరి పోర్టల్ లో నమోదు చేయాల్సిన అవసరం ఇప్పుడు లేదని, లబ్ధిదారుడే తన స్మార్ట్ ఫోన్ లో ఇందిరమ్మ ఇండ్లు అనే ఆప్ ను డౌన్ లోడ్ చేసుకొని దానిలో ఎప్పటికప్పుడు ఫోటోలను అప్లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందని.. వాటి ఆధారంగా బిల్లుల ఆలస్యం ఉండదని స్పష్టంచేశారు. అప్ లోడ్ చేసిన ఫోటోలను యంపిడిఓలు, ఏఈలు సూపర్ చెక్ చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా, స్థానికంగా నివాసం ఉంటూ, ఇల్లు కట్టుకునే స్థోమత లేని బి.పి.ఎల్ కు చెందిన వారిని మాత్రమే ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటిలు గుర్తించిన వారిలో సైతం అధికారులు మరోసారి పరిశీలించాలని, క్షేత్రసాయిలో పర్యటిస్తూ, లబ్దిదారులు రూ.5 లక్షలతో ఇళ్లు కట్టుకోవడంలో ఎదుర్కొనే సమస్యలు తెలుసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. స్థలం ఉండి మరో చోట నివాసం ఉండే వారికి మరియు అర్హుడు కానీ ఏ ఒక్క లబ్దిదారునికి కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకం అందకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. అసంపూర్తిగా, చివరిస్థాయిలోఉన్న రెండు పడకగదుల నిర్మాణ పనులపై మాట్లాడుతూ... వాటిని పూర్తి చేయడానికి



కాంట్రాక్టర్ లు, లేదా యజమానులు ముందుకు వచ్చినట్లయితే వారితో ప్రభుత్వం నిర్ణయించిన మేరకే నిర్మాణ పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన దానిబట్టి బిల్లుల విడతల వారీగా చెల్లింపులు త్వరగా చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ అధికారులకు గ్రామాల వారీగా ఇళ్ల నిర్మాణాల కొరకు వచ్చిన దరఖాస్తుల వారిగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, త్వరగా పూర్తిచేసేలా ప్రోత్సహించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఒక్క అనర్హులు ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా నమోదు చేయించడం, ఆర్థికంగా వెనుకబడిన వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. ఇంటి నిర్మాణం ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మాత్రమే ఉండేలా చూడాలని, పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి విపి గౌతమ్ కుకునూరుపల్లి మండలంలోని మేదినిపూర్, సిద్దిపేట రూరల్ మండలంలోని వెంకటాపూర్, కోహెడ మండలంలోని పోరెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు, స్థానిక అధికారులతో కలిసి ప్రస్తుతం లబ్ధిదారులు ఉంటున్న ఇండ్లను పరిశీలించి లబ్ధిదారుల వివరాలను కనుక్కున్నారు. కార్యక్రమంలో చివరగా రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ యం.డి వి.పి గౌతమ్ ను చేర్యాల పెయింటింగ్, శాలువాను అందించి జిల్లా కలెక్టర్ మనుచౌదరి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హౌసింగ్ పిడి దామోదర్ రావు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డిఓలు చంద్రకళ, రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, పంచాయితీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రిజర్వేషన్ కల్పించి

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 21, (తెలంగాణ పత్రిక)ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవ గ్రామంలో తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హామీలు అమలు చేయాలని ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమిస్తున్న వికలాంగులపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజా పాలన అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. తమిళనాడు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నెరవేరుస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తూ రాజకీయాల్లో వికలాంగుల ఆత్మగౌరభాన్ని పెంపొందించేలా పంచాయతీ మున్సిపల్ లో ఎన్నికలు వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేలా తమిళనాడు అసెంబ్లీలో చట్టం చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ను చూసి అయినా తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలన్నారు. వికలాంగుల పింఛను రూ. 6 వేల కు పెంచాలని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్, విద్యార్థి సంఘం నాయకులు కొల్లూరి సాయి వికాస్ సాయి విక్రమ్, సక్కుబాయమ్మ, ఆదయ్య తదితరులు పాల్గొన్నారు

## భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనే జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21ఎంతోకాలంగా ఇబ్బందులు పడుతున్న సమస్యలకు చక్కని పరిష్కార మార్గం లభించిందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు.సోమవారం బొమ్మల రామారం, రాజ పేట మండలాలలో పర్యటించి ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సు లలో పాల్గొన్నారు.బొమ్మల రామారం మండల కేంద్రంలోని రెవెన్యూశాఖ అధ్వర్యంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ....భూమి ఉన్న ప్రతి ఒక్కరికి హక్కు కల్పించాలని గొప్పఉద్దేశంతో ప్రభుత్వం%ా



# పాఠ్యాంశాల పై పరిచయ కార్యక్రమం



నల్లబెల్లి ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 1 నుండి 5 తరగతులకు డిజిటల్ అక్షరాస్యత %ఏ% కృత్రిమ మేధస్సు పాఠ్యాంశాలను పరిచయం , కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ కూడా డిజిటల్ లిటరసీ జ్ఞానం ఉండాలని ,ఏఐ పరిజ్ఞానం విద్యార్థులందరూ కలిగి ఉండాలని, అందుకు అనుగుణంగా వచ్చే విద్యా సంవత్సరం(2025- 26) నుంచి సిలబస్ లో సంబంధిత అంశాలను చేర్చి విద్యార్థులందరికీ డిజిటల్ లిటరసి కల్పించాలని భావించింది. ఇందులో భాగంగా పీఎం ప్రాథమిక పాఠశాల నారక్క పేట యందు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. అలాగే పూర్వ ప్రాథమిక విద్యార్థుల కొరకు ఆట వస్తువులు ఫర్నిచర్ ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నల్లబెల్లి మండల అభివృద్ధి అధికారి నరసింహమూర్తి , నల్లబెల్లి మండలం విద్యాశాఖ అధికారి అనురాధ , స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ , గుండ్లపహాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ ,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి , వెంకట రామ నరసయ్య , బిక్షపతి పాఠశాల ఉపాధ్యాయులు సౌందర్య , వేణుగోపాల్ , యుగంధర్ , కుమార్ ఏఏపీసి చైర్మన్ ప్రవళిక , అంగన్వాడీ టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..



నల్లబెల్లి ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల కేంద్రం లో రౌండ్ టేబుల్ సన్నాక సమావేశం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నల్లబెల్లి మండలం నుండి సుమారు 5వేల మంది ఈ సభకు హాజరుకావాలని మండల పార్టీ నాయకులకు సూచించారు..బిఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతున్న వేళ.. అన్ని రకాలుగా ట్రాన్స్పోర్టేషన్ ఏర్పాట్లు చేశామని అధిక సంఖ్యలో బస్సులు, డీసీఎంలు..ఎవరికి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు.ఎండాకాలం కారణంగా సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా వారికి మజ్జిగ ప్యాకెట్లు,తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నాము అన్నారు..బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



మంగపేట,ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక)మండలం జబ్బోనిగూడెం గ్రామానికి చెందిన కొప్పుల నారాయణ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 6వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ , పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, గాదె శ్రీనివాస్ చారి , కోరెం నర్సింహులు, ఆలే జనార్దన్, నాలి సూర్యనారాయణ,యం డి అఫ్జల్ పాషా, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, తదితరులు పాలుగోన్నారు

# బాల్య స్నేహితుడికి ఆర్థిక సాయం

డోర్నకల్ ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక)వారంతా చిన్ననాటి బాల్య స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని స్నేహితులందరూ బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు.మరిపెడ గ్రామానికి చెందిన మచ్చర్ల ఉప్పలయ్య (44) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. చనిపోయిన మిత్రుడి కుటుంబాన్ని సోమవారం 1994-95 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులు కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా స్నేహితుడి కుటుంబానికి మిత్రులు రూ.17,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు.మానవతా దృక్పథంతో తోటి మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్థులు అభినందించారు.

## ఎల్కతుర్తి లో బి ఆర్ ఎస్ రజితోత్సవ

# సభను విజయవంతం చేయండి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



వెల్దుర్తి, ఏప్రిల్ 21, (తెలంగాణ పత్రిక): పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చే సందేశం వినడానికి రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని, సభకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ సందేశాన్ని గ్రామాబీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఇవాళ మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గం నుండి 60 బస్సులు 180 కార్లతో రజతోత్సవ సభకు తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం సూచన మేరకు ఎండలు అధికంగా ఉండడం, సభ జరిగే స్థలం దూరంగా ఉండడంతో గ్రామాల నుండి పరిమిత సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలిరావాలని అన్నారు. ఉదయం 11 గంటల వరకు మండల కేంద్రమైన వెల్దుర్తికి చేరుకొని అక్కడి నుండి ర్యాలీగా ఎల్కతుర్తి సభకు రావాలని నాయకులకు సూచించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చే సందేశం వినడానికి రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని, సభకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ సందేశాన్ని గ్రామాలకు వెళ్లి గడప గడపకు వివరించాలని అన్నారు. అమలు కాని 420 హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర గడుస్తున్నా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. సాధారణంగా ఎమ్మెల్యేలకు వచ్చే నిధులను సైతం మంజూరు చేయడం లేదని..నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం మంత్రులను కలిసిన అధికారులకు ప్రతిపాదనలు పంపినా ఎలాంటి స్పందన లేదని, నిధుల విడుదలలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దుష్టపాలనను చేస్తుందని నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నిండా ముంచిందన్నారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉండి వారి సమస్యలపై పోరాటాలు చేసి అభివృద్ధి పనులను సాధించుకోవాలని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల పరిధిలోని బస్వాపూర్ పంచాయతీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం మల్లన్న గుట్ట వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వయంబు శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాయకులు భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పడిగ నరసింహులు అశోక్ రెడ్డి కోదండ కృష్ణ గౌడ్ మల్లేష్ గౌడ్ తోట నరసింహులు శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వృద్ధులు గుండెల్లో కేసీఆర్..

### వితంతు వృద్ధురాలు నీలమ్మను అభినందించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది..



నర్సంపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అందించిన సంక్షేమ పథకాలతో వృద్ధులలో, ప్రజల గుండెల్లో నిలిచిపోయారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమ నేత, పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న కెసిఆర్ తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వరంగల్ జిల్లాలో భారీ ఎత్తున జరగనున్న నేపథ్యంలో అందుకు అయ్యే ఖర్చులకోసం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం రూరల్ మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన బయ్య నీలమ్మ అనే వితంతు మహిళ తనకు నెలకు రూ.2 వేల చొప్పున కేసీఆర్ అందించిన పెన్షన్ ను తన కుమారుడు భయ్యా నవీన్ తో కలిసి నర్సంపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వితంతు మహిళా తన ఒక నెల పెన్షన్ ను విరాళంగా ఇవ్వడం,వృద్ధులు,ప్రజలు,పేదోళ్ల గుండెల్లో మాజీ సీఎం కేసీఆర్ పాతుకుపోయారని అందుకు ఈ సంఘటన ఉదాహరణ బయ్య నీలమ్మ అని మాజీ ఎమ్మెల్యే పెద్ది అన్నారు. కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలతో ,కెసిఆర్ వల్ల పొందిన పెన్షన్లు ఇతర లబ్ధిలు డబ్బులు పోగుచేసుకొని గ్రామ గ్రామాల నుండి రజితోత్సవ సభకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన వితంతు వృద్ధ మహిళ బయ్య నీలమ్మ తను కెసిఆర్ వల్ల లబ్ధిపొందానని కృతజ్ఞతతో..ఒక నెల పెన్షన్ 2000 రూపాయలను రజితోత్సవ సభ నిర్వహణ ఖర్చు కోసం విరాళంగా అందించడం అభినందనీయమని అన్నారు. విరాళం అందించిన నీలమ్మ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని బిఆర్ఎస్ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వితంతు ఫెన్షన్ లబ్ధిదారురాలు నీలమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు గత ప్రభుత్వాలు నెలకు 200 మాత్రమే పెన్షన్ ఇచ్చేవారని.కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 2 వేల రూపాయల పెన్షన్ అందించడం జరిగిందని..కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల కాలంలో ప్రతీ నెల క్రమం తప్పకుండా పెన్షన్లు అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఖర్చుల కోసం తన వంతుగా సహాయం అందించడం సంతోషకరంగా ఉందని నీలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమన్వయ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఓ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ రామస్వా మి నాయక్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్,మాజీ కౌన్సిలర్లు, నాగిశెట్టి పద్మ ప్రసాద్,దేవోజు తిరుమల సదానందం,ఎండి.పాషా,18వ వార్డు అధ్యక్షులు రాయరకుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## బాయిలర్ రైస్ మిల్ వ్యర్థాలతో

# నష్టం వాటిల్లుతుందని గ్రామస్తుల ఆందోళన



నార్సింగి ఏప్రిల్ 21 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఒకప్పుడు బాస్మతి బియ్యానికి పేరు గాంచింది.కాల క్రమేణా అది కాస్తా తగ్గి ప్రస్తుతం రైస్ మిల్లు లకు ప్రసిద్ధి. నార్సింగి లో రా రైస్ మిల్లులు, బాయిల్డ్ రైస్ మిల్లులు మొత్తం మీద సుమారు 12 రైస్ మిల్లులు ఉన్నాయి. బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి వ్యర్థ జలాలు మిల్లర్లు బయటకు వదలడం తో దుర్గంధాన్ని వెదజల్లుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మండల కేంద్రం నుంచి మీర్జాపల్లి దారిలో ఉన్న బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి బయటకు వదిలిన వ్యర్థ జలాలు రోడ్డు పక్కన గల స్థలంలో నిలువ ఉంటూ రంగు మారి, దుర్వాసనను వెద జల్లుతూ వచ్చే పోయే వారికే కాకుండా అక్కడికి కొద్ది దూరంలో నివసించే వారికి కూడా ఇబ్బందులు కలగజేస్తుంది. తెలంగాణ జాగృతి నాయకుడు సుదీప్ గౌడ్ ఈ సమస్య పై మాట్లాడుతూ ఎన్నో సార్లు ఈ విషయాన్ని అధికారుల, స్థానిక నాయకుల దృష్టికి తీసుకుని వెళ్ళనా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. దుర్వాసన తో ఇబ్బందులు కలుగుతున్నాయని, కాలుష్యం వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా సంభందిత అధికారులు చూసీ చూడనట్లు ఉండడం లో మర్మం ఏమిటని ప్రశ్నించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సమస్య పై దృష్టి సారించాలని, సమస్య పరిష్కారం కోసం అధికారులకు ఆదేశించాలని సుదీప్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం

# చేయాలని శివాలయంలో పూజలు



సూర్యాపేట రూరల్ ఏప్రిల్ 20(తెలంగాణ పత్రిక ): ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభ విజయవంతం కావాలని పిల్లల మర్రి శివాలయంలో బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్ మాట్లాడారు. సమైక్యపాలనలో వివక్ష గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్ర సాధనతో తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతియుత వాతావరణం లో పోరాటాలు కొనసాగించారని వివరించారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర కాలంలోనే రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికల జరిగినా గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కెసిఆర్ సభ చూసేందుకు గులాబీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బంగారి శ్రీనివాస్, రాపర్తి సైదులు, బత్తుల రమేష్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, శంకరాచారి, జె. సత్యనారాయణ, రాజు, వెంకన్న, లింగయ్య, వీరయ్య, నాగరాజు, సత్తయ్య, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెండా దిమ్మెను పరిశీలించారు.

# అగ్నివీర్‌కు ఎంపికైన రైతు బిడ్డ...

### - నంగునూరు మండలం కొండంరాజుపల్లి కి చెందిన బండి శ్రీనివాస్ యాదవ్.... - కుటుంబ సభ్యుల సంతోషంతో - అభినందించిన గ్రామస్థులు



నంగునూరు, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక):గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద యువకుడు మొక్కవోని ఆత్మవిశ్వాసంతో దృఢ సంకల్పంతో అగ్నివీర్ కు ఎంపికై ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం రాకముందు ఏం చేసేవాడు అతనికి స్ఫూర్తి ఎవరు అనే విషయాలను తెలుసుకుందాం. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామానికి చెందిన బండి లక్ష్మీ- తిరుపతి యాదవ్ అనే దంపతులు ముగ్గురు పిల్లలు వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ వాళ్ల పిల్లలను వాళ్ల స్తోమత కు దగ్గట్టుగా పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ చిన్న కుమారునికి చిన్న వయసు నుండే ఆర్మీ లో ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో అటు తల్లితండ్రులకు వ్యవసాయంలో సహాయం చేస్తూ తను అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఆదివారం రాత్రి విడుదల చేసిన ఫలితాలలో బండి శ్రీనివాస్ యాదవ్ ఎంతో శ్రమించి రెండవ ప్రయత్నంలో ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. చిన్నతనం నుంచి ఆర్మీలో ఉద్యోగం సాధించి దేశసేవ చేయాలనే బలమైన కోరిక ఉండేదని రెండవ ప్రయత్నంలోనే ఆ కోరికను నెరవేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. రెండు ప్రయత్నలలో పోయిందని ఏలాంటి నిరాశ చెందకుండా మళ్ళీ ప్రయత్నించి నాలుగు సంవత్సరాల కష్టంతో మూడవ సారి విజయవంతమైనట్లు తెలుపుతున్నాడు. యువత పట్టుదలతో గమ్యాలను నిర్దేశించుకుని గమ్యాన్ని చేరేంతవరకు విశ్రమించకుండా సక్సెస్ అయ్యేంతవరకు శ్రమించాలని అన్నారు. వారి తల్లిదండ్రుల స్ఫూర్తితో విజయన్ని అందుకున్నట్లు తెలిపారు శ్రీనివాస్ ఆర్మీలో ఉద్యోగం రావడం పట్ల కుటుంబం తో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## కీతవారిగూడెంని మండలం కావాలని ఆర్డీవో

## వినతిపత్రం అందజేసిన ప్రజా కళాకారుడు బాద నర్సయ్య



గరిడేపల్లి:ఏప్రిల్21(తెలంగాణ పత్రిక) హుజూర్నగర్ ఆర్డీవోకి వినతిపత్రం ఇస్తూ ప్రజా కళాకారుడు బాద నర్సయ్య మాట్లాడుతూ కితవారిగూడెం గ్రామాన్ని మండలంలో ప్రకటించాలని ప్రజల సౌకర్యం కోసం 14 గ్రామపంచాయతీలు ఉండి 15 నుండి 20 కిలోమీటర్లు దూరంలో పంచాయతీలు ఉన్నాయి. మండల పరిధిలో ప్రభుత్వ ఆఫీసులు ఉన్నవి 15నుండి20 కిలోమీటర్లు పోయి రావడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రజల సౌకర్యం కోసం ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కీతవారిగూడెం గ్రామం 14,15 గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉన్నందున ఇంతకుముందు హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో నేరేడుచర్ల నుంచి పాలకీడు మండలం మేళ్లచెరువు నుంచి చింతలపాలెం మండలు ఏర్పాటు చేసినారు.ఇప్పుడు ప్రజల సౌకర్యం కొరకు కీతవారిగూడెం మండలం చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కీతవారిగూడెం,తాళ్ళమల్కాపురం, కట్టవారిగూడెం,రాయినిగూడెం.కాసారవారిగూడెం,కాల్వపల్లి,నర్వారం,తెగలగడ్డ తండ,కొత్తగూడెం,లచ్చతండ,రంగాపురం, వెలిదండ, కోనాయిగూడెం, మంగాపురం ఆయా గ్రామాలకు సౌకర్యం ఏర్పమతున్నందున మండలాని ఏర్పాటు చేసియుటకు ప్రార్ధన. మండల కేంద్రంలో దూరంగా ఉండటం మూలాన ప్రజలకి అసౌకర్యంగా ఉన్నందున ప్రజల అందుబాటులో ఉండాలని కీతవారిగూడెం మండలం చేయాలని ఇంతకుముందు అధికారంలో ఉన్నవారు మేము చేపిస్తాము అన్ని మాట చేపినారు. ఇప్పుడు అధికారంలో ఉన్నవారు నన్ను గెలిపిస్తే మండలం ఇస్తానని చెపుతున్నారు. ఇంతవరకు మండలం ప్రకటించకపోవడం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు.ఈ గ్రామాల ప్రజల ఆవేదన కీతవారిగూడెం మండలం ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్ష చేయటానికి బాద నర్సయ్య పోరాడుతానని కార్యక్రమంలో ప్రజా వినియోగదారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## పాలక ప్రభుత్వాలు యాదవులకు

# అన్ని సంక్షేమ పథకాలను అందించాలి

### - యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కుంట రవీందర్ యాదవ్

మంగపేట,ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా అందించి పూర్తిగా ఆదుకోవాలని యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కుంట రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు సోమవారం మండలంలోని కమలాపురంలో సీనియర్ సంఘ నాయకుడు నిమ్మల రాంబాబు యాదవ్ మాతృమూర్తి గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబాన్ని రవీందర్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం సంఘ సమావేశం జరగగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కులస్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్లను వేయించుకున్న ప్రభుత్వాలు గద్దెను ఎక్కి యాదవులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని విడనాడి యాదవులకు సంక్షేమ పథకాలను అందించి పూర్తిగా అండదండలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో అన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్. జిల్లా నాయకులు అల్లంముల చంటి యాదవ్. అంతటి నాగరాజు యాదవ్. రవి యాదవ్. పులి గిల్లా శ్రీనివాస్ యాదవ్, దోమల నరసయ్య యాదవ్, చీకుర్తి సుధాకర్ యాదవ్, మండల నాయకులు కిష్టయ్య యాదవ్, గంగుల సంపత్ యాదవ్, గంగుల చంటి యాదవ్, తదితరులు పాల్గొన్నారు,



# పనికి మాలిన పనులతో పరువు మాయం!

కరీంనగర్,:దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీసులకు ఓ మంచి పేరుంది. డిసిప్లేన్‌తో పాటు.. కేసుల ఇన్వెస్టిగేషన్‌లో తెలంగాణ పోలీసులు ఫాలో అయ్యే టెక్నిక్స్‌కు మంచి పేరుంది. అంతేకాదు ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీని వాడటంలో తెలంగాణ పోలీసులకు సాటీ ఎవరూ రారు అనేది నేషనల్ వైడ్ టాక్. కానీ.. ఇంతటి మంచి పేరు క్రమక్రమంగా మసకబారుతుంది. కొందరు అధికారులు చేసే పనికిమాలిన పనులు.. ఖాకీల పరువు తీస్తున్నాయి. అవసరం లేని విషయాలు తలదూరుస్తున్నారు. అవినీతి మరకలు అంటించుకుంటున్నారుకాంగ్రెస్ సర్కార్ వచ్చాక యాంటీ కరప్షన్ బ్యూరోకు ఫుల్ పవర్స్ వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు జూలు విదిల్చినట్టు వ్యవహరిస్తున్నారు. అవినీతి మరకలు అంటించుకుంటున్నారుకాంగ్రెస్ సర్కార్ వచ్చాక యాంటీ కరప్షన్ బ్యూరోకు ఫుల్ పవర్స్ వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు జూలు విదిల్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఒక్కో డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలను డేగ కన్నుతో గమనిస్తూ.. టైమ్ చూసి ఒక్కో అవినీతి అధికారికి చుక్కలు చూపిస్తున్నారు.ఒక్కో డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలను డేగ కన్నుతో గమనిస్తూ.. టైమ్ చూసి ఒక్కో అవినీతి అధికారికి చుక్కలు చూపిస్తున్నారు. దురదృష్టం ఏంటంటే.. ఇలా లంచాలు తీసుకుంటూ అడ్డంగా బుక్కవుతున్న వారిలో పోలీసులు కూడా ఉంటున్నారు. ఇలా పట్టుబడ్డ వారిలో ఎస్సై నుంచి ఉన్నతాధికారుల వరకు ఉన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతూ సస్పెండ్ అవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.నిజానికి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతి అనేది చాలా రోజులుగా ఉన్న విషయమే. కానీ ఈ మధ్యే ఇది విపరీతంగా పెరిగిపోయింది. భూ వివాదాల్లో కూడా తలదూర్చే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. పరిస్థితే ఇలా ఉంటే.. ఇక భయంతో పనిచేయాల్సిన అధికారులు ఎలా పనులు చేస్తారు ? అందుకే చాలా మంది కిందిస్థాయి అధికారులు ఇంకా దారుణమైన విషయమేంటంటే.. అవినీతి స్థాయిని దాటి అత్యాచారాలు చేసే స్థాయికి దిగజారారు కొందరు పోలీసులు. దీనికి సరైన ఉదాహరణ కాళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్సై భవానీ సేన్ ఉదంతం. ఏకంగా తన పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఓ మహిళా అధికారిపై ఈ దారుణానికి ఒడి గట్టాడు. అయితే ఆ తర్వాత సీఎం రేవంత్ సీరియస్ అవ్వడం, అవినీతి మరకలు అంటించుకుంటున్నారుకాంగ్రెస్ సర్కార్ వచ్చాక యాంటీ కరప్షన్ బ్యూరోకు ఫుల్ పవర్స్ వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు జూలు విదిల్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఒక్కో డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలను డేగ కన్నుతో గమనిస్తూ.. టైమ్ చూసి ఒక్కో అవినీతి అధికారికి చుక్కలు చూపిస్తున్నారు.డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ జరగడం, ఉద్యోగం ఊడటం అన్నీ వెంటవెంటనే జరిగిపోయాయి. కానీ ఈ ఘటన మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కే ఓమాయని మచ్చ.కింది స్థాయి అధికారులు ఇలా ఉంటే.. ఇక ఉన్నతస్థాయి అధికారుల పరిస్థితి మరోలా ఉంది. కొందరు ఎస్పీల తీరు తీవ్ర వివాదస్పదమవుతోంది. విధుల నిర్వహణను గాలికి వదిలేసి.. సొంత పనులపై ఫోకస్ పెడుతున్నారని తెలుస్తోంది. ఉన్నతస్థాయి అధికారుల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక భయంతో పనిచేయాల్సిన అధికారులు ఎలా పనులు చేస్తారు ? అందుకే చాలా మంది కిందిస్థాయి అధికారులు ఎస్పీ, కమిషనర్లను కూడా లెక్కచేయడం లేదు. అయితే దీనికి పొలిటికల్ లింక్స్ కూడా ఓ కారణమని చెప్పాలి. అసలు ఎంక్వైరీలు జరగవు.. ఒకవేళ జరిగినా తమను నేతలు ఆదుకుంటారన్న ధీమా వారిలో కనిపిస్తుంది.ఒకొన్ని ఎగ్జాంపుల్స్ చూద్దాం. నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు పోలీస్ స్టేషన్ గుర్తుందా ? భూ వివాదంలో దాయాదుల దాడిలో ఓ వ్యక్తి మరణించాడు. అంతకుముందు తమను కొట్టి చంపుతున్నారు.. కాపాడండి అంటూ డయల్ 100కు ఫోన్ చేసినా.. స్థానిక ఎస్సై స్పందించలేదు. దీనికి మూల్యం ఆ బాధితుడి మరణం. ఆ తర్వాత సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయ్యారునిజానికి ఆయనపై గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి. ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదు. చర్యలు తీసుకోకపోగా.. 1500 స్కామ్ జరిగిన ఓ రియల్ ఎస్టేట్ వ్యవహార కేసును ఆయనకే అప్పగించారు.

# వ్యవసాయ మెళుకువలను అందించడానికే" రైతు మహోత్సవ కార్యక్రమం







నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 21: రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుండి 23 వరకు కొనసాగనున్న రైతు మహోత్సవం కార్యక్రమం సోమవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు మహోత్సవాన్ని లాంచనంగా ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి మంత్రితో కలిసి హెలికాప్టర్ లో విచ్చేసిన సహచర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తదితరులు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. వీరితో పాటు ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ అధికారులు భవాని శ్రీ, గోపి, వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు భాగస్వాములు అయ్యారు. రైతు మహోత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, వ్యవసాయ ఉత్పత్తులు, అధిక దిగుబడులను అందించే అధునాతన వంగడాలు, మేలు జాతి పశువులు, ఆహార పదార్థాల ప్రదర్శనకు దాదాపు సుమారు 150 స్టాళ్లు ఏర్పాటు చేశారు. సేంద్రీయ విధానంలో పంటల సాగు, ఆధునిక పద్ధతుల్లో లాభసాటి వ్యవసాయం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను అందించే వంగడాలు తదితర వాటి గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, ఆదర్శ రైతుల ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ఐదు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్టాల్స్ సందర్శించి, నూతన ఆవిష్కరణలు, ఆధునాతన వంగడాలు, వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తులను పరిశీలిస్తూ, వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచే ఈ తరహా సదస్సులను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో పూడికతీత పనుల కోసం ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని, పూడిక తొలగింపు ద్వారా లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీటి వసతి సమకూరుస్తామని ప్రకటించారు. కాళేశ్వరం 20, 21, 22 ప్యాకేజీల పెండింగ్ పనులతో పాటు గుత్ప ఎత్తిపోతల పథకం మిగులు పనుల పూర్తికి అవసరమైన నిధులను కేటాయించి పనులను పూర్తి చేయిస్తామని అన్నారు. భూగర్భ జలాలు వృద్ధి చెందేలా అవసరమైన చోట విరివిగా చెక్ డ్యామ్ లు నిర్మించేలా చూస్తామని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగానికి లక్షా 81 వేల కోట్ల రూపాయలను వెచ్చించినప్పటికీ, సాగు రంగానికి ఒనగూరిన ప్రయోజనం శూన్యంగా మారిందని ఆక్షేపించారు. అనాలోచిత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి లక్షా 25 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని, ఉమ్మడి జిల్లాలో ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజీల పనులను కూడా పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చాక, కాళేశ్వరం ప్రాజెక్టు చుక్క నీటిని కూడా వినియోగించకుండానే రాష్ట్రంలో ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా దేశంలోనే అత్యధికంగా వరి పంటను పండించి సరికొత్త రికార్డును సృష్టించామని హర్షం వెలిబుచ్చారు. గత ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకుని 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట తెలంగాణాలో ఉత్పత్తి అయ్యిందని, దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో ఇంత పెద్ద ఎత్తున వరి సాగు కాలేదని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వపరంగా కొనుగోలు చేస్తూ, వారికి పూర్తిస్థాయి మద్దతు ధర అందిస్తున్నామని, సన్నాలు అదనంగా క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. పంట విక్రయించిన రెండు రోజులలోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని, కేంద్రాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. ఎక్కడ కూడా గన్నీ బ్యాగుల కొరత లేదని, ఎక్కడైనా గన్నీ బ్యాగులు సమకూర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన అన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి, రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ధాన్యం సేకరణ చేస్తున్నామని తెలిపారు. కాగా, దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలోని 84 శాతం జనాభాగా ఉన్న సామాన్య, పేద కుటుంబాలకు కూడా తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ఇదివరకు దొడ్డు రకం బియ్యం 2.81 కోట్ల మందికి పంపిణీ చేసేందుకు 10625 కోట్ల రూపాయలను వెచ్చించేవారని, కానీ 70 నుండి 80 శాతం మంది దొడ్డు బియ్యాన్ని భోజనానికి వినియోగించేవారు కాదని అన్నారు. దీంతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ వంటి అక్రమ దందాలు జరిగేవని తెలిపారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం వల్ల ఆ తరహా అక్రమాలకూ కళ్లెం పడిందని, రాష్ట్రంలోని 84 శాతం జనాభాగా ఉన్న 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎంత ఖర్చు అయినా భరిస్తామని, సన్నబియ్యం పంపిణీని కొనసాగిస్తామని స్పష్టం చేశారుజిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలుఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం తోపాటు, ఆధునిక సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వ్యవసాయ మెళు కువలను అందించడానికి రైతు మహోత్సవ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరి కోరిక మేరకు నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. బోర్డును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చి పసుపు రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు, పసుపు ఆధారిత పరిశ్రమలు, ఉత్పత్తులకు కూడా కేంద్రం చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా కోరుతామని తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనాలే పరమావధిగా పంట రుణాల మాఫీ కింద రైతుల ఖాతాలలో 33 వేల కోట్ల రూపాయలను జమ చేశామని అన్నారు. త్వరలోనే రైతు భరోసా నిధులను కూడా రైతుల ఖాతాలలో జమ చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతాంగానికి నష్ట పరిహారం సైతం అందించే ఏర్పాట్లు చేస్తామని ప్రకటించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా రైతుల నుండి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పెద్ద ఎత్తున వరి ధాన్యం కొనుగోలు చేస్తూ, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుపుతున్నామని అన్నారు. తెలంగాణాలో ఉన్నది రైతు ప్రభుత్వమని, రైతాంగ సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రకృతి పరంగా, క్రిమికీటకాలు రూపంలో పంటల సాగుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయని, అయినా కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోకుండా వారికి అన్ని విధాలా అండగా నిలువాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమని వెల్లడించారు. ఇతర దేశాల్లో ఎలాంటి పంటలు పండించి లాభం పొందుతున్నారు, ఆధునిక సాగు, కొత్త పంటల పై రైతులకు మూడు రోజుల ఈ మహోత్సవంలో శాస్త్రవేత్తలు, నిపుణులు అవగాహన కల్పిస్తారని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యంత లాభదాయకమైన పంట పామాయిల్ అని, దీనిని జంతువులు , చీడ పురుగులు నష్టం చేయవని, అందువల్ల పామాయిల్ పంటను రైతులు సాగు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. కాగా, వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తుమ్మల తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ లను మళ్లీ పునరుద్ధరిస్తూ, నిజామాబాద్ జిల్లాకు వీటి మంజూరీలో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్ర ఖజానా ఆర్థిక ఇబ్బందుల్లోజిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. రైతాంగానికి తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో వెన్నుదన్నుగా నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్ర ఖజానా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, వాటిపై సంవత్సరానికి 6 వేల కోట్ల రూపాయల వడ్డీ అయ్యేదని అన్నారు. అయితే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే రాష్ట్ర అప్పును 8 లక్షల కోట్లకు చేర్చిందని, ఫలితంగా ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, సంవత్సరానికి 70 వేల కోట్ల రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు లక్షా 40 వేల కోట్ల రూపాయలను అప్పులపై వడ్డీల కింద చెలియించాల్సి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% మరో మూడు సంవత్సరాల కాలంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తిఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ..బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రైతుబంధు మాత్రమే ఇచ్చి యంత్రాలు పనిముట్లపై సబ్సిడీ అన్ని నిలిపివేసి రైతులకు మాయా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా తో పాటు రుణమాఫీ సబ్సిడీపై యంత్రాలు మరియు విత్తనాలు.సన్న వడ్లపై 500 రూపాయల బోనస్ రైతు పండించిన పంటకు కొనుకోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం తిరిగే లోపు వారి అకౌంట్లో డబ్బులు జమ చేస్తుంది .తెలంగాణ రాష్ట్రంలో రైతులు అంతా ఒకటై కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వచ్చిందనిఅన్నారుఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని అన్నారు కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టన్నీ అప్పుల్లో నెట్టిపోయిన రేవంత్ రెడ్డి తన సాహసోపేత నిర్ణయాలతో రాష్ట్ర న్నీ ముందుకు తీసుకెళ్తున్నారుఅభివృద్ధి చూసి ఓర్వలేక ఫేక్ వీడియోలతో ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారుఈ సందర్భంగా ఎం ఎల్ సి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ఆరు గ్యారంటీలతో పాటు సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నారుకెసిఆర్ తన కుటుంబ అభివృద్ధి కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్లు దోచుకుంది .రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం తాగు సాగునీటి ఇబ్బందులేకుండా చూస్తున్నారు అభివృద్ధి చూసి ఓర్వలేక ఫేక్ వీడియోలతో ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారురైతు లేనిదే రాజ్యం లేదు-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ గిరిరాజ్ కళాశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ రైతు మహోత్సవంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకు కావాల్సిన పరికరాలు, ఉత్పత్తులు, సీడ్, ఫర్టిలైజర్ స్టాల్స్, వ్యవసాయ, ఉద్యానవన శాఖలతోపాటు సెరికల్చర్, ఆయిల్ ఫెడ్ , అనుబంధ శాఖల స్టాల్స్ పరిశీలించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులకు నూతన సాంకేతిక విధానాలతో, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు మహోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు.రైతు లేనిదే దేశం లేదని అలాంటి రైతన్నల పట్ల చిన్నచూపు చూడొద్దని అన్నారు. అకాల వర్షల కారణంగా పంట నష్టపోయిన రైతులకు కేంద్రం పసల్ బీమా యోజన కింద ఇస్తున్న నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలనీ సూచించారు.రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయాలనీ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 500 బోనస్ అన్ని పంటలకు వర్తింప చేయాలని సూచించారు.రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 12 వేలు సకాలంలో అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు వ్యవసాయంలో యువ రైతులను ప్రోత్సాహించే విదంగా సబ్సిడీ సౌకర్యాలు అందించి, నూతన సాంకేతిక సేంద్రియ వ్యవసాయం అందించే విదంగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో పాటు ఆదర్శ రైతులు అవగాహన కల్పిస్తారుకలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత జిల్లాలో రైతు మహోత్సవం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషం కలిగించిందని, ఆయా జిల్లాల రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ, పంట మార్పిడి, ఆధునిక సాగు పద్ధతులు, అధునాతన వంగడాలు, వ్యవసాయ అనుబంధ రంగాలలో అధిక లాభాల సాధనకు పాటించాల్సిన పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో పాటు ఆదర్శ రైతులు అవగాహన కల్పిస్తారని అన్నారు. రైతులు కూడా తమ అనుభవాలను పంచుకోవచ్చని, సాగు రంగానికి సంబంధించి సలహాలు, సూచనలు అందించవచ్చని అన్నారు.ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతిరెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి, మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నుడా ఛైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులుగా ఎంపిక చేసిన రైతులకు సబ్సిడీతో కూడిన ఆధునిక వ్యవసాయ యంత్ర, పరికరాలు పంపిణీ చేశారు.

## రైతు మహోత్సవ కార్యక్రమ మొదటి రోజు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

### - రైతు మహోత్సవ కార్యక్రమానికి భారీ బందోబస్తు-పోలీస్ కమీషనర్

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రైతు మహోత్సవం కార్యక్రమం భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ భారీ ఏర్పాట్లు నిజామాబాద్ జిల్లా గిరిరాజ్ గవర్నమెంట్ ( జి.జి ) కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం ఈ నెల 21 నుండి 23 వరకు 3 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం లోని 5 జిల్లాల నుండి వ్యవసాయానికి సంబందించినటువంటి వ్యవసాయ దారులు హజరయ్యారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, బందొబస్త్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు.

## 50 పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన అధికారులు

కామారెడ్డి ,ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా మార్చడంతో. ఆస్పత్రి నిర్మాణానికి సోమవారం నాడు హైదరాబాద్ కు చెందిన ఎంఐ డిపి అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి స్థలాన్ని పరిశీలించారు. దోమకొండలోని దేవుని కుంట. గుండ్ల చెరువు ప్రాంతంలో. ముత్యంపేట రోడ్డు ప్రాంతంలో స్థలాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి సూచన మేరకు అధికార యంత్రాంగం తల పరిశీలనకు విచ్చేసినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. స్థల పరిశీలనలో అధికారులు కుమార్ నరసింహ అశోక్. డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి. ఎమ్మార్వో సంజయ్ రావు. మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి. పట్టణ అధ్యక్షుడు మధుసూదన్. కాంగ్రెస్ నాయకుడు రామస్వామి . డాక్టర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

### - కామారెడ్డి జిల్లా అదన కలెక్టర్ విక్టర్

కామారెడ్డి , ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ రోజు ప్రజావాణి లో (108)అర్జీలు రావడం జరిగాయని తెలిపారు.ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పై విచారణ త్వరగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం జారీచేసిన కొత్త వెర్షన్ లో చేపట్టాలని తెలిపారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనిగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగాయని, అయ్యా కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. కొన్ని కేంద్రాల్లో ధాన్యం ఉన్నప్పటికీ



కొనుగోళ్లు జరగడం లేదని అధికారుల దృష్టికి వచ్చిందని తెలిపారు. కొన్ని మండలాల్లో రెండుపడక గదుల ఇళ్ల కేటాయింపునకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. తహసీల్దార్లు ఆన్లైన్ లో ధరణి ఫైల్స్ ఫార్వర్డ్ చేస్తున్నారనీ, మాన్యువల్ ఫైల్స్ పంపించడం లేదని అన్నారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, ఆర్డీఓ వీణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి సులోచనకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్...

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21. కోటగిరి మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి మోరే సులోచన కిషన్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి నందు చికిత్స పొంది ఇంటికి రావడంతో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ చెప్పినవన్నీ పాటిస్తూ సమయానికి టాబ్లెట్లను వేసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల బాన్సువాడ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారని పాత్రికేయులతో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... బాన్సువాడ నియోజకవర్గం సీఎం కేసీఆర్ అత్యధిక నిధులను మంజూరు చేసి నియోజకవర్గానికి అభివృద్ధి చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు నమ్మకద్రోహం చేశారని మండి పడ్డారు. లక్ష్మీ పుత్రుడుగా పేరు పెట్టిన వ్యక్తిని మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి సొంత పనుల నిమిత్తం కార్యకర్తలను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రైతులకు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలు ఇస్తానని చెప్పి ప్రజలకు మోసం చేశారు అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కంటే రెండింతలు సంక్షేమ పథకాలను ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు కానీ అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ మోరే కిషన్ సుజాత దేవేందర్ మాజీ ఎంపీటీసీ ఫారూక్ సమీర్ పాల గంగారం నజీర్ శంకర్ గౌడ్ నవీన్ గంగ ప్రసాద్

# భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి , ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా సోమవారంపిట్లం, పెద్ద కొడప్గాల్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి భూ భారతి చట్టం గురించి వివరించారు. త్వరలో అన్ని మండలాల్లో చట్టం అమలు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో పిట్లం ప్రత్యేక అధికారి వామన్ రావు, తహసీల్దార్లు, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు

**- 2025 శ్రీరామనవమి-వార్షిక బ్రహ్మోత్సవములు.**
**- శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, ఇల్లంతకుంట**
**- ఆలయ చైర్మన్ ఇంగీలే రామారావు..**



హుజురాబాద్ ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో'శ్రీరామనవమి-2025 వార్షిక బ్రహ్మోత్సవముల' ముగింపు సందర్భంగా ఏప్రిల్ 22వ తేదీ, మంగళవారం ఉదయం 9 గంటలకు,భక్తుల సమర్పించిన హుండీలను లెక్కింపు చేయనున్నారు.ఆలయ చైర్మన్ ఇంగీలే రామారావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు డ్రెస్ కోడ్ (లుంగీ బనియన్) కు అనుగుణంగా హాజరు కావాలని సూచించారు. హుండీ లెక్కింపు ద్వారా సేకరించే నిధులు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించబడుతాయి అని వారు తెలియజేశారు. ఈ పుణ్యకార్యానికి భక్తులు అధికంగా హాజరై, తమ సేవా స్ఫూర్తిని వ్యక్తపరచాలని ఆలయ చైర్మన్ రామారావు భక్తులను ఆహ్వానించారు.ఈ లెక్కింపు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించబడుతుందని ఆలయ చైర్మన్ తెలిపారు.

# అక్రమాలకు పాల్పడే ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలి

**- యువజన కాంగ్రెస్ నేతల డిమాండ్**
**- కరీంనగర్ మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేత**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21:ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని విష్ణు, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరవింద్ తొర్తి, అభినవ్, రాహుల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం కరీంనగర్ రూరల్ మండల విద్యాధికారి భద్రయ్యకు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలోని అనేక ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, ఇబ్బడిముబ్బడిగా ఫీజులు పెంచుతూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాయని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపుతున్నారని వారు పేర్కొన్నారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా తమ వద్దనే పాఠ్యపుస్తకాలు కొనాలని షరతు విధిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు. అధిక ఫీజుల వసూలు, పాఠ్యపుస్తకాల విక్రయాల వంటి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలలపై అధికారుల నియంత్రణ లేకపోవడంతోనే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అక్రమాలు నిర్నిరోధంగా సాగుతున్నాయని, ఇప్పటికైనా చర్యలు తీసుకోని పక్షంలో సమస్య తీవ్రతను మానకొండూర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చి అక్రమాలకు పాల్పడే ప్రైవేటు పాఠశాలలపై చర్యల కోసం ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా సదరు పాఠశాలలపై చర్య తీసుకోని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని వారు స్పష్టం చేశారు.

# విద్యార్థులకు స్వచ్ఛమైన నీటి కోసం గొప్ప దానం





**- పాకెట్ మనీతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఇద్దరు విద్యార్థినులు**
**- సామాజిక సేవకు యువత ముందుకు రావాలి %-% కేశంపేట సీఐ నరహరి**

కేశంపేట, ఏప్రిల్ 21(తెలంగాణ పత్రికస్వచ్ఛమైన నీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఊరట కలిగించేలా నిర్దవెల్లి జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కేశంపేట సీఐ నరహరి ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన చలసాని ప్రతీక మరియు చలసాని హన్సిక తమ పాకెట్ మనీని ఆదా చేసి, రూ.50వేల విలువైన ఫిల్టర్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు."తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులను ఖర్చు చేయకుండా, కిడ్డీ బ్యాంక్‌లో దాచిపెట్టి, అది సమాజానికి ఉపయోగపడేలా వినియోగించడం ఇతరులకు స్ఫూర్తిదాయకం" అని ఆయన ప్రశంసించారు. బీటెక్ చదువుతున్న అమ్మాయిల ఆలోచన అభినందనీయం అని పేర్కొన్నారు. యువతీ యువకులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, అందర్నీ ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ఈ అవకాశం కోసం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్, పూర్వ స్కూల్ కమిటీ చైర్మన్ కోడిగంటి నాగరాజు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి-బి ఎం ఎస్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మిక సంక్షేమమును పూర్తిగా విస్మరించిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (తెలంగాణ కన్స్ట్రక్షన్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మోహన్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో జరిగిన బి ఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక శాఖకు మంత్రి లేదని ఎద్దేవా చేశారు.కార్మిక శాఖ అధికారుల ఇష్టారాజ్యమైందని ఆరోపించారు.భవన నిర్మాణ కార్మికులకు చెందవలసిన నిధులను పక్కదారి పట్టించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.కార్మికులకు కొత్త రూల్స్ పెట్టి లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, ఈ విషయంలో కార్మిక శాఖ అధికారులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలంగా బోర్డు నుంచి అందాల్సిన పథకాల రూపాయలు అందట్లేవని వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.15 సంవత్సరాల నుండి కార్మికులకు కనీస వేతనం పెంపుకు నోచుకోవట్లేదని,ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్రఅధ్యక్షులుసత్యనారాయణ,బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,ప్రదీప్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పసుల శ్రావణ్,తోర్తి శ్రీనివాస్,మోగిలిపాలెం తిరుపతి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**-బి జె వై ఎం నాయకులు బన్నే శివమోడీ**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):- కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి అని బి జె వై ఎం నాయకులు బన్నే శివమోడీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ లో చెప్పినట్టుగా యూత్ డిక్లరేషన్ అయినటువంటి అమరవీరుల కుటుంబానికి నెలకి 25 వేలు,ఇంట్లో ఒకరికి ఉద్యోగం,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,ప్రతి సంవత్సర%శీ% జాబ్ క్యాలెండర్ ఇలాంటి ఎన్నో హామీలు ఇచ్చి నిరుద్యోగుల ఓట్లు వేసుకొని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ రోజు అన్ని మర్చిపోయి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.కావున రానున్న రోజులో ఈ హమిలు అన్ని అమలు చేయకుంటే బి జె వై ఎం ఆధ్వర్యంలో అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ నాయకులని అడ్డుకుంటాం అన్నారు.

# పోషణ పక్షోత్సవాలు..



రాయికల్ ఏప్రిల్ 21(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఒకటవ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు మరియు మూడు సంవత్సరములు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణీ దశ నుండి పిల్లలు రెండు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు సంబంధించిన వెయ్యి రోజుల ప్రాముఖ్యత గూర్చి పోషకాహారం గూర్చి ఆరోగ్య పరీక్షల గూర్చి సలహాలు సూచనలు ఇచ్చారు .మరియు మిల్లెట్స్ గూర్చి పాలు పండ్లు కూరగాయలు ఎగ్స్ వివిధ రకాల పోషక పదార్థాల ప్రాముఖ్యత గురుంచి తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ సహారా, అమ్మ కమిటీ సభ్యులు, గర్భిణీలు బాలింతలు సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలు తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగా బైక్ నడిపి మృతికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు..

**- వీణవంక ఎస్సై తోట తిరుపతి.**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 21.వీణవంక మండలం చల్లూర్-ఐలాబాద్ గ్రామాల మధ్యన సోమవారం ఉదయం 6:30 గంటలకు వీణవంక నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటో నెం:ఏపీ 15 టీ సి 5802 గల దానికి కరీంనగర్ నుండి వీణవంక వైపు వస్తున్న ఏపీ 29 బి ఎల్ 0382 ప్యాషన్ ప్రో బైక్ దానిని నడుపుతున్న డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా నడిపి ఆటో కి ఢీ కొట్టగా ఆటో నడుపుచున్న డ్రైవర్ అయిన కర్నాల నాగరాజు, కట్టరాంపూర్,కరీంనగర్ చెందిన అతను రక్త గాయలై సంఘటనా స్థలంలో స్పాట్ లో చనిపోగా,బైక్ నడుపుచున్న మర్రి రమేష్, బైక్ పై వెనుక కూర్చున్న మర్రి మల్లేశం కు కూడా గాయాలు కాగా,మృతుడు నాగరాజు భార్య అయిన దేవలక్ష్మి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించనైనదని, వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

# జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో కుమ్మరి పల్లె విద్యార్థుల ప్రతిభ



రాయికల్ ఏప్రిల్ 21(తెలంగాణ ప్రతిక):ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో సమగ్ర శిక్షా మరియు రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో రాయికల్ మండల కుమ్మరి పల్లె పాఠశాల విద్యార్థులు షేక్ హమీద్ ద్వితీయ స్థానం, గుమ్మడి అక్షిత్ తృతీయ స్థానం సాధించి జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా మెడల్, జ్ఞాపిక మరియు సర్టిఫికెట్లను అందుజేశారు. వీరు ఈ నెల 19న మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రతిభ చూపి జరిగినది జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, కడకుంట్ల వినోద్ కుమార్ లు అభినందించారు.

# వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21 ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రాగుల సంతోష్ వెల్డింగ్ పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గ్యాస్ పైప్ లీకై వన్ సైడు మొత్తం కాలిపోవడంతో . వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం అందించాలని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టగా వెంటనే స్పందించి వైద్య ఖర్చులకోసం ఇల్లంతకుంట వాయుపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తిప్పారపు సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కోటపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్యాషియర్ గోగి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు మామిడి తిరుపతి, మరియు సంఘ సభ్యులు సంతోష్ కుమార్, మామిడి హరీష్, మామిడి నరేష్, లంకోజు చంద్రం ,దాసరి రాజు ,ధమ్మని చంద్రం, గోకులకొండ మహేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీలో అక్రమ వ్యాపారాలు దందాల జోరు!




- అమాయక గిరిజనులకు సొమ్ము తరుగు పేరుతో దగా ?
- పెట్టుబడి ఆశ చూపి ధరలు నియంత్రణ చేస్తున్న వైనం!
- జీడి మామిడి గింజలలో దగా పడుతున్న ఆదివాసులు!
- చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం
- కథనాలు రాసిన స్పందించని ప్రభుత్వ అధికారులు
-యాట కోట్ల రూపాయల అక్రమ వ్యాపారాలు
- ప్రభుత్వ అధికారులు స్పందన కరువైందంటూ విమర్శలు !

అశ్వారావుపేట ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)విడవమంటే పాముకు కోపం కరవమంటే కప్పకు కోపం అన్న సామెత వల్లే ఉంది దమ్మపేట జీడి మామిడి వ్యాపారస్తుల సిండికేట్ వ్యవస్థ ! అమాయక గిరిజనులను ఆసరాగా చేసుకొని సొమ్ము తరుగు పేరుతో భారీ స్థాయిలో దగా చేస్తూ వారికి ముందుగా పెట్టుబడి ఆశ కల్పించి ధరలను నియంత్రణ చేస్తున్న తీరు ఇంత అంతా కాదని తెలుస్తుంది యాట కోట్ల రూపాయల అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్న స్పందించాల్సిన అధికార యంత్రాంగం కరువైందని విమర్శలు లేకపోలేదు ఎన్ని కథనాలు రాసినప్పటికీ స్పందించని అధికార యంత్రాంగం పై అనేక అనుమానాలు లేవనెత్తుతున్నాయి ఒక్క దమ్మపేట పట్టణంలోని జీడి మామిడి గింజల వ్యాపారం కోట్ల వ్యాపారాలు కొనసాగుతున్నాయి అంటే మామూలు విషయమే కాదని పట్టణం వాసులు సైతం బొగ్గుమంటున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలో యాట జరుగుతున్న జీడి మామిడి గింజల వ్యాపారం ఎవరినైనా ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది అమాయక గిరిజనులకు ధనం ఆశ కల్పించి పెట్టుబడి పేరుతో సరుకులు తమ దుకాణాలకు తరలించేందుకు రవాణా చార్జీలు సైతం ఇస్తామని చెప్పి నమ్మబలికి తదుపరి తరుగు పేరుతో కొంత రవాణా చార్జీలు పెట్టుబడితో వడ్డీలు అంటూ రకరకాల పన్నులు విధిస్తూ భారీ స్థాయిలో కోతలు విధిస్తున్నారు. ప్రస్తుతం జీడు మామిడి గింజలకు అధికారికంగా కిలో 120 రూపాయల నుండి 160 రూపాయల మేరకు ఉన్నప్పటికీ సిండికేట్ బాబులు మాత్రం 80 రూపాయలు 90 రూపాయల మాత్రమే ధరలను నిర్ణయించడంపై అమాయక గిరిజనులు చేసేదేమీ లేక సిండికేట్ బాబులకే అప్పగించటం సర్వసాధారణమైంది ఇటువంటి జీడి మామిడి గింజలను బడా వ్యాపారస్తులు భారీ స్థాయిలో నిలువలు చేసి అధిక మొత్తంలో భారీ వాహనాల ద్వారా వేరే ప్రాంతాలకు తరలించి కోట్ల వ్యాపారాలు కొనసాగిస్తున్న నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం మౌనం పాటిస్తుందని ఆదివాసి బిడ్డలు మండిపడుతున్నారు

### గన్ని బ్యాగు పేరుతో కిలో వరకు మింగేస్తున్న బడాబాబులు !

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలో కొందరు వ్యాపారస్తులు జీడి మామిడి గింజలు కొనుగోలు కేంద్రాలను అనధికారికంగా ఏర్పాటు చేశారు ఇటువంటి దుకాణాల వద్ద సిండికేట్ కి సంబంధించిన వారిని ఏర్పాటు చేయటంతో గన్ని బ్యాగులో తోకాలల్లో బ్యాగుకు కిలో చొప్పున జీడు మామిడి గింజలను తీయడం ఓ ఆనవాయితీగా వస్తుందని కిలో కంటే ఎక్కువ రెండు కిలోల కంటే తక్కువగా ఉన్న కేవలం కిలో మాత్రమే నిర్ణయించడం సిండికేట్ బాబులా సాంప్రదాయం అంటూ ప్రచారాలు కొనసాగిస్తుంటారు ఇటువంటి సంఘటనలు అమాయక గిరిజనులు పెదవి విప్పే పరిస్థితి ఉండదని దీనికి ప్రధాన కారణం ముందుగానే అమాయక గిరిజనులకు అరకొర ధనం ఆశ కల్పించి పెట్టుబడి అనే పదంతో వారిని బందీలుగా ఏర్పాటు చేసుకోవడం జీడి మామిడి గింజల సిండికేట్ల బాబుల కు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పుకోవచ్చు.

### తోకం లో భారీ దోపిళ్లు !

దమ్మపేట పట్టణంలోని ఏర్పడిన జీడి మామిడి గింజల వ్యాపారస్తులు మరో కొత్త మోసానికి పాల్పడుతున్నారు తూకాలలో సుమారు కేజీల కొద్దీ గింజలను తేడా చేస్తూ అక్రమంగా గిరిజన వద్ద నుండి గుంజుతున్నారని సాక్షాత్తు ఆదివాసుల హక్కుల పోరాట సమితి సభ్యుల ఆరోపణ కొందరు సిండికేట్లు కంప్యూటర్ కాటా అని పేరుతో వారికి నచ్చిన రీతిలో కాటా మార్పులు చేస్తూ 50 కేజీల జీడి మామిడి గింజల నుండి సుమారు 10 కేజీల గింజలు తోకల్లో లేకుండా ఉండేందుకు కొత్త రకం మోసానికి పాల్పడుతున్న స్పందించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం మౌనంగా సిండికేట్లు ఇచ్చే మామూళ్లకు దాసోహమై భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం !

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలో అమాయక గిరిజనులను మోసం చేస్తున్న జీడిగింజల వ్యాపారస్తులపై తనిఖీలు నిర్వహించవలసిన అధికార యంత్రాంగం మౌనం వహించడం వెనక అంతర్గత రహస్యం ఏమిటో తెలియదంటూ పట్టణం వాసులు మండిపడుతున్నారు నిజానికి అమాయక గిరిజనుల వద్ద నుండి అధిక మొత్తంలో గన్ని బ్యాగుల పేరుతో మోసం తోకంలో మోసం చేస్తున్న స్పందించాల్సిన అధికార యంత్రం మౌనంగా ఉండటం ప్రధాన కారణమని తేటతెల్లమవుతుంది ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి దమ్మపేటలో జరుగుతున్న కోట్ల రూపాయల అక్రమ జీడి మామిడి గింజల వ్యాపారాలపై నిగా పెట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు

# అంబేద్కర్ అందరివాడు... దళితులకే పరిమితం చేయడం సరికాదు

- అంబేద్కర్ చరిత్రను కనుమరుగు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర
- అంబేద్కర్ చరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు సామాజిక సమరత దినోత్సవాలు





కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21:భారతదేశ చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుర్కొన్న అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, అడుగడుగునా హేళనకు గురైన వాటినే సోపానాలుగా చేసుకుంటూ అనుకున్న లక్ష్యానికి చేరుకోవడంతోపాటు తన చదువునంతా సమాజ శ్రేయస్సుకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ధారపోసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న సమస్య, అవమానాలు ఎదురైతే లక్ష్య సాధన నుండి పక్కకు తప్పుకుంటున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితమే స్పూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ను దళిత జాతికే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. నిజానికి భరత జాతికి అంబేద్కర్ దేవుడని అభివర్ణించారు. ఆ మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకే సామాజిక సమరసత దినోత్సవాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో నిర్వహించిన 'సెమినార్' లో బండి సంజయ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మానేరు అనంతరెడ్డి, దేవేందర్ రావు, అడవి కుమార్, డాక్టర్ గంగాధర్, రాజేందర్ రెడ్డి, సోమిడి వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ పడిన అవమానాలు ఎవరూ పడలే. అవమానాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించి సమాజ మార్పుకు తీవ్రంగా యత్నించారు. అంబేద్కర్ ను దళితులకే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసింది. కానీ అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడు. సమాజానికి ఆరాధ్య దైవమయ్యాడు. అంబేద్కర్ ది అత్యున్నత గొప్ప చరిత్ర. చిన్న సమస్య వస్తే అసహనానికి లోనై లక్ష్య సాధనలో వెనక్కు వెళుతున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితం స్పూర్తిదాయకఆర్థిక శాస్త్రంలో పీహెచ్ డీ చేసిన తొలి భారతీయుడు మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించి యావత్ ప్రపంచమే గర్వించదగ్గ అత్యున్నత ప్రజాస్వామ్యానికి బాటలు వేసిన గొప్ప మేధావి.ఇయాళ మనం ఇక్కడ ఇంత స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నామంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చలువే. దళిత, బడుగు, బలహీనవర్గాల బిడ్డలంతా రిజర్వేషన్ల ఫలాలు అనుభవిస్తున్నారంటే ఆయనే కారణం. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులుసహా ఉన్నత పదవుల్లో దళిత, బహుజన బిడ్డలు కొనసాగుతున్నారంటే ఆ మహానుభావుడు పెట్టిన భిక్షే. ఆయన లేకుంటే మనం ఏమై పోతుంటిమో, ఎంతటి దుర్భర జీవితాలను అనుభవిస్తుంటిమో తలుచుకుంటేనే భయమేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.... ఆయన ఒక జ్ఞాన శిఖరం. భారతదేశ భవిష్యత్తు. ఆయన జీవితమే దేశ ప్రజలందరికీ గొప్ప సందేశం. ఆయన రాసిన రాజ్యాంగమే మనందరికీ నిరంతరం రక్ష.అంతటి గొప్ప మహనీయుడి పుట్టకనుండి చనిపోయేదాకా జీవితమంతా కష్టాలే. అడుగడుగునా అవమానాలే. అత్యంత నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి తినడానికి తిండలేక అల్లాడిండు. పస్తులున్నడు. అంటరానివాడికి చదువెందుకని సమాజమంతా హేళన చేసింది. స్కూల్ వెలివేసినా, అడగడుగునా అవమానించింది. అయినా కుంగిపోలే. అదరలే. బెదరలే. అంతకంటే కసితో చదువుకున్నడు. కరెంట్ లేకపోయినా వీధి దీపాల కింద, గుడ్డి దీపాల కింద చదువుకున్నడు. ఒక్క పూట తిండి తింటూ చదువుకున్నడు. ఉన్నత విద్యకు పైసల్లేకుంటే బరోడా మహారాజ్ దగ్గర 10 ఏళ్లపాటు పనిచేస్తానంటేనే ఆ సదువుకు పైసలిస్తామంటే ఒప్పుకున్నడంటే చదువు మీద ఎంత మక్కువే అర్థమైతది. ఇయాళ ఆ చదువే మనందరికీ దారి చూపిస్తోంది. మన జీవితాల్లో వెలుగులు నింపుతోందిఅంతటి మహనీయుడిని కాంగ్రెస్ పార్టీ జీవితాంతం అనేక అవమానాలకు గురిచేసింది. బ్రిటీష్ పాలనను మించి అవమానించింది. అంబేద్కర్ ను చరిత్రను తెరమరుగు చేసేందుకే అడుగడుగునా యత్నించింది. ఆ జ్ఞాన శిఖరాన్ని దళిత జాతికే పరిమితం చేయాలని చూసింది. చరిత్ర అంటే డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే అన్నట్లుగా విపరీతమైన ప్రచారం చేసుకుని ఆయనను తక్కువ చేసింది. ఆర్టికల్ 370 దేశానికి మంచిది కాదని, ఒకే దేశానికి రెండు చట్టాలు కరెక్ట్ కాదని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకిస్తే ఆయనను అవమానిస్తూ ఆ ఆర్టికల్ ను ఆమోదించింది. హిందూ స్మృతి బిల్లును ఆమోదించింది. హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెడితే అడ్డు తగిలి అవమానించింది. కాంగ్రెస్ తీరుతో విసిగిచెంది రాజీనామా చేసి బయటకొచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తే కమ్యూనిస్టులతో కలిసి రెండుసార్లు అంబేద్కర్ ను ఓడించింది. డూప్లికేట్ గాంధీ కుటుంబ సభ్యులైన నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీలకు భారతరత్న ఇచ్చుకుంది. కానీ ఆ అంబేద్కర్ మహాశయుడికి ఇవ్వకుండా, ఆయనను ఓడించిన కజ్రోల్కర్‌కు పద్మభూషణ్ అవార్డు ఇచ్చి తీవ్రమైన మానసిక క్షోభకు గురి చేసింది. దళితుడిగా పుట్టడమే పాపమైందనే బాధతో బౌద్ధ మతాన్ని స్వీకరించేలా చేసింది. చివరకు అంబేద్కర్ చనిపోతే కూడా దేశ రాజధాని ఢిల్లీలో అంత్యక్రియలు జరగనీయకుండా అడ్డుకుంది. మృతదేహాన్ని ముంబయికి తరలించింది. ఆ మృతదేహాన్ని పంపినందుకు విమాన చార్జీలు చెల్లించాలంటూ పుట్టెడు దు:ఖంలో ఉన్న అంబేద్కర్ కుటుంబ సభ్యులకు రశీదు పంపి ఘోరంగా అవమానించింది. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేందుకు కూడా నిరాకరించింది. ఎందుకంటే అంబేద్కర్ కు పేరొస్తది, భావితరాలు ఆయననే స్మరించుకుంటే డూప్లికేట్ గాంధీ కుటుంబ చరిత్ర తెరమరుగైపోతుందనే భయంతోనే కాంగ్రెస్ ఇదంతా చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ చేసిన ద్రోహం...కాంగ్రెస్ పాలనలోనే ఎస్సీ, ఎస్టీలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి. అంబేద్కర్ రిజర్వేషన్లను ప్రతిపాదిస్తే ఇది సరికాదని నెహ్రూ అన్నడు. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ చేసిన సిఫార్సులను ఆమోదించుండా బీసీలను అవమానించింది. "రిజర్వేషన్లు మన సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తాయని చెప్పడమే కాకుండా లోక్ సభలో ఈ రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ తిరస్కరించారు. ఓబీసీ రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాకా కలేల్కర్ కమిషన్ సిఫార్సులను కాంగ్రెస్ తిరస్కరించింది.ఆశ్చర్యమేందంటే రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్రలు చేసింది. మైనారిటీ సంతూష్టీకరణ కోసం మైనారిటీ విద్యా సంస్థలకు అనేక మినహాయింపులిచ్చింది. మైనారిటీ విద్యా సంస్థల్లో అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిషేధించింది.అంబేద్కర్ పట్ల బీజేపీకి ఉన్న నిబద్దత..అంబేద్కర్ కు భారతరత్న అవార్డు వచ్చేలా చేసిన పార్టీ బీజేపీ. అంబేద్కర్ జయంతి రోజు రాష్ట్రీయ సమరసత దినంగా ప్రకటించి 120 దేశాల్లో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. పంచతీర్థాలను అభివృద్ధి చేసినం. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినం. సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహం ఏర్పాటు చేసినం. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించినం.మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నారీ శక్తి వందన్ బిల్లును ప్రవేశపెట్టినం. ఆర్టికల్ 370ని రద్దు చేసినం. %చీజదీజ% (జాతీయ బీసీ కమిషన్) కి రాజ్యాంగ బద్ధత కల్పించినం. దళిత, ఆదివాసీలకు రాష్ట్రపతిగా చేసినం. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించినం. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నం. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీయే.

# బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ ఛానళ్లపై కఠిన చర్యలు తీసుకోండి

- వారివల్ల జర్నలిజం వ్యవస్థకే చెడ్డ పేరొస్తోంది.
- సమాజ మార్పుకు క్రుషి చేసే యూట్యూబ్ ఛానళ్లను ప్రోత్సహించండి
- త్వరలో ఈ విషయంపై సీఎంకు లేఖ రాస్తా.
- రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దుర్భరం.
- కాంగ్రెస్ పాలనలో పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది.
- బీజేపీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకుంటాం.
- వేములవాడ ఆలయ అభివృద్ధికి ఈ ఏడాది నిధులు తీసుకొస్తా.
- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొండి పట్టుదలతో పనిచేస్తున్నా.
- సైనిక్ స్కూలు ఏర్పాటుకు యత్నిస్తున్నా.
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.
- వేములవాడ ప్రెస్ క్లబ్ ను సందర్శించిన కేంద్ర మంత్రి.
- ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మరింత సాయం చేస్తానని హామీ.





వేములవాడ, ఏప్రిల్,21, తెలంగాణ పత్రిక.వేముల పట్టణంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను గజమాలతో సన్మానించిన ప్రెస్ క్లబ్. జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వీరివల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ క్లబ్ నిర్వాహకులు కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని కోరారు. అదే సమయంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే యూట్యూబ్ ఛానళ్లను కచ్చితంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు. రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈరోజు సాయంత్రం వేములవాడకు విచ్చేసిన కేంద్ర మంత్రి స్థానిక ప్రెస్ క్లబ్ (ఐజేయూ) ను సందర్శించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి గతంలో రూ.10 లక్షల మేరకు ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతోపాటు దాతల సాయంతో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బండి సంజయ్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామక్రిష్ణ, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, ఐజేయూ జిల్లా అధ్యక్షులు బండి సంతోష్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే.నేను ఈరోజు ఈస్థాయికి వచ్చానంటే మీడియా సహకారమే కారణం. ప్రజల కోసం తాను చేసిన ఉద్యమాలను, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంవల్లనే నాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు వచ్చింది. మీడియా సహకారం లేకపోతే కరీంనగర్ కే పరిమితమయ్యేవాడిని. గత ఐదేళ్లలో బీజేపీ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. మీడియా యాజమాన్యాలు తొలుత బీజేపీ ఉద్యమాలకు విస్తృత ప్రచారం కల్పించినప్పటికీ, తీరా ఎన్నికల సమయం వచ్చేటప్పటికీ కాంగ్రెస్ కు ప్రాధాన్యతనివ్వడంతో ఆ పార్టీయే అధికారంలోకి రాగలిగింది.ఏ ఉద్యమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయకపోయినా కాంగ్రెస్ కు అధికారం లభించడంతో ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. గత 17 నెలలుగా కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో ప్రజల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్లయింది. జర్నలిస్టుల జీవితాలు కూడా దుర్భరంగా మారాయి. హెల్త్ కార్డులు పనిచేయడం లేదు. డబుల్ బెడ్రూం ఇండ్లు కలగానే మారాయి. ఇటీవల కాలంలో యూట్యూబ్ ముసుగులో జర్నలిజం అనుభవం లేని జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. వీరివల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోంది. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇస్తున్నా. దీంతోపాటు సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ ఏడాది కచ్చితంగా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. ఈ విషయంలో మొండిపట్టుదలతో ఉన్నా. అంతేగాకుండా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు క్రుషి చేస్తా. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పున ఉపాధి హామీలిచ్చాను. సీఎస్సార్ ఫండ్స్ కింద వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన. అయినా కొందరు కావాలని కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా కూడా తేలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. జనం వాటిని నమ్మే పరిస్థితి లేదు. అట్లాగే ఈ జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు చేయించిన. సైనిక్ స్కూలు ఏర్పాటు కోసం క్రుషి చేస్తున్నా. ప్రెస్ క్లబ్ కు ఇంకా సాయం చేస్తా: బండి సంజయ్.వేములవాడ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మరో రూ.10 లక్షల సాయం అందించాలని కోరుతూ ప్రెస్ క్లబ్ నిర్వాహకులు బండి సంజయ్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పనిసరిగా తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో తాను ముందుంటానని ఉద్ఘాటించారు.